నల్లగొండ వార్త
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
శుక్రవారం 08, మే 2026 16 పేజీలు





2లో...

# తెలంగాణలో భవిష్యత్తు బిఆర్ఎస్‌దే

**కెసిఆర్ నాయకత్వాన్ని కోరుకుంటున్న తెలంగాణ ప్రజానీకం**

**మాజీ మంత్రి హరీష్ రావు**

కోదాడ, మే7, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర ప్రజలు కేసీఆర్ నాయకత్వాన్ని బలంగా కోరుకుంటున్నారని మాజీ మంత్రి, టిఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీష్ రావు పేర్కొన్నారు. గురువారం మాజీ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య

# మల్టీపర్పస్ వర్కర్ల జీతాలు స్వాహా?

- పంచాయతీ కార్యదర్శిపై అనేక ఆరోపణలు...
- ఎంపీడీవోకు ఫిర్యాదు చేసిన జీ.పి కార్మికులు.!!
- ఫిర్యాదులపై జిల్లా అధికారులు మౌనం...
- ఆరోపణలు ఎదుర్కొంటున్న కార్యదర్శుల నుంచి అధికారుల చేతివాటం




సూర్యాపేట బ్యూరో, ప్రభాతవార్త

చివ్వెంల మండల కేంద్రంలో మల్టీపర్పస్ వర్కర్ల జీతాల వ్యవహారం వివాదాస్పదంగా మారింది. ll నెలల జీతాలు చెల్లించినట్లు సంతకాలు తీసుకుని, కేవలం ఆరు నెలల వేతనాలే ఇచ్చారని బాధితులు ఆరోపిస్తున్నారు. మిగిలిన ఐదు నెలల జీతాలను ఇవ్వకుండా స్వాహా చేశారని పేర్కొంటూ గురువారం చివ్వెంల ఎంపీడీవో సంతోష్‌కుమార్‌కు ఫిర్యాదు చేయడం గమనార్హం. చివ్వెంల గ్రామపంచాయతీలో బొప్పని రాంబాబు, మేరీగ పూలమ్మ, బచ్చలి పిచ్చమ్మ, బచ్చలి ఈరమ్మ, కత్తుల సువార్తమ్మ, బచ్చలి ఎంకులు, బొప్పని తిరపమ్మలు బహుళ ప్రయోజన కార్మికులుగా పనిచేస్తున్నారు. గత కొన్ని సంవత్సరాలుగా వీరి జీతాలను గ్రామపంచాయతీలో పనిచేస్తున్న ఓ వర్కర్ ఖాతాలోనే జమ చేసినట్లు నమోదు చేసినప్పటికీ, పూర్తి వేతనాలు అందలేదని కార్మికులు వాపోయారు. నిరక్షరాస్యులైన తమతో సంతకాలు చేయించుకున్నారని ఆరోపించారు. ఇటీవల గ్రామపంచాయతీ నిధుల వినియోగం, గ్రామంలో చేపట్టిన పనులు, బిల్లుల చెల్లింపులపై వరుస కథనాలు ప్రచురితమైన విషయం విధితమే.

ఏప్రిల్ 3న మొక్కుబడిగా గ్రామసభలు", ఏప్రిల్ 7న గ్రామపంచాయతీ నిధులు గోల్‌మాల్", ఏప్రిల్ 8న"కార్యదర్శి కాంట్రాక్టర్ అవతారం" వచ్చిన కథనాల నేపథ్యంలో జిల్లా అధికారులు విచారణకు వస్తున్నారని తెలుసుకొని, జీతాలు ముట్టినట్లు సంతకాలు చేయించాలని ఓ వర్కర్‌కు స్థానిక కార్యదర్శి సూచించినట్లు సమాచారం. ఇప్పటికే సంబంధిత కార్యదర్శిపై పలు అవినీతి ఆరోపణలు ఉన్నాయని గ్రామస్థులు పేర్కొంటున్నారు. కాంట్రాక్టర్లు, షాపు యజమానులకు చెల్లించాల్సిన



2వ పేజీలో...

# పునరుద్ధరణకు ప్రత్యేక ప్రణాళిక

- రైతుల భాగస్వామ్యంతో కమిటీలు
- పూడికతీత పనుల ప్రారంభానికి సన్నాహాలు
- ఆక్రమణల తొలగింపునకు చర్యలు
- వానాకాలం సీజన్ ప్రారంభానికి ముందే పనులు పూర్తి
- చెరువులకు కలగనున్న మహర్దశ

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)

రైతుల సంక్షేమానికి ఎన్నో కార్యక్రమాలు, పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తున్న ప్రభుత్వం మరో అడుగు ముందు చేసి చిన్ననీటి వనరులైన చెరువుల పునరుద్ధరణ పై ప్రత్యేక దృష్టి సారించింది. గ్రామాల్లో, పట్టణాల్లో ఎంతోమంది రైతులు చెరువుల కింద కూడా వరి, ఇతర పంటలు సాగు చేస్తున్నారు. సంవత్సరంలో రెండు పంటలు చెరువుల కింద సాగుచేస్తూ ఫల సాయం పొందుతున్నారు. ప్రభుత్వం కూడా చిన్న నీటి వనరులైన చెరువుల అభివృద్ధికి కృషి చేస్తుంది. అందులో భాగంగానే చెరువుల పునరుద్ధరణకు ప్రత్యేక ప్రణాళికను రూపొందిస్తున్నట్లు రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా చెరువుల్లో పూడికతీత కార్యక్రమాలను ప్రారంభించాలని వానాకాలం సీజన్ ప్రారంభం నాటికి పనులు పూర్తి భావించాలని మంత్రి ఆదేశించారు. సంబంధిత శాఖ అధికారులతో



# ఆపే దమ్ముందా..!

- అనుమతుల పేరుతో అడ్డగోలుగా మట్టిదోపిడీ
- అక్రమార్కులపై తిరగబడుతున్న అన్నదాతలు
- యాదాద్రి జిల్లాలో శాంతిభద్రతలకు విఘాతం
- అర్ధరాత్రి వేళల్లో జోరుగా నల్లమట్టి రవాణా
- ఆరు టిప్పర్లు సీజ్..
- ఒక్కో వాహనానికి రూ.20 వేల జరిమానా



2లో..

యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త :

యాదాద్రి భువనగిరి జిల్లాలో నల్లమట్టి అక్రమ రవాణా రోజురోజుకూ విస్తరిస్తూ అధికార యంత్రాంగానికి సవాలుగా మారుతోంది. చెరువుల పూడికతీత, వ్యవసాయ భూముల లెవెలింగ్, అభివృద్ధి పనుల పేరుతో అనుమతులు తీసుకుంటున్న కొందరు అక్రమార్కులు ఆ అనుమతులను అడ్డుపెట్టుకుని వందలాది ట్రిప్పుల మట్టిని రాత్రివేళల్లో తరలిస్తున్నారనే

## మల్టీపర్పస్ వర్కర్ల జీతాలు స్వాహా..?

మొదటి పేజీ తరువాయి..

బిల్లులను కుటుంబ సభ్యుల ఖాతాల్లోకి మళ్లించినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. అగ్రిమెంట్లు, అంచనాలు, తీర్మానాలు లేకుండానే బిల్లులు చెల్లిస్తున్నారని విమర్శలు ఉన్నాయి. కార్యాలయానికి హాజరు కాకపోయినా క్రమం తప్పకుండా హాజరైనట్లు రిజిస్టర్లలో సంతకాలు నమోదవుతున్నాయని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. చివ్వెంల కార్యదర్శిపై అవినీతి ఆరోపణలు వచ్చినప్పటికీ సంబంధిత శాఖ జిల్లా అధికారులు తమకేమి పట్టనట్లు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఈ కార్యదర్శి నుంచి పెద్ద మొత్తంలో ముడుపులు తీసుకుని విచారణను పక్కన పెట్టారని, శాఖాపరమైన చర్యలు తీసుకోకుండా జిల్లా స్థాయి అధికారులు హామీ ఇచ్చినట్లు ప్రచారం జరుగుతోంది. మండల కేంద్రంలోని ఈ పంచాయతీ కార్యదర్శితో పాటు అక్కలదేవిగూడెం గ్రామపంచాయతీ కార్యదర్శిపైనా అనేక ఆరోపణలు వచ్చినట్లు గ్రామస్తులు చెబుతున్నారు. ఆ గ్రామ ఉప సర్పంచ్, వార్డు సభ్యులు చివ్వెంల ఎంపీడీవో, డీపీఓలకు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేసినప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆరోపించారు. అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న పంచాయతీ కార్యదర్శులపై విచారణ జరపకుండా నిర్లక్ష్యం చేయడంపై ప్రజల్లో అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. గత రెండేళ్లుగా సర్పంచ్‌లు లేకపోవడం కొంతమంది కార్యదర్శులు, ప్రత్యేక అధికారులకు అనుకూలంగా మారిందని, దీంతో గ్రామపంచాయతీల్లో అవినీతి పెరుగుతోందని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. కార్మికులకు బకాయి జీతాలు వెంటనే చెల్లించి, సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేస్తున్నారు. ఈ విషయం పై ఎంపీడీవో సంతోష్ కుమార్ ను వివరణ కోరగా, జిపి లో పనిచేస్తున్న మల్టీపర్పస్ వర్కర్లు ఫిర్యాదు చేసిన మాట వాస్తవమైన అన్నారు. వర్కర్లకు జీతాలు ఎవరి వద్ద ఆగాయి అన్న విషయాలపై అధికారితో విచారణ చేపట్టి,అట్టి వారిపై శాఖపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.

## పునరుద్ధరణకు ప్రత్యేక ప్రణాళిక

మొదటి పేజీ తరువాయి..

ఇటీవల నిర్వహించిన సమావేశంలో మంత్రి పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిన తర్వాత 2015 సంవత్సరంలో గత ప్రభుత్వం మిషన్ కాకతీయ పథకం కింద చెరువుల పునరుద్ధరణ కార్యక్రమాలను చేపట్టి విజయ వంతంగా పూర్తి చేసింది. మిషన్ కాకతీయ కార్యక్రమానికి మంచి స్పందన వచ్చింది. మిషన్ భగీరథ పూర్తి స్థాయిలో అమలు జరగలేదు కానీ మిషన్ కాకతీయ మాత్రం విజయవంతమైంది. రాష్ట్రంలో ఎక్కువ శాతం మంది రైతులు వ్యవసాయంపై ఆధారపడి జీవనము సాగిస్తున్నారు. రెండు సీజన్లలో కూడా వరి అధిక దిగుబడి సాధిస్తున్నారు. అంచనాలకు మించి దిగుబడి వస్తున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో వ్యవసాయ రంగాన్ని మరింత అభివృద్ధి చేయాలని చెరువుల కింద నిర్దేశించిన ఎకరాలకు నీరు అందించేలా చూడాలనే సంకల్పంతో ప్రభుత్వం ఉంది. ఈ నేపథ్యంలో చెరువుల పునరుద్ధరణ కు ప్రత్యేక కార్యాచరణ చేపట్టింది. జిల్లా కలెక్టర్ల ఆధ్వర్యంలో కమిటీలను ఏర్పాటు చేయాలని సదరు కమిటీల్లో రైతులను భాగస్వామ్యం చేయాలని నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారులను ఆదేశించారు. గతంలో కూడా చెరువులకు, ఎత్తిపోతల పథకాలకు నీటి సంఘాలు ఉన్నాయి. సదరు కమిటీ లు చెరువుల, ఎత్తిపోతల పథకాల నిర్వహణ బాధ్యతలు చూశారు. తిరిగి చెరువులకు కమిటీలను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. చెరువుల్లో పూడికతీతతో పాటు కమిటీలను ఏర్పాటు చేసి వానాకాలం సీజన్ ప్రారంభానికి ముందే పనులు పూర్తి చేసేందుకు అధికారులు సిద్ధమవు తున్నారు. కాల్వల మరమ్మతులు, ఆక్రమణల తొలగింపు పై దృష్టి సారిస్తున్నారు. ఎన్నో గ్రామాలలో చెరువులు ఆక్రమణకు గురైన సంఘటనలు ఉన్నాయి. సంబంధిత శాఖ అధికారులకు చెరువుల ఆక్రమణలపై ఫిర్యాదులు కూడా చేశారు. ప్రజావాణి కార్యక్రమాల్లో కూడా విన్నవించడంతో చెరువులను ఆక్రమించిన వారిపై చర్యలు కూడా తీసుకున్నారు. ప్రస్తుతం కాలువల మరమ్మతులతో పాటు చెరువుల ఆక్రమణలను తొలగించేందుకు అధికారులు దృష్టి సారిస్తున్నారు. ప్రతి గ్రామంలో రెండు చెరువులకు తక్కువగా ఉండటం లేదు. కొన్ని గ్రామాలలో ఒక చెరువు ఉండగా మరికొన్ని గ్రామాలలో రెండు చెరువులు ఉన్నాయి. సూర్యాపేట జిల్లాలో 486 గ్రామాలు నల్లగొండ జిల్లాలో 869 గ్రామాలు యాదాద్రి భువనగిరి జిల్లాలో 421 గ్రామాలు ఉన్నాయి. ఆయా గ్రామాలలో ప్రభుత్వ నిర్ణయంతో చెరువులకు మహర్దశ కలగనుంది. చెరువుల్లో కూడిక తొలగిస్తే నిర్దేశించిన ఎకరాలకు నీరు అందుతుంది. చెరువులు పూడిపోవడం, ఆక్రమణలకు గురికావడంతో విస్తీర్ణం తగ్గి నిర్దేశించిన ఎకరాలకు నీరందడం లేదు. స్థానికంగా గ్రామాల్లో రాజకీయ పలుకుబడి ఉన్న వారు చెరువులను ఆక్రమించిన సంఘటనలు లేకపోలేదు. కాకతీయుల కాలంలో నిర్మించిన చెరువులకు ప్రభుత్వ నిర్ణయంతో మహర్దశ కలగనుంది. రైతులు కూడా ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నారు. చెరువుల్లో పూడిక తీస్తే నీటి సామర్థ్యం నిల్వ పెరుగుతుంది. తద్వారా రెండు పంటలకు నీరు అందుతుంది. తాగు, సాగునీటి సమస్య కూడా తీరుతుంది. గ్రామాల్లో చెరువులు కొన్ని పంచాయతీల శాఖ, మరికొన్ని ఐబి శాఖ పరిధిలో ఉన్నాయి. ప్రభుత్వ నిర్ణయంతో చెరువులన్నింటికీ మహర్దశ కలగనుంది.

## ఆపే దమ్ము ఉందా..!

మొదటి పేజీ తరువాయి..

ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ముఖ్యంగా అర్ధరాత్రి తర్వాత భారీ టిప్పర్లు గ్రామీణ రహదారులపై తిరుగుతూ మట్టిని తరలించడం స్థానిక ప్రజల్లో తీవ్ర ఆందోళనకు దారితీస్తోంది. జిల్లాలోని పలు మండలాల్లో చెరువుల నుంచి, నల్లమట్టిని అక్రమంగా తరలిస్తూ వ్యాపారం చేస్తున్న మాఫియాపై రైతులు తిరగబడుతున్న పరిస్థితి నెలకొంది. అనుమతులు ఒకచోట తీసుకుని మరోచోట మట్టిని తవ్వడం, నిర్ణయించిన పరిమితిని మించి తవ్వకాలు నిర్వహించడం, రాత్రివేళల్లో ఎలాంటి పర్యవేక్షణ లేకుండా రవాణా కొనసాగించడం వంటి అంశాలపై గ్రామస్తులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. కొన్ని గ్రామాల్లో రైతులు స్వయంగా టిప్పర్లను అడ్డుకోవడంతో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. మట్టిని తరలించే వాహనాల వల్ల గ్రామీణ రహదారులు దెబ్బతింటున్నాయని, రాత్రిళ్లు భారీ వాహనాల రాకపోకలతో ప్రజలు నిద్రపోలేకపోతున్నారని గ్రామస్తులు మండిపడుతున్నారు. కొన్నిచోట్ల రైతులు, టిప్పర్ డ్రైవర్ల మధ్య వాగ్వాదాలు చోటుచేసుకోవడంతో శాంతిభద్రతల సమస్య తలెత్తుతోంది. ఈ నేపథ్యంలో ఇరిగేషన్ శాఖ అధికారులు అప్రమత్తమయ్యారు. ఇటీవల రాత్రి ప్రత్యేక తనిఖీలు నిర్వహించిన అధికారులు అక్రమంగా మట్టిని తరలిస్తున్న ఆరు టిప్పర్లను సీజ్ చేశారు. మోట కొండూరు మండలంలో నిబంధనలకు విరుద్ధంగా నల్లమట్టిని తరలించినందుకు ఒక్కో వాహనానికి రూ.20



వేల చొప్పున జరిమానాలు విధించినట్లు సమాచారం. వాహనాలకు సంబంధించిన పత్రాలు, అనుమతుల వివరాలు కూడా అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఇరిగేషన్ శాఖ అధికారులు స్పష్టం చేస్తున్నదేమిటంటే, చెరువుల పూడికతీత లేదా మట్టితతకు ఇచ్చే అనుమతులు పూర్తిగా నిబంధనల ప్రకారమే ఉంటాయని, వాటిని అతిక్రమిస్తే ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని హెచ్చరిస్తున్నారు. నిర్ణయించిన పరిమితికి మించి మట్టిని తవ్వినా, అనుమతులేని ప్రాంతాల్లో తవ్వకాలు చేసినా వెంటనే అనుమతులు రద్దు చేసి క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని అధికారులు పేర్కొంటున్నారు. అయితే జిల్లాలో మట్టిమాఫియా ప్రభావం రోజురోజుకూ పెరుగుతుండటంతో అధికారుల చర్యలపై కూడా అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. కొందరు అక్రమార్కులు రాజకీయ అండదండలతోనే ఈ దందాను నిర్భయంగా కొనసాగిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. పగలంతా ప్రశాంతంగా కనిపించే ప్రాంతాల్లో అర్ధరాత్రి తర్వాత వరుసగా టిప్పర్లు సంచరిస్తుండటంతో గ్రామస్తులు భయాందోళనకు గురవుతున్నారు. ప్రస్తుతం జిల్లాలో నల్లమట్టి భారీగా డిమాండ్ ఉండటంతో అక్రమ రవాణా మరింత పెరిగినట్లు తెలుస్తోంది. ఇటుక భట్టీలు, రియల్ ఎస్టేట్ లెవెలింగ్ పనులు, ప్రైవేట్ నిర్మాణాల కోసం నల్లమట్టిని భారీగా తరలిస్తున్నారని సమాచారం. అధికారుల తనిఖీలు ఉన్నప్పటికీ మట్టిమాఫియా మాత్రం కొత్త మార్గాలను అన్వేషిస్తూ దందాను కొనసాగిస్తోందనే విమర్శలు వినిపిస్తున్నాయి. జిల్లా ప్రజలు మాత్రం అక్రమ మట్టితీతపై కఠిన చర్యలు తీసుకోవాలని, రాత్రివేళల్లో ప్రత్యేక నిఘా బృందాలు ఏర్పాటు చేసి మట్టిమాఫియాను పూర్తిగా అరికట్టాలని డిమాండ్ చేస్తున్నారు. రైతుల భూములు, చెరువులు, గ్రామీణ రహదారులను కాపాడాలంటే కేవలం జరిమానాలతో సరిపెట్టకుండా కఠిన కేసులు నమోదు చేసి అక్రమ రవాణాను పూర్తిగా నిలిపివేయాలని కోరుతున్నారు.

### నిబంధనలలో విస్మరిస్తే అనుమతులు రద్దు చేస్తాం... ఇరిగేషన్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శైలేందర్

నిబంధనల మేరకు నల్ల మట్టిని తరలించకపోతే బాధ్యులపై క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరుగుతుందని ఇరిగేషన్ శాఖ భువనగిరి ఈఈ శైలేందర్ స్పష్టం చేశారు . అనుమతులు పొందిన మేరకు మట్టిని రవాణా చేయకపోతే ఇచ్చిన అనుమతులను రద్దు చేయడం జరుగుతుందని, వలిగొండ మండలం గోకారం గ్రామానికి ఇచ్చిన అనుమతులు నిలిపివేయడం జరిగిందని ఈ స్పష్టం చేశారు.

# తెలంగాణలో భవిష్యత్తు బిఆర్ఎస్‌దే

మొదటి పేజీ తరువాయి..



యాదవ్ అధ్యక్షతన స్థానిక గుడి గుంట అప్పయ్య ఫంక్షన్ హాల్ లో జరిగిన కోదాడ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వ పాలనా వైఫల్యాలను ఎండగడుతూ, స్థానిక కాంగ్రెస్ నాయకత్వంపై ఆయన తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. భవిష్యత్తు బీఆర్ఎస్ దే అని స్పష్టం చేస్తూ కార్యకర్తల్లో ఉత్సాహం నింపారు. 2 లక్షల ఉద్యోగాలు, విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్, మహిళలకు రూ. 2500 ఇస్తామని చెప్పి నిరుద్యోగులు, విద్యార్థులు, రిటైర్డ్ ఉద్యోగులు ఇలా అన్ని వర్గాల ప్రజలను ఈ ప్రభుత్వం దారుణంగా మోసం చేసిందన్నారు. ముస్లిం మైనారిటీలకు ఇచ్చిన హామీల్లో ఒక్కటి కూడా నెరవేర్చలేదు. పైగా కేసీఆర్ మైనారిటీలకు ఇచ్చిన ప్రయోజనాలను సైతం రేవంత్ రెడ్డి ఆపేశాడన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీరు బాత్ కరోడ్ మే కామ్ పకోడ్ మే అన్నట్లుగా ఉందన్నారు. మాటలు కోటలు దాటుతున్నాయి, చేతలు మాత్రం శూన్యం. ఎస్సీ, ఎస్టీలకు సబ్ ప్లాన్ నిధులు రావడం లేదు. ఎస్సీ ఎస్టీ కార్పొరేషన్ల ద్వారా రెండున్నరేళ్ల పాలనలో ఏ ఒక్కరికీ ఒక్క రూపాయి లబ్ధి కూడా జరగలేదు. కేసీఆర్ పాలనలో ఎంతో అభివృద్ధి జరిగింది. కాళేశ్వరం జలాలతో ఈ ప్రాంతం సస్యశ్యామలం అయిందన్నారు. గతంలో మంత్రిగా ఉన్న ఉత్తమ్ కుమార్ రెడ్డి ఏనాడైనా కోదాడకు గోదావరి జలాలను తీసుకురాగలిగారా అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చాకే ఎస్సారెస్పీ ఫేజ్2 పూర్తి చేసి ఈ ప్రాంతానికి సాగునీరు అందించామన్నారు. ఎన్నికల్లో ఓడిపోయినా మాజీ ఎమ్మెల్యే మల్లయ్య యాదవ్ నిత్యం ప్రజల్లో ఉంటున్నాడు. కానీ గెలిచిన కాంగ్రెస్ ఎమ్మెల్యే మాత్రం కేవలం ఆన్లైన్ కే పరిమితమైందని ఎద్దేవా చేశారు. అసలైన నాయకుడు ఎవరో ప్రజలు అర్థం చేసుకోవాలన్నారు. పసలేని ఈ కాంగ్రెస్ పాలన ఎప్పుడెప్పుడు పోతుందా అని జనం ఎదురుచూస్తున్నారు. ప్రజలందరూ మళ్లీ కేసీఆర్ పాలన రావాలని బలంగా కోరుకుంటున్నారన్నారు. కరోనా కష్టకాలంలో కూడా కేసీఆర్ రైతుబంధు ఆపలేదు. హమాలీలు దొరక్క వడ్ల కొనుగోళ్లు ఆగుతున్నాయంటే ఏకంగా బీహార్ నుంచి ప్రత్యేక రైళ్లలో కూలీలను తీసుకొచ్చి వడ్ల లోడ్లు దించిన గొప్ప నాయకుడు కేసీఆర్ అన్నారు. ఆనాడు కరోనా సమయంలో 93 లక్షల మెట్రిక్ టన్నుల వడ్లను కొన్న ఘనత కేసీఆర్ కే దక్కుతుందన్నారు. ఈ యాసంగిలో 90 లక్షల మెట్రిక్ టన్నులు కొంటామని గొప్పలు చెప్పి.. ఇప్పటి వరకు కేవలం 17 లక్షల టన్నుల వడ్లను మాత్రమే కాంగ్రెస్ కొన్నది. కరోనా మనుషుల ప్రాణాలు తీస్తే, ఈ కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల ఉసురుపోసుకుంటోందని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పాలనలో రైతులకు అడుగడుగునా కష్టాలే. ఎరువు బస్తాల కష్టాలు, కరెంటు కష్టాలు, నీళ్ల కష్టాలు.. ఆఖరికి పండిన వడ్లు అమ్ముకోవాలన్నా కష్టాలు తప్పడం లేదని విమర్శించారు. యూరియా అమ్ముకోవడం చేతకాని ప్రభుత్వం, మొన్నటి దాకా ఆన్లైన్ యాప్ లు పెట్టింది, ఇప్పుడు ఏకంగా యూరియా అమ్మకాల పైనే బ్యాన్ పెట్టి రైతులను గోస పెడుతోందన్నారు. అస్తమానం ఢిల్లీ చుట్టూ తిరుగుతున్న రేవంత్ రెడ్డి ఒక్కసారైనా ఏసీ రూములు వదిలి వడ్ల కల్లాల దగ్గరికి వచ్చి రైతుల కష్టాలు విన్నారా అని ప్రశ్నించారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఐకేపీ కేంద్రాలకు వెళ్లి రైతుల బాధలు చూడాలి. అమాయకుడైన బీఆర్ఎస్ కార్యకర్త రాజేష్ ను ఈ కాంగ్రెస్ ప్రభుత్వం అన్యాయంగా పొట్టనబెట్టుకుంది. రేపు రాబోయేది బీఆర్ఎస్ ప్రభుత్వమే. అధికారంలోకి వచ్చాక ఆ లెక్కలన్నీ ముంగటేస్తాం, ప్రతి ఒక్కరి తాట తీస్తామన్నారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు బడుగుల లింగయ్య యాదవ్, స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సోలార్ వినియోగంపై అవగాహన సదస్సు



**చిలుకూరు, మే 7, ప్రభాతవార్త :**
చిలుకూరు మండల కేంద్రంలోని రైతు వేదికలో విద్యుత్ శాఖ, మరియు అగ్రికల్చర్ ఆధ్వర్యంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా గురువారం సోలార్ వినియోగం పట్ల రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు, ఈ సందర్భంగా ఇంటిపై సోలార్ రూట్ టాపు, గ్రిడ్/ ఆఫ్గ్రిడ్/ హైబ్రిడ్ వ్యాపారాల సముదాయాలు/ పరిశ్రమలు/ సోలార్ వాటర్ హీటర్స్, సోలార్ వాటర్ పంప్స్, సోలార్ కంచె ( ఫెన్సింగ్) నిర్మాణం తదితర ఉపయోగాల పట్ల రైతులకు స్క్రీన్ పై విద్యుత్ ఏఈ రామిశెట్టి శ్రీనివాసరావు రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కోళ్ళు పుల్లమ్మ నాగయ్య విద్యుత్ శాఖ ఏడి వెంకన్న, రాములు నాయక్, కోదారు రమేష్, బాబురావు నరసింహ రావు, పిల్లుట్ల బ్రహ్మం, శివ, సతీష్, ప్రజాప్రతినిధులు, వివిధ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మొక్కజొన్న కొనుగోలు కేంద్రలను ఏర్పాటు చేయాలి



**చింతపల్లి,మే7,ప్రభాతవార్త:**
మండలంలో మొక్క జొన్న కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయాలనీ గురువారం జిల్లా కిసాన్ మోర్చా కార్యదర్శి కుంభం శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో మండల వ్యవసాయ అధికారిణి శ్రావణ కుమారికి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శివర్ల రమేష్ యాదవ్ మాట్లాడుతూ మండల పరిధిలోని వివిధ గ్రామాలలో ఈ సంవత్సరం రైతులు విస్తృతంగా మొక్కజొన్న పంటను సాగు చేశారన్నారు.ప్రస్తుతం పంట కోత పూర్తయి మార్కెటింగ్ దశలో ఉందని మండల పరిధిలోని కురుమేడు ప్రాంతంలో కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేస్తే రైతులకు అందరికీ అందుబాటులో ఉంటుందన్నారు.మండలంలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు లేకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని,ప్రైవేట్ వ్యాపారులు తక్కువ ధరలకు మొక్కజొన్నను కొనుగోలు చేస్తుండడంతో రైతులకు తీవ్రనష్టం జరుగుతోందని, కనీస మద్దతుధర ప్రకారం అమ్ముకునే అవకాశం లేకపోవడంవల్ల రైతుల ఆర్థిక పరిస్థితి దెబ్బతినే అవకాశం లేకపోలేదన్నారు.మండల కేంద్రంలో లేదా సమీప ప్రాంతాల్లో ప్రభుత్వ మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని తక్షణమే ఏర్పాటు చేసి,రైతులకు సరైన మద్దతుధర లభించేలా చర్యలు తీసుకోవాలని వినతిపత్రంలో కోరినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి వెన్నం శేఖర్,సోమరాజు ప్రదీప్, గంగల వెంకయ్య,ఏర్పుల యాదగిరి,గడ్డి మహేందర్,రైతులు పాల్గొన్నారు.

## కేఎంపి హెల్పింగ్ హాండ్స్ సొసైటీ సేవలు అభినందనీయం



**కొండమల్లేపల్లి,మే7,ప్రభాతవార్త:**
కేఎంపి హెల్పింగ్ హాండ్స్ వెల్ఫేర్ సొసైటీ సేవలు అభినందనీయమని కొండమల్లేపల్లి సర్పంచ్ పసునూరి యుగేందర్ రెడ్డి అన్నారు.జయంతి హెల్పింగ్ హాండ్స్ సొసైటీ ఆధ్వర్యంలో వేసవికాలంలో ఏర్పాటుచేసిన చలివేంద్రంలో ప్రతిరోజు మజ్జిగ పంపిణీ చేసి కార్మికులు,ప్రజల దాహార్తిని తీర్చడం గొప్ప విషయం అన్నారు.సహృదయంతో గురువారం చలివేంద్రానికి పెరుగు పంపిణీ చేసిన భారత్ బైక్ బజార్ యజమాని ఎండి.లతీఫ్ ను సర్పంచ్ యుగేందర్ రెడ్డి సన్మానించి అభినందించారు.కేఎంపి హెల్పింగ్ హాండ్స్ మునుముందు గొప్పగా సేవలందించాలని అన్నారు.కేఎంపి హెల్పింగ్ హాండ్స్ సొసైటీకి తాను ఎల్లవేళలా సహాయ సహకారాలు అందించి తోడుగా ఉంటానన్నారు.వేసవిలో చలివేంద్రం ఏర్పాటు చేయడమే గొప్ప విషయమని,అలాంటిది దాతల సహకారంతో ప్రతిరోజు ఉచితంగా మజ్జిగ పంపిణీ చేయడం అభినందించదగ్గ విషయం అన్నారు.ఈ కార్యక్రమంలో కేఎంపి హెల్పింగ్ హాండ్స్ నిర్వాహకులు ఏరుకొండ రాము,కూన భానుచందర్,విప్పలపల్లి జితేందర్ యాదవ్,దండు రవికుమార్,సురేందర్ రెడ్డి,బొడ్డుపల్లి మల్లికార్జున్,పి.సైదులు,మాధవ్, శ్రీనునాయక్,హరీష్,తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ ఇసుక రవాణా ట్రాక్టర్ స్వాధీనం

**బచ్చన్నపేట, మే7 ప్రభాతవార్త :**



బచ్చన్నపేట మండలంలోని సదాశివపేట వాగు వద్ద అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్‌ను పట్టుకొని కేస్ నమోదు చేసినట్లు ఎస్ఐ ఎ.శ్రీకాంత్ తెలిపారు. బుధవారం ఉదయం సుమారు 11 గంటల సమయంలో పోలీసులు నిర్వహించిన తనిఖీల్లో ఈ ఘటన వెలుగులోకి వచ్చింది. పోలీసుల వివరాల ప్రకారం, అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ డ్రైవర్‌కమ్‌యజమాని గజ్జెల్లి శేఖర్ బచ్చన్నపేట నివాసి పై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. అనంతరం ట్రాక్టర్‌ను తహసీల్దార్ ఎదుట హాజరు పరిచినట్లు వెల్లడించారు. అక్రమ ఇసుక రవాణాపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఇటువంటి కార్యకలాపాలపై సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు తెలియజేయాలని బచ్చన్నపేట పోలీసులు విజ్ఞప్తి చేశారు.

## ఎస్సీకార్పోరేషన్ రుణాల ధరఖాస్తులు పరిశీలన

**మర్రిగూడ,మే, 7,ప్రభాతవార్త:**



ఎస్సీ కార్పొరేషన్ రుణాల మంజూరి కోసం ధరఖాస్తుదారులకు గురువారం మర్రిగూడ ఎంపిడివో కార్యాలయంలో ఇంటర్వ్యూలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఇంటర్వ్యూలో దరఖాస్తు చేసుకున్న 83మందికి గాను 66 మంది అభ్యర్థులు హాజరై తమ డాక్యుమెంట్ సమర్పించినట్లు అధికారులు తెలిపారు.మండలంలో మొత్తం 12 యూనిట్లకుగాను రూ.28.20 లక్షలు కేటాయించడం జరిగిందని,ద్విచక్ర ఎలక్ట్రిక్ వాహనాలు ఒక్కొంటికి లక్ష రూపాయలు చొప్పున మొత్తం యూనిట్లు.5,మూడు చక్రాల ఎలెక్ట్రిక్ వాహనాలు ఒక్కొంటికి మూడు లక్షల చొప్పున మూడు యూనిట్లు.ఎనిమల్ హస్బండరి స్కీమ్ కింద పాడి గేదెలు ఒక్కో యూనిట్ రూ.2.40 లక్షలు.మొత్తం 3యూనిట్లు,వ్యవసాయ రంగంకు సంబంధించి సోలార్ యూనివర్సల్ పంపు సెట్ రూ.7లక్షలు మంజూరు అవుతాయని తెలిపారు.మిగిలిన వారికి శుక్రవారం ఇంటర్వ్యూ నిర్వహించి సంబంధిత బ్యాంకు మేనేజర్ నుండి బకాయిలు లేని వారి జాబితా తెప్పించుకొని అన్ని అంశాలు నిర్దిష్టంగా పరిశీలించి అర్హులైనవారి జాబితాపై తదుపరి చర్యలు గైకొను నిమిత్తం సంబంధిత అధికారులకు ప్రతిపాదనలు పంపడం జరుగుతుందని ఎంపిడివో తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుని మృతి

**నార్కట్ పల్లి ప్రభాతవార్త మే 07**
తెల్లవారుజాము జరిగిన రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి చెందిన సంఘటన బుధవారం మండలంలోని ఏపీ లింగోటం గ్రామ శివారులో చోటుచేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం బుధవారం తెల్లవారుజామున 03:30 నిమిషాల సమయంలో నల్లగొండ మండలం అప్పాజీపేట గ్రామానికి చెందిన కట్ట సందీప్ కుమార్ తండ్రి కృష్ణయ్య, వయసు 26 సంవత్సరాలు, కులం ఎస్సీ మాల వృత్తి, కూలి పని, అనే యువకుడు తన స్నేహితుడు వంగా ప్రేమ్ ఇద్దరు కలిసి టీఎస్ 11ఈ డబ్ల్యూ 4803 నంబర్ గల స్కూటీ పై తన గ్రామం నుండి బయలుదేరి విజయవాడకు వెళుతూ, మార్గమధ్యలో ఏపీ లింగోటం గ్రామ శివారులోని ఫ్లై ఓవర్ బ్రిడ్జి మీదకు వెళుతుండగా, ఆ సమయంలో వెనక నుండి గుర్తు తెలియని వాహనము మృతుడు నడుపుతున్న వాహనం మీదికి వస్తుందగా, అట్టి వాహనం తప్పించుకుని రోడ్డు పక్కన ఉన్న రైలింగ్ కు తగిలి కింద పడగా తలకు బలమైన గాయమై అక్కడికక్కడే మృతి చెందాడు. వెనక కూర్చున్న వంగా ప్రేమ్ కు స్వల్ప గాయాలు అయినాయి. ఎస్ఐ పి .విష్ణుమూర్తి ప్రమాదం జరిగిన స్థలం వద్దకు చేరుకుని జరిగిన తీరును పరిశీలించారు. క్షతగాత్రు లను ఆస్పత్రికి తరలించి మృతిని నలగొండ ప్రభుత్వాసుపత్రికి పోస్టుమార్టం నిమిత్తం తరలించారు.ఘటన స్థలిలోనే మృతుని తండ్రి కృష్ణయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించినట్లు ఎస్ఐ తెలిపారు.

# నేరాలు-దారుణాలు




## బట్టలు ఆరేస్తూ కరెంట్ షాక్‌తో యువతి మృతి.

**చివ్వెంల, మే 07, ప్రభాతవార్త:**



మండల పరిధిలోని వాల్య తండాలో గురువారం విషాద ఘటన చోటుచేసుకుంది. స్థానికులు , పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం ధారావత్ అనూష (25), భర్త రామచందర్, ఉదయం సమయంలో తన ఇంటి వద్ద బట్టలు ఇనుప తీగపై ఆరేస్తుండగా ప్రమాదవశాత్తూ కరెంట్ షాక్‌కు గురైంది. తీవ్రంగా విద్యుత్ షాక్ తగలడంతో ఆమె అక్కడికక్కడే స్పృహ కోల్పోయింది. గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే ఆమెను చికిత్స నిమిత్తం సమీప ఆసుపత్రికి తరలించగా, అప్పటికే ఆమె మృతి చెందినట్లు వైద్యులు ధృవీకరించారు. యువతి ఆకస్మిక మృతితో కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపించారు. గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. మృతురాలి భర్త రామచందర్ ఫిర్యాదు మేరకు చివ్వెంల ఎస్ఐ వి. మహేశ్వర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు తెలిపారు.

## పెళ్లి పనుల్లో విషాదం.. కరెంట్ షాక్‌తో యువకుడు మృతి.

**చివ్వెంల, మే02, ప్రభాతవార్త:**



మండల పరిధిలో కోమటికుంట గ్రామంలో విషాద ఘటన చోటుచేసుకుంది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన పిట్టల దినేష్ (19), తండ్రి సైదులు, గురువారం ఉదయం తన అక్క పెళ్లి పనుల్లో భాగంగా ఇంట్లో ఏర్పాట్లు చేస్తుండగా ఉదయం సమయంలో ప్రమాదవశాత్తూ కరెంట్ షాక్‌కు గురయ్యాడు. తీవ్రంగా విద్యుత్ షాక్ తగలడంతో దినేష్ అక్కడికక్కడే స్పృహ కోల్పోయాడు. ఇది గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే అతడిని చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించగా, అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు ధృవీకరించారు. ఇంట్లో పెళ్లి సంబరాలు నెలకొన్న వేళ ఈ విషాద ఘటన చోటుచేసుకోవడంతో కుటుంబ సభ్యులు, బంధువులు కన్నీరుమున్నీరుగా విలపించారు. గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. మృతుడి తండ్రి పిట్టల సైదులు ఫిర్యాదు మేరకు చివ్వెంల ఎస్ఐ వి. మహేశ్వర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి మరోకరికి తీవ్రగాయాల





**ుమేళ్ళచెరువు మే 7 ప్రభాతవార్త:**
మండల కేంద్రమైన మేళ్ళచెరువులో గురువారం శ్రీపంచముఖ ఆంజనేయస్వామి ఆలయ సమీపాన లారీని అతివేగంగా క్రాస్ చేస్తున్న ద్విచక్రవాహనదారులు అయిన వెల్లటూరు కాలనీకి చెందిన కారంగుల ఉపేందర్ (35) రోడ్డుప్రమాదంలో అక్కడికక్కడే మృతిచెందారు. మేళ్ళచెరువుకు చెందిన మరోకరు కాలే మస్తాన్ కాలువిరగడంతోపాటు తీవ్రగాయాలయ్యాయి. హుటాహుటిన మస్తాన్ను వైద్యశాలకు తరలించారు.

# ప్రజల్లో భక్తి భావం అభినందనీయం : మాజీ మంత్రి తన్నీరు

మునగాల , మే 7 , (ప్రభాతవార్త) :

ప్రజల్లో భక్తి భావం అభినందనీయమని బిఆర్ ఎస్ పార్టీ సీనియర్ నేత మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు అన్నారు. తిమ్మారెడ్డి గూడెం గ్రామంలో ఇటీవల నూతనంగా నిర్మించిన శ్రీ పార్వతీ సమేత రామలింగేశ్వర స్వామి ఆలయంలో నూతనంగా ఏర్పాటుచేసిన ధ్వజ స్తంభ, విగ్రహాల ప్రతిష్ఠ కార్యక్రమానికి హాజరయ్యారు. ఆధ్యాత్మికతతో ప్రజల్లో మానసికచింతన దూరం చేయవచ్చు అని అన్నారు. ప్రతి మనిషిలో చింతన దూరం చేసి నట్లయితే మానసిక ప్రశాంతత లభిస్తుం దన్నారు. నూతన ఆలయ నిర్మాణానికి శ్రమించిన నిర్వాహకులకు అభినందనలు తెలియజేశారు. ముందుగా పురోహితుల వేద మంత్రాల మధ్య ఆయన దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. తొలుత మునగాల లోని తెలంగాణ తల్లి





విగ్రహానికి పూలమాలలు వేసి ఆయన ఘనంగా నివాళులు అర్పించారు. మండల కేంద్రానికి చేరుకున్న మాజీ మంత్రికి బిఆర్ఎస్ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. అలాగే మండల పరిధిలోని గణపవరంలో పార్టీ నాయకులు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట రాజ్యసభ ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్, నాగార్జునసాగర్, నకిరేకల్, కోదాడ మాజీ ఎమ్మెల్యేలు నోముల భగత్, చిరుమర్తి లింగయ్య, బొల్లం మల్లయ్య యా దవ్, పార్టీ మండల అధ్యక్షుడు తొగరు రమేష్, పార్టీ సీనియర్ నాయకులు సుంకర అజయ్ కుమార్, పిఎసిఎస్ చైర్మన్ కందిబండ సత్యనా రాయణ, గ్రామ శాఖ అధ్యక్షులు ఉడుం కృష్ణ, అధికార ప్రతినిధి ఎల్ పి. రామయ్య, తిమ్మారెడ్డి గూడెం గ్రామ సర్పంచ్ కె.రాములమ్మ, దేవాలయ కమిటీ నిర్వాహకులు మల్ రెడ్డి ప్రతాప్ రెడ్డి, ఆయా గ్రామాల బి ఆర్ ఎస్ పార్టీ గ్రామ సర్పంచులు, గ్రామ శాఖ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులంతా ఉత్తీర్ణత సాధించాలి

నడిగూడెం, మే 7, (ప్రభాతవార్త):

ఈనెల 13 నుంచి నిర్వహించే ఇంటర్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షల్లో విద్యార్థులందరూ ఉత్తీర్ణత సాధించేలా ప్రతి అధ్యాపకుడు కృషి చేయాలని ఫెయిల్ అయిన విద్యార్థులకు ఆయా సబ్జెక్టులకు సంబంధించి ప్రత్యేక తరగతులు నిర్వహించాలని జిల్లా ఇంటర్ విద్యాధికారి సులోచన రాణి కోరారు .గురువారం కేఎల్ఎన్ ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఆకస్మికంగా తనిఖీ చేసి విద్యార్థులకు నిర్వహిస్తున్న ప్రత్యేక తరగతులను పరిశీలించారు. ఫెయిల్ అయిన విద్యార్థులు ఉత్తీర్ణత సాధించేలా నిర్వహిస్తున్న



ప్రత్యేక తరగతులను సద్వినియోగం చేసుకోవా లని విద్యార్థులను కోరారు .వచ్చే విద్యా సంవత్స రానికి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యా ర్థుల నమోదు శాతాన్ని పెంచేందుకు కృషి చేయా లన్నారు. ప్రతి అధ్యాపకుడు తమకు కేటాయిం చిన పాఠశాలలో పదో తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులు అందరూ ప్రభుత్వ కళాశాలలోనే చేరే విధంగా ముందస్తు ప్రచారం నిర్వహించాల న్నారు. కళాశాల ఆవరణలో విద్యార్థుల నమోదు కోసం ముద్రించిన కరపత్రాలను ఆవిష్కరించారు. తొలిసారి కళాశాలకు విచ్చేసిన డిఐ ఈవో ను ప్రిన్సిపల్ డి. విజయ నాయక్ అధ్యాపకులు ఘనంగా సన్మానించారు. మార్చి 2026 ఫలితాల్లో సబ్జెక్టు వారీగా కళాశాల వారీగా ఉత్తీర్ణత శాతాన్ని పరిశీలించి భవిష్యత్తులో మరింత మెరుగైన ఉత్తీర్ణత సాధించేందుకు అధ్యాపకులకు తగిన సూచనలు చేశారు .

# స్వీయ గణన లో భాగస్వాములు కావాలి

కోదాడ టౌన్ మే 7 (ప్రభాతవార్త)

ప్రభుత్వం చేపట్టిన2027 జనగణ న కార్యక్రమంలో కోదాడ మున్సిపల్ పరిధిలోని ప్రజలందరూ భాగస్వాములు కావాలని అర్బన్ జనగణన చార్జి ఆఫీసర్, మున్సిపల్ కమిషనర్ రమాదేవి కోరారు. గురువారం మున్సిపల్ పరిధిలోని 15వ 16వ వార్డుల్లో 53,54, 55 56, 57,58 గణన బ్లాక్ ల క్షేత్రస్థాయి సందర్శన నిర్వహించిన అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు కోదాడ మున్సిపల్ పరిధిలో జనగణన కార్యక్రమాన్ని



నిర్వహిస్తున్నట్లుతెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఈనెల 10 వరకు మున్సిపల్ పరిధిలోని ప్రతి కుటుంబం తమ కుటుంబ సభ్యులవివరాలను నమోదు చేసుకోవాలని ఆమె కోరారు. ఈనెల 11 నుండి జూన్ 9 వరకు నమోదైన వివరాలను క్షేత్రస్థాయిలో సిబ్బంది పరిశీలించి తగు నివేదికల ప్రభుత్వానికి సమర్పించనున్నట్లు తెలిపారు. ఒక కుటుంబానికి ఒక చరవాణి సంఖ్య వినియోగించాలని పూర్తి వివరాలను నమోదు చేసి సిబ్బందికి సహకరించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో 12 సూపర్వైజర్ ఎల్ దేవరాజు ఎమినేటర్లు బడుగుల సైదులు, వెంకటేశ్వర్లు, సరిత, పద్మావతి, షబానా, మంగ, మున్సిపల్ మేనేజర్ రాబిన్ మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు

# క్రీడలతోనే మానసిక ఉల్లాసం, శారీరక దృఢత్వం

కట్టంగూర్, మే 7, (ప్రభాతవార్త),

క్రీడలు విద్యార్థుల మానసిక వికాసానికి, శారీరక దృఢత్వానికి ఎంతగానో దోహదపడతాయని మండలంలోని అయిటిపాముల గ్రామ సర్పంచ్ బెల్లి సుధాకర్ అన్నారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో జరుగుతున్న వేసవి క్రీడా శిక్షణ శిబిరాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడు తూ కీలక సూచనలు చేశారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులు క్రీడల పట్ల మక్కువ పెంచుకోవాలని, శిక్షణను ఉపయోగించుకుని ఉన్నత స్థాయి ప్రతిభను కనబ ర్చాలని కోరారు. విద్యార్థులు చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా ఉండేందుకు ఈ వేసవి క్యాంపులు ఎంతో మేలు





చేస్తా యని, వీటిని ప్రతి విద్యార్థి సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. చదువుతో పాటు క్రీడల్లో రాణించడం వల్ల క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు మెరుగుపడతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ జానయ్య గౌడ్, టిఎస్ యుటీఎఫ్ కట్టంగూర్ శాఖ అధ్యక్షులు రాములు, ప్రధాన కార్యదర్శి దేశపాక కృష్ణ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామీణ విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ ఇస్తున్న వ్యాయామ ఉపాధ్యాయులు రాజశేఖర్ రెడ్డి కృషిని ఈ సందర్భంగా సర్పంచ్ బెల్లి సుధాకర్ సంఘం నాయకులు ప్రత్యేకంగా అభినందించారు.




# ప్రణాళిక బద్ధంగా పనులు చేయాలి



నడిగూడెం, మే 7, (ప్రభాతవార్త):

ఉపాధి కూలీలకు వందరోజుల పని దినాలు పూర్తయ్యే విధంగా ప్రణాళిక బద్ధంగా పనులు చేయించాలని నడిగూడెం సర్పంచ్ దున్నా శ్రీనివాస్ కోరారు. గురువారం నడిగూడెం మండల కేంద్రంలో ఉపాధి కూలీలు పనిచేస్తున్న పనులను కార్యదర్శి యలక ఉమారాణితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎండ తీవ్రతలు ఎక్కువగా ఉన్నందున తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఉపాధి కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందించాలని కోరారు. కూలీల హాజరును క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఉదయాన్నే పనులకు హాజరై పూర్తి చేసుకోవాలని లేని పక్షంలో ఎండ దెబ్బ ఒకే అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో టీఏ అంజిరెడ్డి, వార్డు సభ్యులు దున్న లింగయ్య, ఫీల్డ్ అసిస్టెంట్ పద్మ, ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

# ధరలు తగ్గించేంతవరకు ఆందోళన

నడిగూడెం, మే 7, (ప్రభాతవార్త):

పెంచిన గ్యాస్ ధరలు తగ్గించేంతవరకు ఆందోళన కార్యక్రమాలు చేపడతామని మండల సిపిఎం కమిటీ సభ్యులు కేశ గాని భద్రయ్య అన్నారు. గురువారం ఆయన స్థానికంగా మాట్లాడుతూ గ్యాస్ ధరల పెంపు సామాన్యులపై మోయలేని భారం పడిందన్నారు. కేంద్ర ప్రభుత్వం ధరల పెంపు లక్ష్యంగా పెట్టుకుని పరిపాలన సాగిస్తుందని సామాన్యుల నడ్డి విరుస్తుందన్నారు. మండలాల్లో హోటల్స్ కూడా మూత వేస్తున్నారని అన్నారు. గ్యాస్ కొనుగోలు చేసుకోలేని పరిస్థితుల్లో హోటల్స్ నిర్వహించలేక మూతపడుతున్నాయన్నారు. దీంతో ఉపాధి కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పెట్రోల్ డీజిల్ ధరలు పెంచేందుకు కేంద్ర ప్రభుత్వ ప్రయత్నిస్తుందన్నారు. ఇక పెంచిన ధరలపై సిపిఎం ఆందోళన కార్యక్రమాలు నిర్వహించేందుకు సిద్ధమైందన్నారు.

# సమ్మర్ క్యాంపును విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి

చిలుకూరు, మే 7, (ప్రభాతవార్త) :

చిలుకూరు మండల కేంద్రంలోని పీఎం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించే సమ్మర్ క్యాంపును విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని మండల విద్యాశాఖ అధికారి బుద్ధుల నరసింహారెడ్డి కోరారు, గురువారం చిలుకూరులో నీ హైస్కూల్లో సమ్మర్ క్యాంపు నిర్వహణ పై



నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో ఆయన మాట్లాడారు, మండల వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులు అర్హులని తెలిపారు, ఈ నెల 11వ తేదీ నుండి 25వ తేదీ వరకు ఈ సమ్మర్ క్యాంప్ నిర్వహిస్తారని తెలిపారు, క్యాంప్ వచ్చే విద్యార్థులు తమ తల్లిదండ్రుల అనుమతి తీసుకుని రావాలన్నారు, విద్యార్థులకు వివిధ క్రీడా పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు, ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రాజారాం ఉపాధ్యాయులు కోదండ రామయ్య, రవి కుమార్, రామారావు, పిడి రేణుక తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియను త్వరిత గతిన పూర్తి చేయాలి

త్రిపురారం,మే 7.ప్రభాత వార్త:.

రైతులకు మద్దతు ధర అందించేందుకు ప్రస్తుత యాసంగి సీజన్ లో పా క్స్, ఐకెపి ల ఆధ్వర్యంలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ధాన్యం కొనుగోలను త్వ రితగతిన పూర్తి చేయాలని తహాశీ ల్దార్ గాజుల ప్రమీల అన్నారు. ఆమె స్థానికంగా ధాన్యం కొనుగోళ్లపై నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆమె మాట్లాడుతూ ప్రస్తుత వాతావరణ పరిస్థితుల దృష్ట్యా అకాల వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నిర్వాహకులు అవసరమైన ఏర్పాట్లు చేయాలని నిర్వాహకులకు సూచించారు. త్రిపురారం, పెద్దదేవులపల్లి, బాబు సాయి పేట ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాలు, డొంక తండా, దుగ్గేపల్లి, కొణతాలపల్లి, మాటూర్ గ్రామాలలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ఇప్పటివరకు సుమారు 61 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసి మిల్లులకు తరలించినట్లు తెలిపారు. ఆయా కొనుగోలు కేంద్రాలలో ప్రస్తుతం సుమారు పదివేల మెట్రిక్ టన్నుల ధాన్యం నిలువలు ఉన్నాయని వాటిని త్వరలో కాంటాలు వేయించి



మిల్లులకు తరలించాలన్నారు. కొనుగోలు కేంద్రాలలో తమ ధాన్యం రాసులను రైతులు భద్రపరుచుకోవాలని, కాంటాలు వేసిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు ఎగుమతులు జరిగేలా నిర్వాహకులు అవసరమైన చర్యలు చేపట్టాలన్నారు. ధాన్యం తరలింపులో లారీల కొరత ఉన్నందున సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేసి సమస్యను అధిగమించి వేగవంతంగా ధాన్యం కొనుగోలు సకాలంలో పూర్తి చేయాలన్నారు. కొనుగోళ్లలో సాంకేతిక సమస్యలను అధిగమించి రైతుల ఖాతాల్లో సకాలంలో డబ్బులు జమ అయ్యేలా చూడాలన్నారు. ఆమె వెంట ఏపీఎం కానూరి నాగేందర్, పా క్స్ సీఈవోలు కొరివి నర్స య్య, ధూళిపాళ గోవర్ధన్ తదితరులున్నారు

# స్వీయ గణన చేసుకునేందుకు ఇంకా కేవలం 3 రోజులు మాత్రమేగడువు

సూర్యాపేట,మే 7,ప్రభాతవార్త:



స్వీయ గణన చేసుకునేందుకు ఇంకా కేవలం 3 రోజులు మాత్రమేగడువు ఉందని, జిల్లాలోని ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ ఉద్యోగులు, యువత, మహిళా సంఘాలు, ఐటీ రంగ నిపుణులు మరియు అన్ని వర్గాల వారు స్వీయ గణన పాల్గొని వివరాలను నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ప్రకటనలో కోరారు. తమ వివరాలను నమోదు చేసుకోని వారు వెంటనే నమోదు చేసుకోవాలని సూచించారు. జనగణన ఖిసంబంధించి స్వీయ గణనఖి మే 10 వరకు అవకాశం ఉందని, మొదటి దశలో భాగంగా నిర్వహించే ఖిగృహ లెక్కింపు మరియు గృహ పరిస్థితుల లెక్కింపు కోసం ప్రజలు తమ వివరాలను స్వయంగా నమోదు చేసుకునే సౌకర్యం ప్రస్తుతం అందుబాటులో ఉందన్నారు.. జిల్లా ప్రజలు తమ ఇంటి మరియు కుటుంబ వివరాలను ప్రభుత్వ అధికారిక వెబ్ పోర్టల్ ద్వారా స్వయంగా నమోదు చేసుకోవచ్చని, మొబైల్ ఫోన్, కంప్యూటర్ లేదా ఇంటర్నెట్ సౌకర్యం ఉన్న ఏ పరికరం ద్వారానైనా ఈ ప్రక్రియను పూర్తి చేయవచ్చని తెలిపారు

# నాయి బ్రాహ్మణుల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యంగా వివక్ష

ఆత్మకూరు ఎం మే 7 ప్రభాతవార్త

ఆత్మకూరు ఎం మండలంలో నాయి బ్రాహ్మణ సేవా సంఘానికి ప్రభుత్వం ప్రకటించిన వివిధ కార్పొరేషన్ చైర్మన్ పదవులలో దక్కకపోవడం నిరాశకు గురిచేసిందని నాయి బ్రాహ్మణ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వేముల బిక్షం విమర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో అనేకసార్లు వినతి పత్రాల ద్వారా ప్రభుత్వం దృష్టికి నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ ఏర్పాటు అంశాన్ని తీసుకెళ్లిన ఇప్పటివరకు ఎలాంటి స్పందన లేకపోవడం బాధాకరమని అన్నారు. ఎన్నికల సమయంలో నాయి బ్రాహ్మణులకు ఎన్నో గొప్పలు చెప్పే ఎన్నో హామీలు ఇచ్చి ఓట్ల కోసం గారడి వేషాలు వేసి మా సంఘాన్ని తుంగలో తొక్కారని ఆయన విమర్శించారు.



నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ ఏర్పాటు చేసి చైర్మన్ నియమించాలని ఆయన డిమాండ్ చేశారు. ఇప్పటి కైనా చొరవ తీసుకొని సంఘానికి మేలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయి బ్రాహ్మణ సంఘం మండల అధ్యక్షులు బండి నరేష్, రాచమల్ల బలరాం, రాచమల్ల దుర్గయ్య ,నరసింహ, జంపాల చందు, అశోక్, యాదయ్య, బుగ్గ రాములు, తదితరులు పాల్గొన్నారు

# క్షతగాత్రునికి పరామర్శ

త్రిపురారం, మే 7. ప్రభాతవార్త:.



మండల కేంద్రంలో ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతున్న క్షతగాత్రుడు పగడాల ప్రకాష్ ను గురువారం నాగార్జునసాగర్ మాజీ శాసనసభ్యులు నోముల భగత్ పరామర్శించారు. గత నెల 15న తన ద్విచక్ర వాహనంపై బై రం పెద్ద బిక్షం, అతని భార్య లక్ష్మమ్మతో కలిసి మిర్యాలగూడ నుండి త్రిపురారం వస్తుండగా గుర్తు తెలియని వాహనం ఢీ కొట్టిన ఘటనలో చికిత్స పొందుతూ బైరం పెద్ద బిక్షం మృతి చెందగా అతని భార్య లక్ష్మమ్మకు తలకు తీవ్ర గాయాలు కావడంతో పాటు ప్రకాష్ కు ఒక కాలును తొలగించారు. స్థానిక సర్పంచ్ బైరం లక్ష్మి కృష్ణ ద్వారా విషయం తెలుసుకున్న ఆయన బాధిత కుటుంబాన్ని పరామర్శించి కుటుంబ సభ్యులను ఓదార్చి వారికి మనోధైర్యం కల్పించారు. ఆయన వెంట పార్టీ నాయకులు బైరం కృష్ణ, శ్రీనివాసరెడ్డి, మజ్జిగపు వెంకట్ రెడ్డి,దస్తగిరి, జంగిలి శ్రీనివాస్ యాదవ్ తదితరులున్నారు.

# కురుమ సంఘం కార్పొరేషన్ ఏర్పాటుకు కృషి

## చేసిన ప్రభుత్వ విప్పు ఐలయ్య కు అభినందనలు

ఆత్మకూరు ఎం మే 7 ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్రంలో కురుమ సంఘం ఆత్మగౌరవాణి నిలబెట్టే దిశగా రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న కుర్మా కార్పొరేషన్ ఏర్పాటు నిర్ణయం చారిత్రాత్మక నిలిచిందని కురుమ సంఘాల నాయకులు కోరే మల్లేష్ అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ న్యాయమైన



అభ్యర్థనలను గత ప్రభుత్వాలు పట్టించుకోకపోయినా కురుమ సంఘానికి ఏకైక ఎమ్మెల్యేగా ఉన్న బీర్ల ఐలయ్య సీఎం ముఖ్యమంత్రి కి విన్నవించారని ఆయన అన్నారు. సంఘానికి ఎంతో మేలు జరుగుతుందని పేర్కొన్నారు. కురుమ సమాజ అభివృద్ధి సంక్షేమం ఆర్థిక పురోగతిని దృష్టిలో పెట్టుకొని సంఘానికి ఆత్మవిశ్వాసం ఇచ్చిందని ఆయన పేర్కొన్నారు.

# హాంగీర్ గౌడ్ కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత

ఆత్మకూరు ఎం మే 7 ప్రభాతవార్త,



ఆత్మకూర్ ఎం మండల కేంద్రానికి చెందిన వార్త విలేఖరి పొన్నగాని జహంగీర్ గౌడ్ మాతృమూర్తి అయిన పొన్న గాని చంద్రకళ ఇటీవల గుండెపోటుతో మృతి చెందిన కుటుంబాన్ని మాజీ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్పు గొంగిడి సునీత మహేందర్ రెడ్డి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ధైర్యంగా ఉండి కుటుంబ సభ్యులను మంచిగా చూసుకోవాలని ఓదార్చారు .ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ రైతు సమన్వయ మండల అధ్యక్షుడు యాస ఇంద్రారెడ్డి, బిఆర్ఎస్ జిల్లా నాయకుడు కోరే బిక్షపతి, యాస రంగారెడ్డి, బిజెపి మండల కార్యదర్శి నాగం సత్తిరెడ్డి, ఏనుగు కరుణాకర్ రెడ్డి, శేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# అక్రమంగా తరలిస్తున్న పిడిఎస్ రైస్ పట్టివేత

తిరుమలగిరి సాగర్ మే 07,ప్రభాతవార్త :



మండలంలోని పిల్లిగుండ్ల తండాకు చెందిన సపావత్ ముని, సపావత్ వాల్యలు అడవి దేవులపల్లి మండలం కొత్తూరు గ్రామం నుండి సుమారు 5.5 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యాన్ని కొనుగోలు చేసి ఆటోలో అక్రమంగా తరలిస్తుండగా తిరుమలగిరి సాగర్ మండలం లోని డొక్కలబావి తండా వద్ద ఉదయం 5 గంటల సమయంలో పోలీసులు తనిఖీలు నిర్వహించగా బియ్యం సంచులతో వస్తున్న ఆటో ని గుర్తించి. ఆటో బియ్యాన్ని స్వాధీనం చేసుకొని ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ వీరశేఖర్ తెలిపారు.

# హామీల అమలులో ఆదర్శంగా తేనెపల్లి తండ సర్పంచ్ రజిత జవహర్ లాల్

గుర్రంపోడు, మే 7 ప్రభాతవార్త:



గ్రామ అభివృద్ధికి మరియు ప్రజల సంక్షేమానికి ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో తేనెపల్లి తండ సర్పంచ్ వ డిత్య రజిత జవహర్ లాల్ ముందు వరుసలో నిలుస్తున్నారు. తండకు చెందిన వడిత్యా గోరి అకాల మరణం చెందడం గ్రామంలో విషాదాన్ని నింపింది. ఈ వార్త తెలిసిన వెంటనే సర్పంచ్ వ డిత్య రజిత డాక్టర్ జవహర్ లాల్ గారు వారి నివాసానికి చేరుకుని భౌతిక కాయానికి నివాళులర్పించారు. మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి ధైర్యాన్ని చెప్పారు.కుటుంబ ఆర్థిక పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని, తక్షణ సాయం కింద రూపాయలు 5,016 నగదును బాధిత కుటుంబానికి అందజేశారు. ఆపద సమయంలో స్పందించి ఆర్థిక సాయం చేసిన రజిత జవహర్ లాల్ పై గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తాం. ముఖ్యంగా నిరుపేద కుటుంబాలకు అండగా ఉండటమే మా మొదటి ప్రాధాన్యత అని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా తండ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తామని వారు హామీ ఇచ్చారు

# ఘనంగా రవీంద్రనాథ్ ఠాగూర్ జయంతి

**చింతపల్లి,మే7,ప్రభాతవార్త:**

సాహిత్య రంగంలో ప్రపంచవ్యాప్తంగా పేరుపొందిన గొప్ప రచయిత రవీంద్రనాథ్ ఠాగూర్ అని చింతపల్లి మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు వందనపు ఆంజనేయులు అన్నారు. గురువారం మండల కేంద్రంలోని మహాత్మాగాంధీ చౌరస్తాలో ప్రతి రోజు జాతీయ గీతాలాపన కమిటీ, ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో జాతీయ గీత రచయిత విశ్వకవి రవీంద్రనాథ్ ఠాగూర్ 165వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. తొలుత ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.



ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ప్రపంచంలోనే రవీంద్రనాథ్ ఠాగూర్ రచయితగా మంచి గుర్తింపు పొందారని పేర్కొన్నారు. జాతీయ గీతం జనగణమన రచించిన రవీంద్రనాథ్ ఠాగూర్ భారతావని గర్వించదగ్గ స్థాయికి తన సేవలు అందించారని తెలిపారు. నోబెల్ బహుమతి పొందిన రవీంద్రనాథ్ ఠాగూర్ ఆశయాలను పునికి పుచ్చుకుని భారతావని కీర్తి ప్రతిష్టలు ఇనుమడింప జేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షులు వందనపు ఆంజనేయులు, దాచేపల్లి మధు, ఆగీరు రవి, ఆగీరు నరేందర్, చెనమోని రాములు, ఎండీ. సలీంపాష, ముంతాజ్, ఏనుగుల వెంకటేష్, కడారి శ్రీనివాస్, గునుకుల రమేశ్, బొలుసాని సత్యనారాయణ, వీరమళ్ల యాదయ్య కొప్పుల శ్రీను, గునుకుల నరేష్, యాచారపు ఆంజనేయులు, పానుగంటి రాము, మంచన కార్తీక్, బచ్చు సురేష్, తదితరులు పాల్గొన్నారు.

# రైతులు సేంద్రియ ఎరువుల వినియోగంపై దృష్టి పెట్టాలి

**చింతపల్లి,మే7,ప్రభాతవార్త:**

రైతులు రసాయన ఎరువుల వినియోగాన్ని తగ్గించి, సేంద్రియ ఎరువుల వినియోగంపై

దృష్టి పెట్టాలని సహాయ వ్యవసాయ సంచాలకులు శ్రీ లక్ష్మి సూచించారు. గురువారం మండల కేంద్రం లోని రైతువేదికలో తెలంగాణ ప్రభుత్వం ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా వ్యవసాయ క్షేత్రాలు విద్యుత్ కేంద్రాలు అనే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డ్రోన్‌లను ప్రదర్శించి, ఎలా ఉపయోగించాలి, ఎలా పిచికారీ చేయాలో రైతులకు వివరించారు. అనంతరం మండల విద్యుత్ అధికారి మురళీకృష్ణ మాట్లాడుతూ సోలార్ విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటు, వాటి ఉపయోగం, సబ్సిడీ, ఆర్థికంగా రైతులకు ఎలా ఉపయోగకరంగా ఉంటుందనే విషయాలను డెమో వీడియో ద్వారా సోలార్ విద్యుత్ ప్లాంట్ల గురించి వివరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అధితిగా ఏడిఏ శ్రీలక్ష్మి హాజరై మాట్లాడుతూ రైతులు రసాయన ఎరువుల వినియోగాన్ని తగ్గించి, సేంద్రియ ఎరువుల వినియోగంపై దృష్టి పెట్టాలని, ప్రభుత్వం ప్రతి రెవెన్యూ గ్రామానికి సాయిల్ వాలంటీర్‌లను నియమించిందని, వారి ద్వారా భూసార పరీక్షలు చేయించుకోవాలని రైతులకు సూచించారు. గత నెలలో సేకరించిన



మట్టి నమూనాల ఫలితాల కార్డులను ఈ సందర్భంగా రైతులకు అందజేశారు. పంట అవశేషాలను తగులబెట్టడంవల్ల వాతావరణ కాలుష్యం పెరగడమే కాకుండా నేలలోని మిత్ర పురుగులు నశించి భూమి నిస్సారమవుతుందని హెచ్చరించారు. మొక్కజొన్న, వరి, పత్తి వంటి పంటల వ్యర్థాలను భూమిలోనే కలిపి దున్నడంద్వారా సూక్ష్మజీవులు అభివృద్ధి చెంది భూసారం పెరుగుతుందని తెలిపారు. సాంప్రదాయ యూరియాతో పోలిస్తే నానో యూరియా రైతులకు ఎంతో ప్రయోజనకరమని వివరించారు. ఇది మొక్కల పత్ర రంధ్రాల ద్వారా నేరుగా శోషించబడుతూ 80శాతం వరకు ఉపయోగపడుతుందని తెలిపారు. సమగ్ర పోషక యాజమాన్యం, పంటల మార్పిడి విధానం, పచ్చిరొట్ట ఎరువుల ప్రాధాన్యతపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డ్రోన్‌ని ప్రదర్శించి, ఎలా ఉపయోగించాలి, ఎలా పిచికారీ చేయాలో రైతులకు వివరించడం జరిగిందన్నారు ఈ కార్యక్రమంలో చింతపల్లి మండల ఏఈ మురళీకృష్ణ, చింతపల్లి మండలం వ్యవసాయ అధికారిణి శ్రావణ కుమారి, మండల విస్తరణ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

# వడ్ల కొనుగోలులో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది.

### మాజి ఎమ్మెల్యే రవీంద్రకుమార్

**కొండమల్లేపల్లి,మే7,ప్రభాతవార్త:**

ఆరుగాలం కష్టపడి పండించిన పంట కొనే దిక్కులేక రైతులు అవేదన చెందుతున్నారని, వడ్ల కొనుగోలులో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా మాజీ అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. గురువారం కొండమల్లెపల్లి మండలం పెండిపాకల ధాన్యం కొనుగోలు కేంద్రంను రవీంద్ర కుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అప్పులు తెచ్చి పంట పండిస్తే కొనే దిక్కులేక పోయారుని, కెసీఆర్ పాలనలో ఉన్నపుడు ఎప్పుడూ వడ్ల కొనుగోలులో ఇంత ఆలస్యం కాలేదని అన్నారు. ప్రభుత్వం రైతుల నుండి తరుగు పేరిట వడ్లు కట్ చేస్తున్నారని, ఈ ప్రభుత్వం రైతుల ఉసురు పోసుకుంటుందని అన్నారు. పాలన చేతకాకుంటే రేవంత్ రెడ్డి దిగిపోవాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిబంధనల పేరుతో రైతులను ఇబ్బంది పెడుతున్నదని, కాంగ్రెస్ సర్కార్ నిర్లక్ష్యంతో ఇప్పటికే అన్నదాతలకు అపార నష్టం జరిగిందని,



పేరుకే కొనుగోలు కేంద్రాలు ప్రారంభించారు కానీ ఒక్క గింజ కూడా ప్రభుత్వం కొనడం లేదున్నారు. ఇప్పటికైనా ఎలాంటి ఆంక్షలు లేకుండా సకాలంలో వడ్లు కొనుగోలు పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. వడ్లకు బోనస్ ఇస్తామన్నారు, బోనస్ బోగస్ అయింది., దేవరకొండ ఎమ్మెల్యే సోషల్ మీడియాకే పరిమితంమై రైతులసమస్యలు పట్టించుకోవడంలేదని అన్నారు. మంత్రులు, ఎమ్మెల్యేలు అధికారులతో ఫోన్లో మాట్లాడి తక్షణమే ధాన్యం కొనుగోలు పూర్తి చేయాలని కోరారు. ఈ ప్రభుత్వం రైతుల ఉసురు పోసుకుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో టివిఎన్ రెడ్డి, సర్పంచులు రామవత్ దస్రునాయక్, మాజి సర్పంచ్ గుండెబోయిన రాజలింగం, రాంబాబు, రావుల వెంకటయ్య, సైతులు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




## ఇంచార్జి వ్యవసాయ అధికారిగా పి.మల్లేష్





**చండూరు,మే7,ప్రభాతవార్త:**

చండూరు ఇన్చార్జి వ్యవసాయ అధికారిగా పి.మల్లేష్ గురువారం విధులలో చేరారు. అధికారుల ఆదేశాల మేరకు ఇన్చార్జి బాధ్యత స్వీకరించినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల రైతులందరికీ నిరంతరం అందుబాటులో ఉంటూ వ్యవసాయశాఖ ద్వారా అమలు అయ్యేటటువంటి అన్నిరకాల ప్రభుత్వ పథకాలు అందించేలా కృషి చేస్తామని అన్నారు. ఫర్టిలైజర్ దుకాణాలను ఏఈఓ నాగార్జునతో కలిసి తనిఖీ చేశారు. విత్తనాలు దుకాణదారులు నాణ్యమైన విత్తనాలను, ఎరువులను, పురుగుమందులను ఎమ్మార్పీ రేటుకి రైతులకు అందించాలని, విత్తనాలకు, ఎరువులు పురుగు మందులకు సంబంధించినటువంటి అన్నిరకాల అర్హత పత్రాలు కలిగి ఉండి మాత్రమే వ్యాపారాలు చేయాలని అన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం



**చింతపల్లి,మే7,ప్రభాతవార్త:**

చింతపల్లి మండలం, తీదేడు(వెంకటంపేట)గ్రామానికి చెందిన వంకేశ్వరం రాములు ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. మృతుడి కుటుంబ సభ్యులను గురువారం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ సర్పంచ్ కాయితీ జితేందర్‌రెడ్డి పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్ధించి మృతుడి భార్య వంకేశ్వరం పుల్లమ్మకు పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ దాసరి శ్రీనివాస్ యాదవ్, సందే లక్ష్మయ్య, పల్లెటి నర్సింహ, కటపాక వెంకటయ్య, మర్ల శ్రీరాములు, ఉడుత లింగయ్య, సందే వెంకటయ్య, సందే నిరంజన్, సందే చంద్రయ్య, సందే రామలింగం, సందే రమేష, వంకేశ్వరం సుధాకర్, వంకేశ్వరం శ్రీకాంత్, వంకేశ్వరం ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

## సొంత గూటికి చేరిన ఏరుకొండ నరేష్



**మర్రిగూడ, మే, 7, ప్రభాతవార్త:**

మునుగోడు బిఆర్ఎస్ పార్టీ మాజీ శాసన సభ్యులు కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి సమక్షంలో ఇందుర్తి గ్రామానికి చెందిన వార్డు నెంబర్ ఏరుకొండ నరేష్ కాంగ్రెస్ పార్టీ నుండి బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఆయనకు పార్టీ కండువా కప్పి ప్రభాకర్‌రెడ్డి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్‌కమిటీ చైర్మన్ దంటు జగన్, మాజీ ఎంపీటీసీ ఊరుపక్క సరిత నగేష్, ఏరుకొండ. అబ్బయ్య, అనంతల వెంకటేష్ గౌడ్, సిలివేరు రమేష్, ఏరుకొండ. లింగస్వామి, లపంగి బిక్షం, వార్డు నెంబర్ లపంగి సాయి, మాడ్గుల సాయి, బొల్లోజు శేఖర్, మొహమ్మద్ హుస్సేన్, లపంగి శివ, ఊరుపక్క ముత్యాలు పాల్గొన్నారు.

# సౌర విద్యుత్ వినియోగంతో రైతులకు అదనపు ఆదాయం

**చిట్యాల రూరల్, మే 7, ప్రభాతవార్త :**

సౌర విద్యుత్ వినియోగంతో రైతులకు అదనపు ఆదాయం సమకూరుతుందని మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ నర్రా వినోద్ మోహన్ రెడ్డి, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు కాటం వెంకటేశం, విద్యుత్ శాఖ ఏఈ రవీందర్, మండల వ్యవసాయాధికారి పగిడిమర్రి గిరిబాబు తెలిపారు. ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా చిట్యాల మండలం గుండ్రాంపల్లి గ్రామంలోని రైతువేదికలో వ్యవసాయ, విద్యుత్ శాఖల ఆధ్వర్యంలో రైతు వారోత్సవాలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కుసుమ్ సోలార్ విద్యుత్ పథకం, మోడల్ సోలార్ విలేజ్, వ్యవసాయ క్షేత్రాలకు విద్యుత్ వినియోగం వంటి అంశాలపై రైతులకు అవగాహన కల్పించారు. రైతులతో పాటు వినియోగదారులు విద్యుత్ వినియోగంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఈసందర్భంగా వ్యవసాయ అధికారి గిరిబాబు మాట్లాడుతూ నూతన వ్యవసాయ సాంకేతిక పరిజ్ఞానంలో యాంత్రీకరణ కీలక పాత్ర పోషిస్తోందని అధికారులు పేర్కొన్నారు. డ్రోన్ స్ప్రేయర్ల ద్వారా తక్కువ సమయంలో విస్తృత స్థాయిలో పంటలకు మందులు పిచికారీ చేయవచ్చని వివరించారు. అనంతరం డ్రోన్ స్ప్రే



డెమో నిర్వహించి ఆధునిక వ్యవసాయ పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించారు. అదేవిధంగా విద్యుత్ శాఖ ఏఈ రవీందర్ మాట్లాడుతూ అన్నదాత - విద్యుత్ ప్రదాత అనే అంశంపై రైతులకు ప్రత్యేకంగా వివరించారు. రైతులు సోలార్ పంప్‌సెట్‌లు ఏర్పాటు చేసుకుంటే ప్రభుత్వ సబ్సిడీ లభిస్తుందని, అలాగే రైతులు నేరుగా సోలార్ విద్యుత్ ప్లాంట్లు ఏర్పాటు చేసి ఉత్పత్తి చేసిన విద్యుత్‌ను విద్యుత్ సంస్థలకు విక్రయించడం ద్వారా అదనపు ఆదాయం పొందవచ్చని తెలిపారు. ప్రతి ఒక్కరూ సౌర విద్యుత్ వినియోగిస్తే విద్యుత్ ఖర్చు తగ్గడంతో పాటు పర్యావరణ పరిరక్షణకు కూడా తోడ్పడుతుందని తెలిపారు. అలాగే మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్, సర్పంచులు మాట్లాడుతూ గ్రామపంచాయతీలకు అధికంగా వస్తున్న విద్యుత్ బిల్లులను తగ్గించేందుకు సోలార్ వినియోగం ఎంతో ఉపయోగకరమని పలు గ్రామాల సర్పంచులు పేర్కొన్నారు.



గ్రామపంచాయతీ రెవెన్యూ పరిధిలోని భూముల్లో లేదా గ్రామపంచాయతీ భవనాలపై సోలార్ ప్లాంట్లు ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం, అధికారులు సహకరించాలని కోరారు. రైతులు స్వయంగా సోలార్ విద్యుత్ ప్లాంట్లు ఏర్పాటు చేస్తే ఉత్పత్తి అయ్యే విద్యుత్‌ను నేరుగా విద్యుత్ సంస్థలు కొనుగోలు చేస్తాయని, దీనివల్ల రైతులకు అదనపు ఆదాయం సమకూరుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పందిరి గీతా రమేష్, వైస్ చైర్‌పర్సన్ గుండెబోయిన శ్రీలక్ష్మి సైదులు, సర్పంచులు బత్తుల లక్ష్మీ ప్రసన్ననర్సింహా గౌడ్, బొంతల చంద్రారెడ్డి, కట్ట ఆశయ్య, నాగంపల్లి శ్యాంసుందర్, అందె అండాలురాములు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గుడిపాటి లక్ష్మీనరసింహ, ఉపసర్పంచ్ ఓర్సు సైదులు, రైతులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# డీఈసీ ఉద్యోగినులకు పోష్ చట్టంపై అవగాహన

**చిట్యాల రూరల్, మే 7, ప్రభాతవార్త :**

చిట్యాల మండలం ఏపూర్ గ్రామ పరిధిలోని డీఈసీ పరిశ్రమలో పనిచేస్తున్న ఉద్యోగినులకు మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో గురువారం పని స్థలాల్లో మహిళల భద్రతను కాపాడేందుకు భారత ప్రభుత్వం అమలు చేస్తున్న లైంగిక వేధింపుల నిరోధక, నిషేధ, పరిష్కార చట్టం-2013 (పోష్ చట్టం)పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసీడీఎస్ సీడీపీఓ లావణ్య కుమారి మాట్లాడుతూ ప్రభుత్వ, ప్రైవేట్ రంగ సంస్థలు తమ ఉద్యోగిణులకు సురక్షితమైన పని వాతావరణం కల్పించడం తప్పనిసరి అని తెలిపారు. 10 మంది లేదా అంతకంటే ఎక్కువ మంది ఉద్యోగులు ఉన్న ప్రతి సంస్థలో అంతర్గత ఫిర్యాదుల కమిటీ ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని వివరించారు. అలాగే మహిళల రక్షణ కోసం ప్రభుత్వం అందుబాటులో ఉంచిన టోల్ ఫ్రీ నంబర్లు 181, 100 గురించి




ఉద్యోగినులకు అవగాహన కల్పించారు. మహిళలు ఎలాంటి వేధింపులకు గురైనా నిర్భయంగా ఫిర్యాదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏసీడీపీఓ వెంకటమ్మ, ఐసీడీఎస్ సూపర్వైజర్ నాగమణి, మహిళా సాధికారత కేంద్రం ప్రతినిధి శ్రీదేవి, అంగన్‌వాడీ టీచర్ ధనలక్ష్మి, డీఈసీ ఉద్యోగులు పాల్గొన్నారు.

## స్వామి సన్నిధిలో పంచామృత అభిషేకం

**నార్కట్పల్లి ప్రభాతవార్త మే 07**



నల్గొండ జిల్లా నార్కట్పల్లి మండలం షాపల్లి గ్రామంలోని స్వయంభు శ్రీ శ్రీ కమలాద్రి లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో ప్రతి శుక్రవారం శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారికి మరియు గరుత్మంతునికి పంచామృత అభిషేకం నిర్వహించనున్నట్లు ఆలయ వర్గాలు తెలిపాయి. కార్యక్రమంలో భాగంగా నేడు స్వామివారి సన్నిధిలో లక్ష్మీనరసింహస్వామికి గరుత్మంతునికి పంచా మృత అభిషేకములు నిర్వహిస్తున్నట్లు ఆలయ ప్రధాన అర్చకులు కారంపూడి నరసింహచార్యులు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని అక్కినేపల్లి లక్ష్మయ్య, నాగమణి, దీపికా, శ్రీలత, పార్వతమ్మ కుటుంబ సభ్యులు నిర్వహించనున్నారని భక్తులు సమయానికి హాజరై అభిషేకంలో పాల్గొని స్వామి వారి ఆశీస్సులు పొందవచ్చని తెలిపారు. వివాహ, సంతాన, ఆర్థిక సమస్యలు తొలగిపోవుటకు ఉచితంగా గరుడ ప్రసాదం పంపిణీ చేయనున్నట్లు నిర్వాహకులు వెల్లడించారు. ఈ కార్యక్రమానికి భక్తులు పెద్ద ఎత్తున హాజరై స్వామి సేవలో పాల్గొనాలని ఆలయ ప్రధాన అర్చకులు కారంపూడి నరసింహాచార్యులు విజ్ఞప్తి చేశారు. మరిన్ని వివరాలకు 986672274 చరవాణి పై సంప్రదించాలని కోరారు.

## కట్టంగూర్ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు వేసవి శిక్షణ శిబిరం

**కట్టంగూర్, మే 7, ప్రభాతవార్త,**

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకం గా చేపట్టిన ప్రభుత్వ పాఠశాలల సమ్మర్ క్యాంప్ కార్యక్రమంలో భాగంగా కట్టంగూర్ మండల కేంద్రంలోని పీఎం శ్రీ జడ్.పి.హెచ్.ఎస్. పాఠశాలలో ప్రత్యేక వేసవి శిక్షణ శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు మండల విద్యాధికారి అంబటి అంజయ్య గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 11 నుండి 25వ తేదీ వరకు (15 రోజుల పాటు) ఈ శిబిరం కొనసాగుతుందని, ప్రతి రోజూ ఉదయం 8:00 గంటల నుండి మధ్యాహ్నం 12:00 గంటల వరకు తరగతులు నిర్వహించబడతాయని తెలిపారు. 5వ తరగతి పూర్తి చేసి, ప్రస్తుతం 6 నుండి 9వ తరగతులలో ప్రవేశించబోయే విద్యార్థులందరూ దీనికి అర్హులేనని తెలిపారు. విద్యార్థులలో కేవలం చదువే కాకుండా ఇతర సృజనాత్మక నైపుణ్యాలను పెంపొందించడమే లక్ష్యంగా ఈ క్యాంప్‌లో శిక్షణ ఇవ్వనున్నారని ఎంఈఓ తెలిపారు. శారీరక దృఢత్వం కోసం ప్రత్యేక ఆటలు.

**చిత్రలేఖనం, క్రాఫ్ట్స్, సృజనా త్మకతను**
**వెలికితీసే డ్రాయింగ్, పేపర్ క్రాఫ్ట్స్,**

సంగీతం, నృత్యం: విద్యార్థులకు ఉల్లాసాన్ని ఇచ్చే సాంస్క ృతిక అంశాలు, మానసిక ప్రశాంతత, ఆరోగ్య సూత్రాలపై అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. ఈ శిక్షణకు హాజరయ్యే విద్యార్థులకు ప్రభుత్వం తరపున ప్రతిరోజూ పౌష్టిక ఆహారం (స్నాక్స్) పంపిణీ చేయనున్నట్లు విద్యాధికారి వెల్లడించారు. వేసవి సెలవుల్లో విద్యార్థులు సమయాన్ని వృథా చేయకుండా, తమలోని ప్రతిభను మెరుగుపరుచుకోవడానికి ఇది ఒక గొప్ప వేదిక. మండలంలోని విద్యార్థులు, తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని, క్యాంప్‌ను విజయవంతం చేయాలని మండల విద్యాధికారి అంబటి అంజయ్య కోరారు.




## వల్లాల మోడల్ స్కూల్‌లో ఈనెల 11 నుంచి సమ్మర్ క్యాంప్

**శాలిగౌరారం, ప్రభాత వార్త. మే 7,**



తెలంగాణ ప్రభుత్వం ఆదేశాల మేరకు శాలిగౌరారం మండలంలోని వల్లాల మోడల్ స్కూల్‌లో ఈ నెల 11 నుంచి 25వ తేదీ వరకు సమ్మర్ క్యాంప్ నిర్వహించనున్నట్లు మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ కృష్ణ మోహన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమ్మర్ క్యాంప్‌లో విద్యార్థులకు డాన్స్, క్లాసికల్ డాన్స్, చెస్, క్విజ్, మ్యూజిక్, డ్రాయింగ్‌తో పాటు గణితంలో కూడా ప్రత్యేక శిక్షణ అందించనున్నట్లు పేర్కొన్నారు. క్యాంప్‌కు హాజరయ్యే విద్యార్థులకు బ్రేక్‌ఫాస్ట్ సదుపాయం కల్పించనున్నట్లు తెలిపారు. మండల పరిధిలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో 6 నుంచి 9వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులు ఈ సమ్మర్ క్యాంప్‌ను సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపాల్ కృష్ణ మోహన్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## హరీష్ రావుకు ఘన స్వాగతం



**నార్కట్పల్లి ప్రభాతవార్త మే 07**

నల్గొండ జిల్లా నార్కట్పల్లి మండలం లింగోటం గ్రామం సమీపంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగత కార్యక్రమాన్ని నిర్వహించారు. కోదాడకు వెళ్తున్న శాసనసభ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావుకు ఈ సందర్భంగా పూలమాలలు వేసి ఆత్మీయంగా స్వాగతం పలికారు హరీష్ అన్న సేవా సమితి రాష్ట్ర కోఆర్డినేటర్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు గుండాల మల్లేష్ గౌడ్, నగరికల్ నియోజకవర్గ అధ్యక్షుడు వంగాల శంకర్ గౌడ్, గ్రామ సర్పంచ్ పనస సరోజ వెంకటయ్య గౌడ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ స్వాగత కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు గంద మల్ల వెంకన్న గౌడ్, గంద మల నరసింహ, కొత్తపేట రఘుమాచారి, బైరెడ్డి నరేందర్ రెడ్డి, వార్డ్ మెంబర్లు గడ్డం నరేష్, కొనటి స్వామి, పనస శీను, బండారపు అజయ్ చంద్ర, తొట్ల రమేష్, కన్నబోయిన నరసయ్య, గంజిన రామకృష్ణ, తండా సైదులు, పంతంగి జానయ్య, ఓరుగంటి గణేష్, ఓరుగంటి అన్వేష్, ఉగేపల్లి ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు హరీష్ రావుకు తమ మద్దతును తెలియజేస్తూ, ఆయన నాయకత్వాన్ని కొనియాడారు.

## ఎస్సీ మోర్చా మండల అధ్యకుడిగా వేముల



**శాలిగౌరారం, ప్రభాతవార్త. మే 7,**

శాలిగౌరారం మండలంలోని పెర్కకొండారం గ్రామానికి చెందిన పెద్దగోని వేముల ఆంజనేయులు భారతీయ జనతా పార్టీ ఎస్సీ మోర్చా మండల అధ్యక్షుడిగా నియమితులయ్యారు. బీజేపీ జిల్లా అధ్యక్షురాలు చల్లా శ్రీలత రెడ్డి ఆదేశాల మేరకు మండల అధ్యక్షుడు తోట వినోద్ కుమార్ గురువారం వేముల ఆంజనేయులు చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా ఆంజనేయులు మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్రమోడీ నాయకత్వంలో ఇంటింటికీ సంక్షేమ పథకాలు చేరుతున్నాయన్నారు. 12ఏళ్లలో బీజేపీ చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరిస్తూ క్షేత్ర స్థాయి నుండి పార్టీని మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తానన్నారు. తన నియామకానికి సహకరించిన పార్టీ జిల్లా అధ్యక్షుడు చల్లా శ్రీలత రెడ్డి, నియోజకవర్గ ఇంచార్జ్ కడియం రామచంద్రయ్య, మండల అధ్యక్షుడు తోట వినోద్ కుమార్‌తో పాటు పార్టీ నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# ధాన్యం కొనుగోళ్లు అక్రమాలపై మాజీ ఎమ్మెల్యే ఆగ్రహం

**ధాన్యం**

**కొనుగోలు కేంద్రాల్లో పలు అక్రమాలు..**

**రైతుల నెత్తిన శఠగోపం..!చోద్యం చూస్తున్న జిల్లా మంత్రులు.. ఉన్నతాధికారులు..! ప్రభుత్వం రైతులపై నిర్లక్ష్యం వీడకుంటే కలెక్టరేట్ ముట్టడిస్తాం మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి**



ధాన్యం



కొనుగోళ్ల అక్రమాలపై మా జీ ఎమ్మెల్యే ఆగ్రహం ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో పలు అక్రమాలు.. రైతుల నెత్తిన శఠగోపం..!చోద్యం చూస్తున్న జిల్లా మంత్రులు.. ఉన్నతాధికారులు..! ప్రభుత్వం రైతులపై నిర్లక్ష్యం వీడకుంటే కలెక్టరేట్ ముట్టడిస్తాం మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి నల్గొండ రూరల్ మే 07, ప్రభాత వార్త: నల్గొండ నియోజకవర్గంలోని ఆర్జాల బావి, దండెంపల్లి, ఎస్ఎల్బిసి ధాన్యం కొనుగోలు కేంద్రాలను మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి సందర్శించారు.ఈ సందర్భంగా ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులతో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం రైతులు మాట్లాడుతూ..50 రోజులైనా సగం ధాన్యం సేకరణ జరగలేదని, బస్తాకు 42 కిలోల 700 గ్రాముల తూకం వేస్తున్నారని, బస్తాకు మూడు రూపాయల మామూళ్ల వసూలు చేస్తున్నారని, తూకం వేసిన వెంటనే ట్రక్ షీట్ కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు ఇవ్వడంలేదని, దిగుమతి దగ్గర మిల్లర్లు పేచి పెడుతున్నారని, ట్రక్ షీట్లు మార్పించమని వత్తిడి చేస్తున్నారని తీవ్రంగా రైతులు నష్టపోతున్న జిల్లా ఉన్నతాధికారులు పట్టించుకోవడంలేదని రైతులు మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డితో తమ గోడును వెళ్ళబోసుకున్నారు. ఈ సందర్భంగా కంచర్ల మాట్లాడుతూ... కెసిఆర్ ప్రభుత్వ హయాంలో రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం ఎంత వస్తే అంత కొనుగోలు చేశారని, కానీ నేడు కాంగ్రెస్ నాయకులు, మంత్రులు, అధికారులు, మిల్లర్లతో కుమ్మక్కై రైతులకు తీవ్ర నష్టం చేస్తున్నారని, తూకంలో మోసం తమకిష్టమైన వారికే ముందుగా కాంటా వేయడం లాంటి అక్రమాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. తక్షణమే జిల్లా అధికారులు బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రైతుల నుండి ధాన్యం వెంటనే ఎటువంటి కొర్రీలు లేకుండా సేకరించాలని లేకుంటే బిఆర్ఎస్ పార్టీ జిల్లా కలెక్టరేట్ ముట్టడిస్తామని హెచ్చరించారు. రైతులకు ఎటువంటి నష్టం జరిగిన తాము సహించబోమని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో దేప వెంకట్ రెడ్డి, బోనగిరి దేవేందర్, కందుల లక్ష్మయ్య, మారగోని గణేష్, పేరిక యాదయ్య, పేర్ల అశోక్, దొడ్డి రమేష్, దీప్లా నాయక్, రాజశేఖర్ తదితరులు ఉన్నారు

# పోలీస్ కస్టడీలో కొట్టలేదు దుష్ప్రచారం చేయవద్దు



## జిల్లా ఎస్పీ శరత్ చంద్రపవార్ వివరణ..

. నల్లగొండ ప్రతినిధి , ప్రభాతవార్త మే 07,

శాలిగౌరారం పిఎస్ పరిధిలో పోలీస్ కస్టడీలో ఎవరినీ కొట్టలేదని,దీనిపై దుష్ప్రచారాలు మానుకోవాలని నల్గొండ ఎస్పీ శరత్ చంద్రపవార్ స్పష్టం చేశారు. పోలీస్ కస్టడీలో కొట్టారని ప్రచారం జరుగుతుండటంతో ఎస్పీ శరత్ చంద్రపవార్ విచారణ చేసిన అనంతరం గురువారం మీడియా కు ఘటన పూర్వాపరాల వివరాలు వెల్లడించారు. శాలిగౌరారం మండలం చిత్తలూరు గ్రామంలో ఇటీవల రెండు కుటుంబాల మధ్య జరిగిన పంచాయితీలో పోలీసులు అదుపులోకి తీసుకున్నారే తప్ప ఎవరినీ శారీరకంగా హింసించలేదని దీనిపై సోషల్ మీడియాలో వస్తున్న కథనాలు అబద్ధమని ఎస్పీ వివరించారు. చిత్తలూరు గ్రామానికి చెందిన యనమల్ల శంకర్,గిరిగాని సురేష్ ల మధ్య గోడ నిర్మాణం లో వివాదం నెలకొన్నది.వీరిద్దరూ వేర్వేరుగా 100 కు డయల్ చేసి సమాచారం అందించారు.దీంతో కానిస్టేబుళ్ల శ్రీనివాస్,విక్రమ్ లు సురేష్ ఇంటికి వెళ్లి వివరాలు సేకరిస్తుండగా సురేష్,అతని కుటుంబ సభ్యులు మద్యం మత్తులో ఉండి పోలీసులపై దుర్భాషలాడుతూ గొడవకు దిగారు. సురేష్ తండ్రి వెంకన్న పోలీసుల చొక్కాలు పట్టుకోవడం,చేతిలోని కూరను పోలీసులపై విసరడం తో కారం పోలీసుల కళ్లలో పడింది.ఉద్దేశ పూర్వకంగానే దాడి చేస్తున్నారని భావించిన పోలీసులు అక్కడి నుండి తప్పించుకునే యత్నం చేస్తుండగానే పోలీసులపై రాళ్ల తో దాడి చేశారు. దీంతో కానిస్టేబుల్ శ్రీనివాస్ తలకు గాయం అయింది. అయినప్పటికీ పోలీసులను తరుముతూ దాడి చేసినట్లు తమ విచారణలో వెల్లడైనట్లు ఎస్పీ వివరించారు. సురక్షితంగా బయట పడ్డ పోలీసులు ఇచ్చిన ఫిర్యాదు తో పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసినట్లు ఎస్పీ తెలిపారు. దీంతో సురేష్,వెంకన్న లు అదుపులోకి తీసుకుని చట్టప్రకారం వారికి వైద్య పరీక్షలు జరిపి కోర్టులో హాజరు పరిచగా,రిమాండ్ కు తరలించినట్లు వివరించారు. ఈ క్రమంలో పోలీసులు సురేష్, వెంకన్నలను కొట్టడం, దూషించడం చెయ్యలేదని తెలిపారు. అపోహలు,అలజడులు కలిగేలా తప్పుడు ప్రచారాలు చెయ్యవద్దని ఎస్పీ శరత్ చంద్రపవార్ విజ్ఞప్తి చేశారు.

## చెరువుకు గండి.. గ్రామస్థుల ఆందోళన

పెద్దపల్లి రూరల్, ప్రభాతవార్త:

పెద్దపల్లి మండలంలోని పెద్దకల్వల శివారులో గల భోజన చెరువుకు గుర్తు తెలియని వ్యక్తులు గండి కొట్టడం కలకలం రేపింది. ఇటుక బట్టీల మట్టి తరలింపు కోసమే నీటిని బయటకు వదులుతున్నారని గ్రహించిన గ్రామస్థులు, రైతులు వెంటనే అడ్డుకున్నారు. సాగు నీటిని వృథా చేయడం వల్ల పంటలకు ఇబ్బంది కలుగుతుందని ఆవేదన వ్యక్తం చేస్తూ, ఈ దుశ్చర్యకు పాల్పడిన వారిపై అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు డిమాండ్ చేశారు

# మున్సిపల్ కార్యాలయంలో ఏసీబీ మెరుపు దాడులు

**ఏసీబీ డిఎస్పి జగదీష్ చందర్ ఆధ్వర్యంలో రాత్రి పొద్దు పోయే వరకు కొనసాగిన తనిఖీలు .. సెల్ ఫోన్ల స్వాధీనం విభాగాల వారీగా ఫైళ్ల తనిఖీలు**

**మిర్యాలగూడ, మే 7 ప్రభాతవార్త**





మిర్యాలగూడ మున్సిపల్ కార్యాలయంపై ఏసీబీ అధికారులు గురువారం ఉదయం మెరుపు దాడులకు దిగారు. ఉమ్మడి జిల్లా ఏసీబీ డిఎస్పి జగదీష్ చందర్ ఆధ్వర్యంలో కార్యాలయానికి చేరుకున్న సుమారు 15 మంది ఏసీబీ అధికారులు బృందాలుగా ఏర్పడి కార్యాలయంలోకి వెళ్లారు. ముందుగా సిబ్బంది సెల్ ఫోన్లు వారి వద్ద నున్న నగదును స్వాధీనం చేసుకున్నారు. అనంతరం మున్సిపల్ శాఖలో విభాగాల వారీగా విచారణ చేపట్టారు. ప్రదానంగా టౌన్ ప్లానింగ్, రెవెన్యూ, పన్నుల వసూళ్లు, శానిటేషన్, నీటి సరఫరా, పబ్లిక్ హెల్త్ ,అభివృద్ధి పనులు బిల్లుల చెల్లింపులు, కాంట్రాక్టు పనులకు సంబందించిన ఫైళ్లను ప్రత్యేకంగా తనిఖీలు చేసినట్లు సమాచారం. శానిటేషన్ విభాగంలో సిబ్బంది వారి వేతనాల చెల్లింపులు సహా పరికరాల కొనుగోలు బిల్లుల చెల్లింపులపై విచారణ జరిగినట్లు తెలిసింది. రాత్రి 11 గంటల వరకు తనిఖీలు చేసిన ఏసీబీ అధికారులు ఉద్యోగుల కేబిన్లలో ఉన్న కీలక ఫైళ్లను పరిశీలించారు. తనిఖీల గురించి ఏసీబీ డి ఎస్పీని సంప్రదించగా తనిఖీలు ఇంకా కొనసాగుతున్నాయని పూర్తి అయిన అనంతరం వివరాలు వెల్లడిస్తామని పేర్కొన్నారు. అకస్మాత్తుగా ఏసీబీ బృందం రావడంతో మున్సిపల్ కార్యాలయ ఉద్యోగ సిబ్బంది ఒక్కసారిగా ఆందోళనకు గురయ్యారు. ఈ దాడుల్లో ఏమి బయటపడిందన్న అంశంపై అధికారులు స్పష్టత ఇవ్వకపోయినా, పన్ను వసూళ్ల వాటి ద్వారా చేసిన ఖర్చు భవనాల అనుమతుల్లో అవకతవకలు గుర్తించేందుకే ప్రధానంగా తనిఖీలు జరిపినట్లు సమాచారం

# నల్గొండ వన్ టౌన్ పోలీసులు స్పెషల్ డ్రైవ్

**హెల్మెట్ లేకుండా బైక్ ఎక్కినోళ్లను ఒక్కొక్కరిని ఆపి స్టేషన్‌కి తీసుకెళ్లడంతో స్టేషన్ మొత్తం హౌస్ ఫుల్! హెల్మెట్ పోలీసుల కోసం కాదు .. మీకోసం మీ కుటుంబం రక్షణ కోసం ధరించండి..! వన్ టౌన్ సీఐ ఏమిరెడ్డి రాజశేఖర్ రెడ్డి పిలుపు**

**నల్గొండ టౌన్ మే 07, ప్రభాత వార్త:**

నల్గొండ వన్ టౌన్ పోలీసులు సిఐ రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. హెల్మెట్ లేకుండా వెళ్తున్న వాహనదారులను ఒక్కొక్కరిని స్టేషన్ కు పిలిపించి కౌన్సిలింగ్ ఇచ్చారు. జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఆదేశాలతో డిఎస్పి శివరామిరెడ్డి సూచనల మేరకు వన్ టౌన్ సీఐ ఏమిరెడ్డి రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ప్రత్యేక తనిఖీల్లో హెల్మెట్ లేని వాహనదారులపై ఈ చలాన్లు నమోదు చేశారు. అంతేకాదు పోయి హెల్మెట్ తెచ్చుకోండి వేసుకుని రండి అప్పుడే పంపిస్తామని అక్కడికక్కడే హెల్మెట్లు తెప్పించి ధరించిన తర్వాతే ప్రయాణానికి అనుమతించారు. హెల్మెట్ ఏస్కోకుండా ఎందుకు తిరుగుతుండ్రు అని అడిగితే ఇంటిదగ్గరే వెళ్లొస్తామని ఇప్పుడే షాపుకెళ్తున్నామని హెల్మెట్ వేసుకుంటే హెయిర్ స్టైల్ పోతుందని వెరైటీ సమాధానాలు చెప్పారు. కానీ పోలీసులు చలానా కట్టడం కాదు మీ ఇంట్లో వాళ్ల క్షేమంగా ఎదురుచూస్తున్నారన్న ఆలోచనతో హెల్మెట్ పెట్టుకోండని వాహనదారులకు అవగాహన కల్పించారు.సిఐ రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ.. హెల్మెట్ అనేది పోలీసులను చూసి పెట్టుకునేది కాదని ప్రాణం కాపాడుకోవడానికి పెట్టుకునేదని హితవు పలికారు. ఒక్క ప్రమాదం ఒక్క తలకు దెబ్బ ఒక్క కుటుంబాన్ని రోడ్డున పడేస్తుందని హెచ్చరించారు. అతివేగం, సెల్‌ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్, మద్యం తాగి వాహనం నడపడం వంటి వాటిపై కూడా పోలీసులు గట్టిగా అవగాహన కల్పించడం జరిగిందన్నారు.మీ కోసం ఎదురు చూసే కుటుంబం ఉందని సేఫ్‌గా వెళ్లి సేఫ్‌గా రావాలని హెల్మెట్ తప్పనిసరిగా పెట్టుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నల్గొండ వన్ టౌన్ ఎస్సై లు కె సతీష్, జె. సైదులు, బి. లచ్చి రెడ్డి, ఎన్ వెంకట నారాయణ, సిబ్బంది శ్రీనివాస రెడ్డి, శంకర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు



# స్నేహ సమ్మర్ హాలిడేస్ క్యాంపులను విజయవంతం చేయాలి

**అదనపు కలెక్టర్ భాస్కర్ రావు**

**యాదాద్రి భువనగిరి, బ్యూరో ప్రభాతవార్త**

:బాలికల భద్రత, పోషణ, సాధికారత, ఆరోగ్య పరిరక్షణ లక్ష్యాలతో నిర్వహిస్తున్న స్నేహ సమ్మర్ హాలిడేస్ క్యాంప్ కార్యక్రమాన్ని అన్ని శాఖల సమన్వయంతో విజయవంతంగా అమలు చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ (డీఆర్డీఏ) ఆధ్వర్యంలో నిర్వహించనున్న స్నేహ ,సమ్మర్ హాలిడేస్ క్యాంప్ కార్యక్రమం అమలుపై జిల్లా స్థాయి కన్వర్జెన్స్ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన అదనపు కలెక్టర్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల కిశోర బాలికల్లో అవగాహన పెంపొందిస్తూ, వారి వ్యక్తిత్వ వికాసానికి దోహదపడే విధంగా కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. తల్లిదండ్రులు పిల్లల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపించి మంచి నడవడికను అలవర్చాలని, తల్లిదండ్రులు క్రమశిక్షణతో ఉంటే పిల్లలు కూడా అదే మార్గంలో నడుస్తారని పేర్కొన్నారు. స్నేహ కార్యక్రమం విజయవంతానికి మహిళా శిశు సంక్షేమ శాఖ, వైద్య ఆరోగ్య శాఖ, విద్యాశాఖ, పోలీస్ శాఖ తదితర విభాగాలు పరస్పర సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి



నాగిరెడ్డి మాట్లాడుతూ సమ్మర్ హాలిడేస్ క్యాంపుల ద్వారా కిశోర బాలికలకు ఆరోగ్య పరిరక్షణ, పరిశుభ్రత, పోషకాహారం, బాల్య వివాహాల నివారణ, వ్యక్తిత్వ వికాసం, జీవన నైపుణ్యాలు, నాయకత్వ లక్షణాలపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. అలాగే క్రీడలు, సాంస్క ృతిక కార్యక్రమాలు, యోగా, కళా నైపుణ్యాల అభివృద్ధికి సంబంధించిన శిక్షణలు కూడా అందించనున్నట్లు పేర్కొన్నారు. ఈ సమావేశంలో జడ్పీ సీఈవో శోభారాణి, వైద్య ఆరోగ్యశాఖ అధికారి మనోహర్, జిల్లా సంక్షేమ అధికారి నరసింహారావు, జిల్లా విద్యాశాఖ అధికారి సత్యనారాయణ, యువజన క్రీడల అధికారి ధనాంజనేయులు, జిల్లా సమాఖ్య ప్రధాన కార్యదర్శి పల్లవి, కోశాధికారి అలివేలు, అన్ని మండలాల ఏపీఎంలు, అంగన్వాడీ టీచర్లు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు

# ధాన్యం కొనుగోలు చేయకుండా రైతులను దగా చేస్తున్న కాంగ్రెస్

**ధాన్యం బస్తాలతో రోడ్డెక్కి ధర్నా చేసిన రైతన్నలు మద్దతు తెలిపిన బిఆర్ఎస్, బిజెపి**

**భువనగిరి రూరల్ మే 7 ప్రభాతవార్త**



భువనగిరి మండలం తుక్కాపురం గ్రామ రైతులు పట్టణ కేంద్రంలో ని నల్లగొండ రోడ్డులో తుక్కాపురం చౌరస్తా వద్ద గురువారం రైతులు వడ్ల బస్తాలతో రోడ్డుపై బైఠాయించి పెద్ద ఎత్తున మహాధర్నా నిర్వహించారు. ధర్నాకు బిఆర్ఎస్, బిజెపి ధర్నాలో పాల్గొని రైతులకు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా తుక్కాపూర్ సర్పంచ్, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు జనగాం పాండు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మొండి వైఖరిని వీడి రైతులు పండించిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. స్థానిక శాసనసభ్యులు రైతుల సమస్యలు పట్టించుకోకుండా రైస్ మిల్లర్లతో కుమ్మక్కై రైతులను మోసం చేస్తూన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. లారీల కొరత అంటూ ధాన్యం బస్తాలు ఎత్తకపోవడం, నెత్తిన ధాన్యం బస్తాలను మిల్లర్లు క్వింటలుకు తేమ,తాలు పేరుతో 3, 4 కిలోలు కటింగ్ చేస్తూ రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. ప్రజా పాలన



అంటూ తప్పుడు హామీలు ఇచ్చి గద్దెనెక్కిన కాంగ్రెస్ అన్ని వర్గాల ప్రజలను మోసం చేస్తున్నారని, రైతులు పండించిన ధాన్యం కొనుగోలు కేంద్రాలలో పోసి నెల రోజులు గడుస్తున్నా కొనుగోలు చేయకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆటు అధికారులు, ఇటు నాయకులు పట్టించుకోకపోవడంతో రైతులు రోడ్డెక్కే పరిస్థితి వచ్చిందని అన్నారు. రోడ్డుపై వాహనాలు భారీగా నిలిచిపోవడంతో పోలీసులు సర్ది చెప్పి ధర్నా విరమింప చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నోముల మహేందర్ రెడ్డి, పుట్ట వీరేష్ యాదవ్, మాజీ ఎంపిటిసి రాసాల మల్లేష్ యాదవ్, నల్లమస సత్యనారాయణ గౌడ్, గ్రామ ఉప సర్పంచ్ రాసాల లింగస్వామి యాదవ్, వార్డ్ మెంబర్స్, ఎల్లంకొండ రాజశేఖర్ రెడ్డి, వల్లపు సతీష్ యాదవ్ రత్నాపురం శ్రీకాంత్, ముంత కృష్ణవేణి, దోమటి దేవేందర్, జనగాం యాదగిరి, రాసాల శేఖర్ యాదవ్, బిజెపి నాయకులు ఎల్లంకొండ సుధాకర్ రెడ్డి, ౹కరం రాజమోహన్, రైతులు పడమటి జైపాల్ రెడ్డి, జక్కిడి రాజశేఖర్ రెడ్డి, ఎదునూరి వెంకయ్య, చంద్రపాల్, కాసాని వెంకటేష్, జిల్లా శ్రీశైలం యాదవ్, ముంత సతీష్ యాదవ్, మర్రి నర్సింహా రెడ్డి, నరేందర్ రెడ్డి, మల్లారెడ్డి, రమేష్, శివశంకర్, నోముల లలిత, మాకొలు పద్మ, గజ్జి నాగమ్మ సుజాత తదితరులు పాల్గొన్నారు

# అర్హులైన పేదలందరికి ఇందిరమ్మ ఇండ్లు

**బీబీనగర్, మే 7 ప్రభాతవార్త:**

ఇండ్లు లేని ప్రతి నిరుపేదకు ఇల్లు కట్టించి ఇవ్వడమే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యమని, అర్హులైన పేదలందరికీ దశలవారీగా భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సహకారంతో ఇండ్ల నిర్మాణం చేపట్టనున్నట్లు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి, పొట్టోల్ల శ్యామ్ గౌడ్, పిఎసిఎస్ చైర్మన్ మెట్టు శ్రీనివాస్ రెడ్డిలు అన్నారు. మండలంలోని మక్త అనంతరం గ్రామానికి చెందిన కనకబోయిన అశ్విని నరసింహ్మా దంపతులు నిర్మించుకున్న ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశానికి గురువారం ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. నూతన గృహంలో ప్రత్యేక పూజలు నిర్వహించి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపి నూతన వస్త్రాలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇల్లు లేని నిరుపేదల సొంతింటి కలను నిజం చేసే దిశగా ప్రభుత్వం కట్టుబడి పని చేస్తుందని తెలిపారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని పేర్కొన్నారు. ప్రభుత్వం పేద ప్రజలకు గృహస్వాన్ని నెరవేర్చే లక్ష్యంతో చేపట్టిన ఇందిరమ్మ ఇల్లు పథకం ద్వారా అనేక కుటుంబాలు సొంతింటి సంతోషాన్ని పొందుతున్నాయని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో



ధర్నా బోయిన కిలేందర్, ఉప సర్పంచ్ గ్యార మనీషా వెంకటేష్, పంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్, బొమ్మలరామారం మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు యాంజాల కలమ్మ, వార్డు సభ్యులు భూత్కూరి కలమ్మ సత్తయ్య, ధర్నా పోయిన శ్రీధర్, ధర్నా బోయిన మోహన్ కుమార్, మారబోయిన వర్మ, డి.కిరణ్, గ్రామ శాఖ అధ్యక్షులు డి. జంగయ్య, ఆలయ కమిటీ చైర్మన్ బింగి ఐలయ్య యాదవ్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు డి. జంగయ్య, జీ. వెంకటేష్, బి. వెంకటేష్ గౌడ్, బస్వ రెడ్డి తదితరులు పాల్గొన్నారు




# ధాన్యం కొనుగోలు కేంద్రాలలోకనీస వసతులు ఏర్పాటు చేయాలి

**కొనుగోళ్ళను వేగవంతం చేసి మిల్లులకు తరలించాలి**

**సీపీఎం కేంద్ర కమిటీ సభ్యులు ఎస్. వీరయ్య**

**భువనగిరి రూరల్ మే 7 ప్రభాతవార్త**



రైతుల నుండి తేమ, తాలు, తరుగు పేరుతో క్వింటాలుకు రెండున్నర నుండి నాలుగున్నర కిలోల వరకు కట్ చేస్తూ మిల్లర్లు చేస్తున్న దోపిడీని ప్రభుత్వం అరికట్టాలని సీపీఎం కేంద్ర కమిటీ సభ్యులు ఎస్. వీరయ్య డిమాండ్ చేశారు. గురువారం భువనగిరి మండలం అనాజిపురం గ్రామంలోని ఐకెపి సెంటర్ ను సీపీఎం నాయకులతో కలిసి సందర్శించారు. రైతులతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్న అనంతరం మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఒక్క గింజ కూడా వదలకుండా కొనుగోలు చేస్తామని ఊకదంపుడు ముచ్చట్లు చెప్తున్నారని అన్నారు. రైతులు అనేక రకాలుగా ఇబ్బందులు పడుతుంటే ఒక్క మంత్రి కూడా కేంద్రాలను ఎందుకు సందర్శించలేదని ప్రశ్నించారు. కొనుగోలు కేంద్రాలలో కనీస వసతులు కల్పించడంలో అధికారులు విఫలమయ్యారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వము రైతులకు భరోసా కల్పించి కొనుగోలు వేగవంతం చేయాలని డిమాండ్ చేశారు. ప్రకృతి వైపరీత్యాల వల్ల రైతు నష్టపోకుండా చూడాలని, రైతులకు అన్ని సౌకర్యాలు కల్పించే విధంగా ప్రభుత్వం బాధ్యత తీసుకోవాలని సూచించారు. రైతులు ఐకేపీ, మార్కెట్ కేంద్రాలలో ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించకపోతే పెద్ద ఎత్తున పోరాటాలు చవిచూడవలసి వస్తుందని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మా, మండల కార్యదర్శి పల్లెర్ల అంజయ్య, మండల కార్యదర్శివర్గ సభ్యులు ఏదునూరి మల్లేశం, నాయకులు గునుగుంట్ల శ్రీనివాస్, గ్రామ సర్పంచ్ రాయపురం సురేష్, మండల నాయకులు పాండాల మైసయ్య, జిట్ట అంజిరెడ్డి, శాఖ కార్యదర్శి కొడాలి కృష్ణ, నాయకులు పిట్టల వెంకటేష్, యండి. రఫీక్, గంగదారి భాను, రైతులు పన్నాల నరెందర్ రెడ్డి, బొల్లెపల్లి రామచంద్రం, గోగు పోషయ్య, బోయపల్లి దామోదర్ రెడ్డి, పిట్టల చంద్రయ్య, గడుసు నరేష్, శ్రీరాం చంద్రకళ, గోగు మంగమ్మ, బొల్లెపల్లి మంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

# యాదయ్య కుటుంబానికి టాక్టర్ యూనియన్ ఆర్ధిక సహాయం

**మోత్కూరు, మే 07 (ప్రభాత వార్త)**

:మోత్కూరు మున్సిపాలిటీ కేంద్రానికి చెందిన ట్రాక్టర్ యూనియన్ నాయకుడు పల్లపు యాదయ్య గురువారం అకాల మరణం చెందడంతో ఆయన కుటుంబ సభ్యులకు శ్రీ రామలింగేశ్వర స్వామి టాక్టర్ యూనియన్ ఆధ్వర్యంలో రూ.10 వేల ఆర్థిక సహాయం అందజేశారు. కుటుంబం ఎదుర్కొంటున్న క్లిష్ట పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని యూనియన్ సభ్యులు మానవతా దృక్పథంతో ఈ సహాయాన్ని అందించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా యూనియన్ అధ్యక్షులు పురుగుల మల్లయ్య, ఉపాధ్యక్షులు నల్ల ప్రభాకర్ బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో నాయకులు మెంట యాదగిరి, కొప్పుల రవీందర్ రెడ్డి, గొలుసుల సమ్మయ్య, నల్ల నాగయ్య, మేడి నరసింహ, ఏలగిరి పంగ రమేష్, గొలుసుల సోమయ్య తదితరులు పాల్గొన్నారు.



## ఉపాధి కూలీలకు పనులు కల్పించాలి

**మిర్యాలగూడ, మే 7. ప్రభాతవార్త**

ప్రస్తుత యాసంగి సీజన్ లో వ్యవసాయ పనులు ముగిసినందున గ్రామాలలో కూలీలు మిరపకాయ కూళ్లకు తదితర ఇతర పనులు వేరే ప్రాంతాలకు వలసలు వెళ్లకుండా జాబ్ కార్డు కలిగి పని అడిగిన ప్రతి కూలికి ఉపాధి హామీ పనులు కల్పించాలని ఎంపీడీవో ఎం. శేషగిరి శర్మ అన్నారు. మండలంలోని ఊ ట్లపల్లి గ్రామంలో గురువారం ఉపాధి హామీ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం ఎండల తీవ్రత అధికంగా ఉన్నందున ఉపాధి పనులు జరిగే ప్రదేశాలలో నీడ కల్పించడంతోపాటు, మంచినీరు, ఓఆర్ఎస్ పాకెట్లను, ప్రథమ చికిత్స చర్యలను చేపట్టే విధంగా అవసరమైన ఏర్పాట్లు చేయాలని, కూలీలకు కొలతల ప్రకారం పనులు చేయించి గరిష్ట వేతనం పడేలా చూడటంతో పాటు వాటిని సకాలంలో అందించేలా చూడాలన్నారు. పనులు జరిగే ప్రదేశాలను ఉపాధి హామీ సిబ్బంది క్షేత్రస్థాయిలో పరిశీలించి కూలీలకు పనులపై అవగాహన కల్పించాలన్నారు. మండలంలో అన్ని గ్రామాలలో ఉపాధి హామీ



పనులను ముమ్మరం చేసి లేబర్ రిపోర్టును పెంచాలన్నారు. పనుల పారదర్శక నిర్వహణలో సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, సిబ్బంది పనుల నిర్వహణలో నిక్ష్యం వహిస్తే ఉపేక్షించేది లేదన్నారు. అనంతరం గ్రామంలో గ్రామ సమాఖ్య భవనాన్ని, జిల్లా పరిషత్ పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణాలను, వన నర్సరీని పరిశీలించి నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కొనకంచి చంద్రశేఖర్, ఉప సర్పంచ్ మాతంగి రవి, పంచాయతీ కార్యదర్శి రమేష్, క్షేత్ర సహాయకులు ఆంజనేయులు తదితరులున్నారు.

## హైడ్రా తో మంచి ఫలితాలు వస్తున్నాయి

**కమిషనర్ రంగనాథ్.**

**మిర్యాలగూడ, మే 7. ప్రభాతవార్త:.**



ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం, ఆక్రమాలకు గురికాకుండా అనధికారిక నిర్మాణాలను తొలగించేందుకు దేశంలోనే మొదటిసారి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న హైడ్రా పాలసీ తో మంచి ఫలితాలు వస్తున్నాయని హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ అన్నారు. గురువారం మిర్యాలగూడ పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర రాజధాని హైదరాబాదులో 10 లక్షల కోట్ల విలువ చేస్తే భూములు అన్యాక్రాంతం అయితే చెరువులు, పార్కులు,ప్రభుత్వ భూముల తో 2000 ఎకరాల భూములను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. తమకు ఇప్పటివరకు 30 వేల ఫిర్యాదులు అందాయని వాటిపై విచారణ జరిపి ఇటీవల కోర్టు ఇచ్చిన ఆదేశాల మేరకు చట్ట ప్రకారమే వ్యవహరించి హై డ్రా ను పకడ్బందీగా అమలు చేస్తామన్నారు. ఇటీవల కాలంలో అమీన్పూర్ లో కూడా ముఖీం సంధ్య, శ్రీధర్ రావు, మల్లారెడ్డి కి సంబంధించిన భూములను సైతం స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. జిల్లాలో సైతం హైడ్రా అమలు చేయాలని పలు ఫిర్యాదులు వస్తున్నాయని ప్రభుత్వం నిర్ణయం మేరకు చర్యలు చేపడతామన్నారు. ఎంఐఎం, కాంగ్రెస్, ప్రతిపక్ష పార్టీలకు చెందిన నాయకులకు సంబంధించిన అక్రమ కట్టడాలను సైతం కూల్చివేశామని, ఇప్పటివరకు హైదరాబాదులో 25 చెరువులు స్వాధీనం చేసుకుని మరో 100 చెరువుల స్వాధీనానికి ప్రణాళికలు రూపొందించినట్లు తెలిపారు. దీంతో పర్యావరణ పరిరక్షణతో పాటు ప్రజలకు కావాల్సిన మౌలిక సదుపాయాలు, వాకింగ్ ట్రాక్, ఫిజికల్ యాక్టివిటీస్ పార్కులు ఎంతో ఉపయోగపడతాయని ఇవన్నీ రెండేళ్లలో పూర్తి చేస్తామన్నారు.

## జాతీయ రహదారిని మళ్లించి ట్రాఫిక్ సమస్యలు పరిష్కరించండి

**మిర్యాలగూడ, మే 7. ప్రభాతవార్త:.**

వ్యాపార,వాణిజ్య, పారిశ్రామికంగా దినదిన అభివృద్ధి చెందుతున్న నియోజకవర్గ ప్రధాన కేంద్రమైన మిర్యాలగూడ పట్టణం నుండి వెళ్తున్న కోదాడ జడ్చర్ల165 జాతీయ రహదారిని మళ్లించి ట్రాఫిక్ సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని స్థానిక మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ ఆర్ )అన్నారు. గురువారం స్థానికంగా ఆయన ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేస్తూ గత ప్రభుత్వ హయాంలో రోడ్డు విస్తరణ నేపథ్యంలో మిర్యాలగూడ పట్టణం నుండి వెళ్లే రహదారిని జాతీయ రహదారిగా ప్రకటించినప్పుడు ప్రతిపాదిత 100 ఫీట్ల విస్తరణకు బదులు కేవలం 84 ఫీట్ల కు పరిమితం చేసి రోడ్డు విస్తరణ పనులు చేపట్టారని దీంతో ప్రస్తుతం ప్రధానంగా ట్రాఫిక్ సమస్య ఉత్పన్నమవుతుందన్నారు. పట్టణానికి వివిధ పనులు నిమిత్తం సుమారు రోజుకు 50 వేల మంది ప్రజలు రాకపోకలు సాగిస్తుంటారని దీంతో స్థానిక రద్దీకి తోడు జాతీయ రహదారి ఉండటంతో భారీ వాహనాలు సైతం పట్టణంలో నుండే వెళ్లడం వల్ల ట్రాఫిక్ సమస్య ఏర్పడి ప్రజలు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. దీనికి తోడు నివాస ప్రాంతాలు వ్యాపార సముదాయాల మధ్య నుండి జాతీయ రహదారి





వెళ్ళటం వల్ల ప్రమాదాల ముప్పుకొచ్చి ఉందని రహదారి వెడల్పు తక్కువగా ఉండటం వల్ల జనాభా గలది ఎక్కువగా ఉండటంతో తరచూ ట్రాఫిక్ జామ్ సమస్య ఏర్పడి ట్రాఫిక్ నియంత్రణ అధికారులకు సవాల్ గా మారిందన్నారు. దీనిపై సంబంధిత మంత్రి సానుకూలంగా స్పందించి పట్టణ ప్రజల భద్రతా సౌకర్యం దృష్టిలో ఉంచుకొని జాతీయ రహదారిని పట్టణం బయట నుండి మళ్లించేలా చర్యలు చేపట్టాలన్నారు. ప్రస్తుత పట్టణ రహదారిని స్థానిక అవసరాలకు మాత్రమే పరిమితం చేస్తూ అవసరమైన చర్యలు చేపట్టాల న్నారు.

## బాధ్యతలు స్వీకరించిన సంజీవరెడ్డి

**మిర్యాలగూడ,మే 7 ప్రభాతవార్త**

హైకోర్టు ఉత్తర్వుల ప్రకారం మిర్యాలగూడ మండలం తడకమళ్ళ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ గా పాదూరు సంజీవరెడ్డి తోపాటు పాలకవర్గం వైస్ చైర్మన్ వీరేపల్లి వెంకటేశ్వర్లు, డైరెక్టర్లు గురువారం బాధ్యతలు స్వీకరించారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పాలకవర్గాలు గత రెండు నెలల క్రితం రద్దుకాగా పాలకవర్గాలు దీనిపై కోర్టును ఆశ్రయించారు. హైకోర్టు పాత కార్యవర్గాలను యధావిధిగా కొనసాగించాలని ఆదేశించింది. కోర్టు ఆదేశాల మేరకు తడకమళ్ళ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ గా సంజీవరెడ్డి తిరిగి పదవి బాధ్యతలను చేపట్టారు. ఆయనతోపాటు వైస్ చైర్మన్ వెంకటేశ్వర్లు, డైరెక్టర్లు



జిల్లా నాగయ్య, బొమ్మకంటి సత్యం, వొలిశెట్టి భాస్కర్, గుండు కోటయ్య, కొండెబోయిన శ్రీనివాస్, మన్నెం కొండల్ రెడ్డి, వస్కుల సూర్యం, మచ్చ సీతారాములమ్మ, పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో సీఈఓ నర్సయ్య, సిబ్బంది ఎస్కే రోహిత్, సిహెచ్ మల్సూర్ తదితరులు పాల్గొన్నారు

## గ్రామపంచాయతీ సిబ్బందికి నూతన దుస్తులు పంపిణీ

**సంస్థాన్ నారాయణపురం, మే 7ప్రభాతవార్త**

నారాయణపురం మండల కేంద్రంలో గ్రామపంచాయతీ సిబ్బందికి నూతన దుస్తులు( యూనిఫామ్ ) లను సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగుస్వామి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పల్లె మల్లారెడ్డి, వార్డు సభ్యులు, బల్గూరి శివ, పందుల యాదగిరి గౌడ్, సింగం బిక్షపతి, సురపెల్లి వెంకటేష్, కట్ల వనజ భాస్కరాచారి, చిలువేరు రమాదేవి శంకర్, పట్నం బాలకృష్ణ గౌడ్, సభావత్ రఘునాయక్, నీళ్ల అనిత శంకర్, చింతల శైలజ సత్యనారాయణ, సింగపంగా ప్రశాంతి రమేష్, మందుగుల బాలకృష్ణ, మహమ్మద్ హలీమా యూసఫ్ ఖాన్, పంచాయతీ కార్యదర్శి నవీన్ కుమార్, కరోబార్ పున్నం యాదగిరి, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు




## ఆదర్శ పాఠశాలలో వేసవి శిబిరం

**ప్రిన్సిపాల్ రంజిత**

**మిర్యాలగూడ, మే 7 ప్రభాతవార్త**

మిర్యాలగూడ మండల పరిధిలోని తుంగపహాడ్ ఆదర్శ పాఠశాలలో ఈ నెల 11 నుంచి 25 వరకు వేసవి శిభిరం ఏర్పాటు చేసినట్లు ప్రిన్సిపల్ ఎల్. రంజిత గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. 6 నుండి 9వ తరగతి చదివే విద్యార్థులకు వేసవి శిక్షణలు నిర్వహిస్తున్నామని, శిక్షణలో బాగంగా విద్యార్థులకు సంగీతం, క్రీడలు, డ్రాయింగ్ , నృత్య కృత్యాలను నేర్పుతున్నట్లు పేర్కొన్నారు. ఆసక్తి ఉన్న విద్యార్థులతో పాటు ఇతర పాఠశాలల విద్యార్థులు కూడా శిబిరంలో చేరవచ్చని ప్రిన్సిపాల్ కోరారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## ఏస్సీ కార్పొరేషన్ రుణాలకు లబ్ధిదారులు ఎంపిక

**మాడుగులపల్లి, ఏప్రిల్ 07 ప్రభాతవార్త**



2025,,26 ఆర్థిక సంవత్సరాని కి గాను, మండలంలోని 28 గ్రామ పంచాయతీ లలో మొత్తం 167 మంది ఎలక్ట్రికల్ టూ వీలర్ వెహికల్, త్రీ వీలర్ ఆటో, సోలార్ పంపు సెట్లు, రెండు పాడి గేదెలకు,ఆన్లైన్ లో దరఖాస్తూ చేసుకున్న వారికి మే 08 న,10:30 గంటలకు బ్యాంకర్ల సమక్షంలో ఇంటర్వ్యూ ల ద్వారా, ఎంపిక చేయనున్నట్లు సంబంధిత జిరాక్స్ పత్రాలతో,మండలపరిషత్ కార్యాలయం వద్ద హాజరుకా వాలని,ఎంపిడిఓ వంశీదర్ ఒక ప్రకటనలో తెలిపారు.

## రైతు వారోత్సవాలలో భాగంగా పాడి రైతులలో సమావేశం

**మాడుగులపల్లి, మే 07 ప్రభాత వార్త**



ప్రజా పాలన, ప్రగతి ప్రణాళిక లో,వారం రోజుల రైతు వారోత్స వాల లో భాగంగా,మే 08 న శుక్రవారం మండలం లోని,పాడి పరిశ్రమ,పశు అభివ ృద్ధి,దూడల ప్రదర్శన, వేసవిలో పశువుల పట్ల తీసుకోవాల్సి న జాగ్రత్త లపై, మత్స్య శాఖ ఆధ్వర్యంలో చెరువులలో, కలుపు మొక్కల నివారణకు, నీటి పారుదల శాఖ ఆధ్వర్యంలో,సమర్థ వంతమైన నటి విడుదల కొరకు కంప చెట్ల తొలగింపు వంటి అంశాలపై అధికారులు, రైతులతో సమావేశం నిర్వహించనున్నందున రైతులు, పశు పోషకులు, మత్స్య కారులు అధిక సంఖ్యలో పాల్గొనాలని, మండల పశు వైద్యాధికారి డాక్టర్ వినయ్ కుమార్ కోరారు

## మిర్యాలగూడ ఆర్డీవోగా రమణా రెడ్డి

**మిర్యాలగూడ, మే 7 ప్రభాతవార్త**




మిర్యాలగూడ ఆర్డీవో గా ఎస్. రమణారెడ్డి గురువారం బాధ్యతలు స్వీకరించారు. దేవరకొండ ఆర్డివో గా పని చేస్తున్న రమణా రెడ్డి ని మిర్యాలగూడ ఆర్థివోగా బదిలీ చేయగా ఆయన బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా మిర్యాలగూడ తాసిల్దార్ శ్రీనివాస్ మర్యాదపూర్వకంగా పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సన్మానించారు కార్యాలయం సిబ్బంది ఆయనకు మొక్కను అందజేసి స్వాగతం పలికారు. కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దారులు చాంద్ పాషా, ప్రవీణ్ కుమార్, ఆర్ ఐ లు ఠాకూర్ రామకృష్ణ, కృష్ణయ్య, ఆర్డీవో కార్యాలయ జూనియర్ అసిస్టెంట్ జమాల్, జిపిఓలు శ్రీనివాస్, రూప్ రావు,సైదులు, తదితరులు పాల్గొన్నారు.

# నేడు ధ్వజస్తంభ విగ్రహాల ప్రతిష్ట కార్యక్రమం

. రాజాపేట, మే 7 ప్రభాతవార్త

రాజపేట మండల కేంద్రంలోని శ్రీ అభయాంజనేయ స్వామి వారి దేవాలయంలో గురువారం విశేష పూజా కార్యక్రమాలు. శ్రీ అభయాంజనేయ స్వామి ధ్వజస్తంభ సూర్యనారాయణ మూర్తి సంతాన నాగేంద్ర స్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవాల్లో భాగంగా ఉదయం నుంచి రాత్రి వరకు కార్యక్రమాలు నిర్వహించారు. అభయాంజనేయ స్వామి దేవాలయం కమిటీ సభ్యులు భక్తులు పెరికకుల సంఘం ఆధ్వర్యంలో వైదిక కార్యక్రమాలు చలివేదుల రాజేశ్వర శర్మ జోషి మల్లకార్జున శర్మ బృందం నిర్వహించారు. గురువందనం,



అభయాంజనేయ స్వామికి ఆకు పూజ, దేవతా పూజలు, ప్రతిష్టా హోమాలు, మధ్యాహ్నం దాన్యాధివాసం సాయంత్రం ఫల పుష్పాదివాసం, శయ్యాధివాసం, నీరాజనం మంత్రపుష్పం తీర్థప్రసాద వితరణ కార్యక్రమాలు జరిగాయి. చివరి రోజు శుక్రవారం జరిగే కార్యక్రమాలను ఆలయ అర్చకులు చలివేదుల రాజేశ్వర్ శర్మ వివరించారు. యంత్ర సహిత ధ్వజస్తంభ ప్రతిష్ట విగ్రహాల ప్రతిష్ట పూర్ణాహుతి అన్న ప్రసాద వితరణ కార్యక్రమాలు ఉత్స వ సమాప్తి కార్యక్రమాలు జరగనున్నట్లు వివరించారు. భక్తుల అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. పూజా కార్యక్రమంలో అధ్యక్షులు బేడిద నర్సింలు, మాజీ అధ్యక్షులు సోమసాని రాజమల్లయ్య, జిల్లా పెరిక సంఘం అధ్యక్షులు మేడిశెట్టి సత్యనారాయణ దంపతులు పాల్గొన్నారు. పూజా కార్యక్రమాల్లో భక్తులు, పెరికకుల సంఘం సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమం సందర్భంగా ఆలయాన్ని అందంగా అలంకరించారు.

# రైతు భరోసా ఇవ్వమంటే బిక్ష వేస్తున్నారు: సునిత

రాజాపేట,, మే 7 ప్రభాతవార్త

ఇటీవల కురిసిన ఈదురు గాలుల భారీ వడగండ్ల వర్షం కారణంగా రాజపేట మండలంలోని ఐదు గ్రామాలలో 100 ఎకరాల్లో మామిడి తోట ధ్వంసమై సుమారు కోటి రూపాయల నష్టం వాటిల్లిందని ప్రభుత్వం స్పందించి పరిహారం వెంటనే చెల్లించాలని మాజీ ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్రెడ్డి కోరారు. ధాన్యం కొనుగోలు విషయం నత్త నడకలో ఉందని ఆమె ఆరోపించారు. గురువారం రాజపేట మండలంలోని కుర్రారం గ్రామంలోని రైతు పెంటపర్తి రాజిరెడ్డి మామిడి తోటను, కుర్రారం గ్రామంలోని ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆమె పరిశీలించారు. రైతులకు వెంటనే నష్టపరిహారం అందించి ఆదుకోవాలని కోరారు. రాజపేట మండలంలో సింగారం, జాల, బూరుగుపల్లి, కుర్రారం, బొందుగుల నర్సాపూర్ తదితర గ్రామాలలో 100 ఎకరాలలో మామిడి తోటల నష్టం జరిగినట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 300 రైతులు మృతి చెందినట్లు తెలిపారు. రైతులు కల్లా లలో గుండెపోటుతో చనిపోతున్నారన్నారు. కెసిఆర్ హయాంలో మూడు పంటలకు రైతుబంధు ఇవ్వాలని డిమాండ్ చేసిన రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత మూడు పంటలకు రైతుబంధు ఎగ్గొట్టినట్టు తెలిపారు. మోసపూరిత మాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ చేతలలో విఫలమైందన్నారు. ఇప్పటివరకు 300 మంది రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం పొట్టన పెట్టుకుందని ఆరోపించారు. జిల్లాలో 350 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటుచేసి ప్రణాళిక లేకుండా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. గత పంట దిగుబడి 3.5 లక్షల టన్నుల ధాన్యం ఉండగా ఈసారి అధికారులు ముందస్తుగానే 3.8



లక్షల టన్నుల ధాన్యం సేకరించాల్సి వస్తుందని చెప్పినప్పటికీ అందుకు అనుగుణంగా రివ్యూ సమావేశాలు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ లేకపోవడం అవసరమైనన్ని ఏర్పాట్లు చేయకపోవడం రైతులపై ఉన్న కపట ప్రేమను బహిర్గతం చేస్తుందన్నారు. ఇప్పటివరకు కేవలం 15 మాత్రమే ధాన్యం కొనుగోలు చేశారని పరిస్థితి ఇలాగే నిర్లక్ష్యంగా కొనసాగితే మరో 85 ధాన్యం కొనుగోలు చేసేందుకు మూడు నెలల సమయం కూడా పట్టవచ్చునని విమర్శించారు. రైతు భరోసా ఇవ్వకుండా కేవలం బిక్షం చేసినట్టుగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం వ్యవహరిస్తుందని రైతు బీమా పోసే లేదన్నారు. చెరువుల కోసం రైతులు అనేక తిప్పలు పడ్డ విషయం ఆమె గుర్తు చేశారు. గత కేసీఆర్ ప్రభుత్వంలో రైతే రాజుగా అన్ని వసతులు చేయగా ప్రస్తుత రేవంత్ రెడ్డి ప్రభుత్వం రైతును నిర్లక్ష్యం చేస్తున్నారని విమర్శించారు. ఆలేరు ఎమ్మెల్యే నేల విడిచి సాము చేస్తూ పగటి కలలు కంటూ అభివృద్ధి పనులపై దృష్టి సారించకుండా రైతుల సమస్యలు పట్టించుకోకుండా వ్యవహరిస్తున్నట్లు ఆరోపించారు. రైతు క్షేమం కోరిన కేసీఆర్ ప్రభుత్వం : కెసిఆర్ ప్రభుత్వం రైతు క్షేమం కోరుతూ అనేక పథకాలను అమలు చేసి నిధులను విడిచి విడుదల చేసినట్లు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్రెడ్డి తెలిపారు. రైతుబంధు కోసం వేట 73 వేల కోట్ల రూపాయలు, 23 వేల కోట్ల రూపాయల రుణమాఫీ ఉచిత నాణ్యమైన 24 గంటల



విద్యుత్తు సరఫరా కోసం 24 లక్షల కోట్ల రూపాయల మంజూరి, 1.32 కోట్ల టన్నుల వరి ధాన్యం కొనుగోలు, 24 వేల కోట్ల రూపాయలతో మిషన్ కాకతీయ ద్వారా చెరువుల మరమ్మత్తు, అంతేకాకుండా 5 లక్షల కోట్లతో రైతు వేదికలు అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను బిఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టినట్లు గుర్తు చేశారు. డిస్ట్రిబ్యూటరీ కెనాల్ ఏర్పాటు ఆరు నెలల్లో చేస్తామని చెప్పిన ఎమ్మెల్యే బిక్షమయ్యగౌడ్ ఇంతవరకు కూడా పనులు ప్రారంభించలేదని బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే 50 శాతం పనులు పూర్తయ్యాయని ఆమె గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో రాజపేట మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సట్టు తిరుమలేష్, మదర్ డైరీ డైరెక్టర్ సంధిల భాస్కర్ గౌడ్, పిఎసిఎస్ మాజీ చైర్మన్ చింతలపూరి భాస్కర్ రెడ్డి, నదీ జలసాధన సమితి కన్వీనర్ ఎర్రగోకుల జస్వంత్, మాజీ మదర్ డైరీ డైరెక్టర్ చింతలపూరి వెంకట్ రామ్ రెడ్డి, రాష్ట్ర సర్పంచుల ఫోరం మాజీ ఉపాధ్యక్షులు గుంటి మధుసూదన్ రెడ్డి, కుర్రారం సర్పంచి బొడ్డు భాస్కర్, బూరుగుపల్లి సర్పంచ్ చింతల సంపత్, మాజీ సర్పంచి నాగిర్తి గోపి, మాజీ ఎంపీటీసీ ఎడ్ల నరేష్ రెడ్డి, జిల్లా మాజీ ప్రజాప్రతినిధుల ఫోరమ్ అధ్యక్షులు బొంగోని ఉప్పలయ్య గౌడ్, ఆలేరు మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ మర్ల నాగరాజు, మోత్కుపల్లి బాలకృష్ణ, దూది వెంకటాపురం విష్ణు, గోపగాని శ్రీనాథ్ తదితరులున్నారు.

# కురుమ కార్పొరేషన్ ఏర్పాటు హర్షనీయం

ఆలేరు మే 7 ప్రభాతవార్త

: కురుమ కార్పొరేషన్ ఏర్పాటు చేయడం హర్షనీయమని ఆలేరు కురుమ సంఘం అధ్యక్షుడు చిన్నం యాదగిరి అన్నారు. గురువారం ఆలేరు లో కురుమ కార్పొరేషన్ ఏర్పాటు చేయడం పట్ల హర్షాన్ని వ్యక్తం చేస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య చిత్రపటానికి పాలాభిషేకనిర్వహించారు. కురుమలను గుర్తించి కురుమల ఆత్మగౌరవాన్ని పెంచడానికి కురుమ కార్పొరేషన్ ఏర్పాటు చేసినందుకు ధన్యవాదాలు తెలుపుతున్నట్లు అన్నారు .ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షుడు ఎగ్గడి శ్రీశైలం, మున్సిపల్ చైర్మన్ బీజని బాలమణి భాస్కర్, కౌన్సిలర్లు మల్లెల సరిత శ్రీకాంత్, జూకాంటి సంపత్, జట్ట నీరజా సిద్ధులు, కురుమ సంఘం నాయకులు చిమ్మి అబ్బ సాయిలు పేరపు రాములు కుల్ల నరసింహులు పిక్క శ్రీనివాస్, కొన్నే మల్లేష్, ఎగ్గడి శ్రీనివాస్ పరపు సిద్ధులు, బండ శ్రీను, పేరపు సిద్ధులు బుడిగ సిద్దులు, మచ్చసాయి, మల్లయ్య, బల్ద శేఖర్, కురుమ సంఘం నాయకులు పాల్గొన్నారు

# చలివేంద్రం ఏర్పాటు

రాజాపేట, మే 7 ప్రభాతవార్త

రాజాపేట మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ వల్లపు ప్రదీప్ చలివేంద్రం ఏర్పాటు చేశారు. తీవ్ర ఎండలు ఉన్న కారణంగా కార్యాలయానికి వివిధ పనుల నిమిత్తం వచ్చే మండల ప్రజలు రైతులకు దాహార్తి తీర్చేందుకు చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. దీంతో తహసిల్దార్ కార్యాలయానికి వచ్చిన వారందరూ ప్రత్యేకంగా కృతజ్ఞతలు చెబుతూ తహసీల్దార్ ను అభినందించారు.






## స్వామి వారిని దర్శించుకున్న ప్రముఖులు





యాదగిరిగుట్ట మే 07, (ప్రభాత వార్త ):

యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మి నరసింహ స్వామి దేవస్థానం లో గురు వారం స్వామి అమ్మవార్లను ఉత్తరప్రదేశ్ రాష్ట్ర సీవిల్ డిఫెన్స్,హోమ్ గార్డ్స్ డిపార్ట్మెంట్ శాఖ మంత్రి ధర్మవీర్ ప్రజాపతి, హై కోర్టు జడ్జి వాకిటి రామకృష్ణా రెడ్డి స్వామి అమ్మవార్ల ను దర్శించుకు న్నారు. అతిథులకు ఆలయ అర్చకులు ఆలయం లోకి పూల మాలతో స్వాగతం పలికారు. గర్భాలయం లోని స్వామి అమ్మవార్ల కు ప్రత్యేక పూజలను చేశారు. అనం తరం ఆలయ అర్చకులు వేద మంత్రాలతో ఘనంగా ఆశీర్వచనం చేశారు. ఈఓ భవాని శంకర స్వామి వారి చిత్రపటం,లడ్డు ప్రసాదం అంద జేశారు. ఈ కార్యక్రమం లో ఆలయ ప్రధానార్చకులు కాండూరి వెంకటాచా ర్యులు, సురేంద్రచార్యులు, శ్రీధరా చార్యులు, శ్రనాథచా ర్యులు, వజ్జల లక్ష్మనాచా ర్యులు,వాసం వెంకటేష్, సీతారామాచార్యులు తదితరులు పాల్గొన్నారు.

## కొండగట్టుకు భక్తుల పాదయాత్ర

రాజాపేట మే 7 ప్రభాతవార్త

రాజాపేట మండలం నర్సాపురం గ్రామానికి చెందిన హనుమాన్ మాల ధారణ భక్తులు గణేష్, ప్రశాంత్ లు గురువారం ఇరుముడి కట్టుకొని పాదయాత్రగా కొండగట్టుకు బయలుదేరారు.

## కూలీలకు మజ్జిగ పాకెట్ల పంపిణీ

రాజాపేట మే 7 ప్రభాతవార్త

పుట్టగూడెం తండాలో ఉపాధి హామీ పనులు చేస్తున్న కూలీలను గురువారం సర్పంచ్ రాంజీ నాయక్ కలిసి మాట్లాడారు. వేసవి కాలం దృష్ట్యా వడ దెబ్బ తగలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని మంచి నీరు ఒకే సారీ కాకుండా కొద్ది కొద్ది గా తాగుతూ ఎక్కువ నీరు తాగాలని, ఆశ వర్కర్లు ఇచ్చే ఓ ఆర్ ఎస్ పాకెట్లు వృధాగా పడేయకుండా గ్లాస్ నీటి లో కలిపి తాగాలన్నారు. ఎవరికైనా ప్రమాద వశాత్తు గాయాలు తగిలితే వెం టనే ప్రథమ చికిత్స చేసుకోవాలని అన్నారు.పంచాయితి కార్యదర్శి రాజేష్ ఫిల్డ్ అసిస్టెంట్ శ్రీను వార్డు సభ్యులు విజయ విఠల్ నాయక్ చందు నాయక్ ఉపాధి హామీ పథకం కూలీలు పాల్గొన్నారు.

## ఇంటింటికి వెళ్లి సమస్యలు తెలుసుకున్న సర్పంచ్

రాజాపేట, మే 7 ప్రభాతవార్త





సర్పంచులలో ఆయన రూటే వేరు... భిన్నంగా ఆలోచిస్తూ నిత్యం ప్రజల గురించి ఆలోచిస్తూ, గ్రామ అభివృద్ధి కోసం కృషి చేస్తూ మిగతా సర్పంచులకు ఆదర్శంగా రేణిగుంట గ్రామ సర్పంచ్ కర్ర వెంకటేష్ వ్యవహరిస్తున్నారు. రాజాపేట మండలం రేనికుంట గ్రామపంచాయతీ పాలకవర్గం గురువారం గడప గడప కార్యక్రమం చేపట్టింది. ఇందులో భాగంగా ప్రతిరోజు ఇంటింటికి త్రాగునీరు సరఫరా అవుతుందా, ఎటువంటి అవసరాలు ఉన్నాయి తడిచేత్త, పొడిచిత వేరు చేస్తున్నారా ప్రతిరోజు మీ వీధిలలో పారిశుధ్యం చేస్తున్నారా మీకు ఏమైనా సమస్యలు ఉన్నాయా ఇంకుడు గుంతలు నిర్మించుకున్నారా ఇంకేమైనా అవసరం ఉన్నాయా లేటరింగ్స్ ఉన్నాయా లేవా ఇంటి పనులు చెల్లింపులు చేయుచున్నారా లేదా అదే విధంగా ఎంతమందికి పింఛన్ రావడం లేదు మీకు ఎటువంటి మొక్కలు కావాలి మొక్కల రకాలు వాటి వివరాలు తెలుసుకున్నారు. ఇంటింటికి తిరిగి 27 అంశాలపై అడిగి తెలుసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమం సర్పంచ్ కర్రె వెంకటేశం అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బొల్ల హర్షవర్ధన్ రెడ్డి, వార్డు సభ్యులు పంచాయతీ కార్యదర్శి వెంకటేష్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# కంఠమహేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్టా

**తుంగతుర్తి . మే 7. ప్రభాతవా**

మండల పరిధిలోని కొత్తగూడెం గ్రామంలో నూతనంగా నిర్మించిన కంఠమహేశ్వర స్వామి ఆలయంలో ఈ నెల 9న విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం ఉంటుందని గౌడ భక్తులు తెలిపారు. గురువారం గ్రామంలో విగ్రహాల ఊరేగింపు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. అనంతరం జలాధివాసం నిర్వహించారు. 8 వ తేదీన మంగళ హారతులు ,జల బిందెల తో ర్యాలీ, ఆలయం వద్ద హోమాలు, పంచామృతాభిషేకం ,జలాభిషే ఇక,దీపోత్సవ కార్యక్రమం, కుంకుమ పూజ నిర్వహించబ డుతుంది. ఈనెల 9న స్వామివారి కళ్యాణం, ఈనెల 10 న బలి పూజ కార్యక్రమం ఉంటుంది.ఆలయ నిర్మాణానికి దాతల సహకారం నూతనంగా నిర్మిస్తున్న ఆలయానికీ గ్రామ సర్పంచ్ మేడ్డుల రమేష్ పదివేల రూపాయల విలువ



గలిగిన విద్యుత్ లైట్లను బహుకరించారు. అలాగే పాండవుల విజయేందర్ 5000 రూపాయలు విరాళం అందించారు. ఈ కార్యక్రమంలో గౌడ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# ధాన్యం కొనుగోళ్లలో జాప్యం రైతులు దిక్కుతోచని స్థితిలో

**జాజిరెడ్డిగూడెం, మే 07 (ప్రభాత వార్త):**

ఐకేపీ కేంద్రాలకు ధాన్యం తీసుకొచ్చి 50 రోజులు గడిచినా ఇప్పటికీ కాంటాలు వేయకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని సీపీఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం అర్వపల్లి మండల కేంద్రంలోని ఐకేపీ కేంద్రాలను సీపీఎం నాయకులతో కలిసి సందర్శించి రైతుల సమస్యలను తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అకాల వర్షాల కారణంగా రైతులు ఆరుగాలం శ్రమించి పండించిన ధాన్యం తడిసిపోతుందనే భయంతో తీవ్ర ఆందోళన చెందుతున్నారని అన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి కాంటాలు వేగవంతం చేసి రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేయాలని డిమాండ్ చేశారు. అధికారులు, మిల్లర్లు, కేంద్ర నిర్వాహకుల నిర్లక్ష్యం వల్ల రైతులు నష్టపోతున్నారని విమర్శించారు. ఒకవైపు ప్రభుత్వం రైతు ప్రభుత్వమని చెబుతుండగా, మరోవైపు కొనుగోళ్లలో తీవ్ర జాప్యం జరుగుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యురాలు మల్లు లక్ష్మి, జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున



రెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యుడు కొలిశెట్టి యాదగిరిరావు, మండల కార్యదర్శి వజ్జె శ్రీను, నమ్మాలి వెంకటేశ్వర్లు, కోట గోపి, పులుసు సత్యం, బుర్ర శ్రీనివాస్, కందాల శంకర్ రెడ్డి, గండ వెంకటరెడ్డి, రజిత, సంపత్ వెంకన్న, నిమ్మలకోటి అబ్బులు, కొమ్ము విజయకుమార్, బొడ్డు సైదులు, కనుకు మల్లేష్, కోటమర్తి సుజాత, దేవులపల్లి వీరారెడ్డి, మర్రి సైదులు, సంపత్ రాజు, సైదయ్య, చెన్నబోయిన వీరయ్య, సాయికుమార్, రామావత్ రాములు, ఎల్లవుల ఆవులయ్య, శిగ రవికుమార్, మద్ది రాజయ్య, బొల్లం గోపయ్య, అరిక వీరస్వామి, రావుల వెంకన్న, వినయ్ కుమార్, కొప్పు సరోజ, బొల్లం జానయ్య, శిగ శ్రీనివాస్, పనస భద్రయ్య తదితరులు పాల్గొన్నారు

# చిన్న , సన్నకారు రైతులకు వ్యవసాయ యంత్రాలు వినియోగించుకోవాలి

**సూర్యాపేట, మే07, ప్రభాతవార్త:**



ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక రైతు వారోత్సవంలో భాగంగా గురువారం మండలంలోని చివ్వెంల రైతు వేదిక లో వ్యవసాయ శాఖ విద్యుత్ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో నియోజకవర్గ స్థాయి రైతు వారోత్సవం కార్యక్రమం నిర్వహించడం జరిగినది. జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్ రెడ్డి వ్యవసాయ యాంత్రీకరణ పథకం గురించి రైతులకు తెలియజేయడం జరిగినది.ఈ పథకం యొక్క ముఖ్య లక్ష్యం చిన్న సన్నకారు రైతులకు వ్యవసాయ యంత్రాల వినియోగ సౌకర్యం కల్పించడం, సాగు వ్యయాన్ని తగ్గించడం, రైతుల శారీరక శ్రమను తగ్గించడం.యాంత్రికరణ వినియోగం ద్వారా రైతులకు పని భారాన్ని తగ్గించి కూలీలల కొరతను అధిగమించవచ్చు అని తెలియజేశారు. డ్రోన్స్ పంట సాగు విధానంలో ఎరువులు పురుగుమందులు స్ప్రే చేయడానికి డ్రోన్ల టెక్నాలజీని రైతులు పుచ్చుకోవాలని తెలియజేశారు. అదేవిధంగా రైతు ముంగిట్లో శాస్త్రవేత్తల కార్యక్రమంలో భాగంగా ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం నుండి వరి ప్రధాన శాస్త్రవేత్త అరుణకుమారి సునీత గార్లు ఈ సమావేశంలో పాల్గొని రైతులను ఉద్దేశించి క్రింది విషయాలు తెలియపరచడం జరిగింది. తక్కువ యూరియా వాడకం సాగు ఖర్చును తగ్గించడం నేల ఆరోగ్యాన్నీ కాపాడడం ,అవసరమేరకు రసాయన వినియోగించి ప్రకృతిని రక్షించడం,పంట మార్పిడిని పాటించి అందించడం ,సేంద్రియ పాటించడం ఆరోగ్యకరమైన ఆహ విషయాలను విద్యుత్ శాఖ నుండి డి ఇ విద్యాసాగర్ కింది విషయాలను తెలియాయజేయటం జరిగినది. ఈ సోలార్ సిస్టం ఏర్పాటు చేసిన తర్వాత ఐదు సంవత్సరాల పాటు ఏమైనా మరమ్మతులు లేదా నిర్వహణ అవసరమైతే సంబంధిత కంపెనీ ఉచితంగా నిర్వహిస్తుంది అని రైతులకు తెలియజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో జాయింట్ డైరెక్టర్ మార్కెటింగ్ శ్రీనివాస్ గారు ,జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్ రెడ్డి గారు ,డి సి ఓ ప్రవీణ్ గారు, డి యమ్ ఓనాగేశ్వర శర్మ గారు, విద్యుత్ శాఖ డి.ఈ విద్యాసాగర్ గారు, సహాయ వ్యవసాయ సంచాలకులు జ్ఞానేశ్వరి దేవి ,ఏ.డి.ఇ రాములు నాయక్ గారు, ఏడి టౌన్ శ్రీనివాసరావు గారు, ఏఈ మల్లయ్య గారు,చివ్వెంల ఎం ఏ ఓ వెంకటేశ్వర్లు ,సూర్యాపేట ఎం ఏ ఓ కృష్ణ సందీప్ ,పెన్ పహాడ్ ఎం ఏ ఓ అనిల్ కుమార్, ఆత్మకూరు ఎస్ ఎం ఏ ఓ దివ్య,చివ్వెంల వ్యవసాయ విస్తరణ అధికారులు మానస, శైలజ ,వెంకట్ రెడ్డి, మరియు సూర్యపేట,ఆత్మకూరు ఎస్ ,పెన్ పహాడ్ మండలాల వ్యవసాయ విస్తరణ అధికారులు, స్థానిక చివ్వెంల సర్పంచ్ శ్రీమతి కళ్యాణి గారు,గుంజలూరు సర్పంచ్ బొల్లికొండ సైదులు,రాజు తండా సర్పంచ్ భద్రు ,పులి తండా సర్పంచ్ రమేష్ ,రోళ్ల బండ తండా సర్పంచ్ భీమా నాయక్ ,రైతులు ఎల్క నర్సిరెడ్డి ,వెన్న మధుకర్ రెడ్డి, రమేష్ రావు,కందుల నరసింహా రెడ్డి ,ధరవత్ బాబు ,సోమిరెడ్డి ,అప్పి రెడ్డి,అంజి రెడ్డి మరియు ఇతరులు ఫాల్గొన్నారు

# ముగ్గురు గంజాయి నేరస్థుల అరెస్టు

**డీఎస్పీవి.ప్రసన్నకుమార్**

**సూర్యాపేట రూరల్,మే 07**

జిల్లాలో గంజాయి సేవించిన, అమ్మిన కఠినమైన చర్యలు ఉంటాయని ఎంతటి వారైన ఉపేక్షించేది లేదని డియస్పి వి.ప్రసన్న కుమార్ అన్నారు. గురువారం సూర్యాపేట రూరల్ పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. సూర్యాపేట మండలం కుసుమవారి గూడెం గ్రామ శివారులోని ఇందిరమ్మ కాలనీ మూడో విడత సమీపంలో సూర్యాపేట రూరల్ ఎస్సై ఎన్. బాలు నాయక్ సిబ్బందితో బుధవారం ఉదయం వాహనాలు తనిఖీలు చేస్తుండగా ముగ్గురు వ్యక్తులు మోటార్ సైకిల్ పై వెళ్తూ వారిని చూసి తడబడుతూ అనుమానాస్పదంగా కనిపించడంతో వారి దగ్గరికి పోలీసులను వెళ్తుండడంతో పారిపోవడానికి ప్రయత్నించగా వారిని పట్టుకుని విచారించగా దేశగాని గణేష్,పశుల రాంచరణ్,పోతురాజు బన్నీ సీలేరు అనే ఊరికి వెళ్లి అక్కడ గంజాయిని కిలో రెండు వేల రూపాయల చొప్పున కొనుక్కొని వచ్చి కొంత అమ్మి కొంత తాగాలని నిర్ణయించుకున్నారని 10 గ్రాముల ఒక్కొక్క ప్యాకెట్ 1000 రూపాయలు చొప్పున సూర్యాపేట పట్టణంలోకి వెళ్లి కొత్త బస్టాండ్ చుట్టుపక్కన సమీపంలో అమ్ముటకు నిర్ణయించుకున్నారు. కానీ ఎవరు కొనకపోవడంతో మోటార్ సైకిల్ పై ముగ్గురు కలిసి కుసుమవారి గూడెం వస్తుండగా వారి వద్ద 1కేజీ 160 గ్రాముల గంజాయి ఒక మోటార్ సైకిల్ పట్టుబడి చేసి రిమాండ్ కు తరలించారు.జిల్లా ఎస్పీ నరసింహా ఉత్తర్వుల మేరకు డిఎస్పి ప్రసన్నకుమార్ పర్యవేక్షణలో సూర్యాపేట రూరల్ సర్కిల్ ఇంచార్జ్ సిఐ వెంకటయ్య, సూర్యాపేట రూరల్ ఎస్సై బాలు నాయక్, ఏఎస్ఐ వెంకన్న,రైటర్లు ఎండి అజ్గర్ అలీ,వీరస్వామి, సిబ్బంది ప్రతాప్ పాల్గొన్నారు



## సూర్యాపేట వార్త

# సామాజిక ,ప్రజాస్వామిక తెలంగాణ నిర్మాణ మే జన సమితి లక్ష్యం

**సూర్యాపేట, మే 7 (ప్రభాత వార్త)**



: పోరాటాలతో,త్యాగాల తో సాదించు కున్న తెలంగాణ ప్రజలందరి సామాజిక, ప్రజాస్వామిక తెలంగాణ నిర్మాణమే తెలంగాణ జన సమితి లక్ష్యమనీ తెలంగాణ జన సమితి లీగల్ సెల్ జిల్లా అద్యక్ష ఉపాధ్యక్షులు, కుంచం చంద్ర క్నా త,ధరావత్తు వీరేశ నాయక్, కార్యదర్శి సుధాకర్ గౌడ్ అన్నారు. మే 12న హైదరాబాద్ లో జరిగే తెలంగాణ జన సమితి రాష్ట్ర 4వ ప్లీనరీ ని విజయవంతం చేయాలని కోరుతూ లీగల్ సెల్ ఆధ్వర్యంలో స్థానిక జిల్లా కోర్టు చౌరస్తా లో పోస్టర్ విడుదల చేసిన అనంతరం వారు మాట్లాడారు. ఈ ప్లినరిలో నిర్దిష్టమైన భవిష్యత్తు కార్యాచరణ ప్రకటిస్తామని చెప్పారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు బచ్చలి కురిసి గోపి,జవ్వాది సతీష్, మంగునాయక్ ,పి. గోపి లోకేష్ తదితరులు పాల్గొన్నారు

# గౌరవప్రదమైన జీవితానికి ఇందిరమ్మ ఇల్లు నిదర్శనం

**సొంతింటి కలను నిజం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం**



**చౌటుప్పల్, మే 7 ప్రభాతవార్త**

పేదలకు సొంతింటి కలను నిజం చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుందని మున్సిపల్ చైర్మన్ మొగుదాల పావని రమేష్ గౌడ్ అన్నారు. చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని వార్డులో 19వ వార్డులో అన్నమోని పాండు సుశీల కు మంజూరు అయి నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇల్లులను గురువారం చౌటుప్పల్ మున్సిపల్ చైర్ పర్సన్ మొగుదాల పావని రమేష్ గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మొగుదాల పావని రమేష్ గౌడ్ మాట్లాడుతూ మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో మున్సిపాలిటీలోని ప్రతీ పేద కుటుంబానికి సొంత ఇల్లు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం అన్నారు. ఈ సందర్భంగా అన్నమోని పాండు సుశీల ల కుమారుడు శివాజీ, చైర్ పర్సన్ దంపతులను సన్మానానికి బదులుగా పేద విద్యార్థులకు నోటు బుక్కులు, పెన్నులు, అందజేయగలరని చైర్మన్ గారికి బహుమానంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ గోశిక వినయ్ కుమార్, కౌన్సిలర్ పిల్లలమరి మధుసూదన్, మార్కెట్ డైరెక్టర్ పబ్బు శ్రీకాంత్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు తోర్పునూరి నరసింహ గౌడ్, యువజన కాంగ్రెస్ నాయకులు చింతకింది గణేష్, సుర్కంటి బాలకృష్ణారెడ్డి, మొగుదాల వెంకటేష్, యాట సంతోష్, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## రైతుల సంక్షేమం ప్రభుత్వ లక్ష్యం

**చౌటుప్పల్, మే 7 ప్రభాతవార్త**

రైతుల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన ప్రగతి నివేదిక (రైతు వారం) ఉత్సవాల్లో భాగంగా చౌటుప్పల్ రైతు వేదిక క్లస్టర్‌లో విద్యుత్ శాఖ ఏఈ రాజుల సతీష్ ఆధ్వర్యంలో గురువారం కీలక సమావేశం నిర్వహించారు. రైతులు కేవలం సాగుకే పరిమితం కాకుండా, తమ పొలాల్లో సోలార్ ప్లాంట్లు ఏర్పాటు చేసుకోవడం ద్వారా విద్యుత్ ఉత్పత్తిదారులుగా మారి అదనపు ఆదాయం ఎలా గడించవచ్చో అధికారులు వివరించారు. రూరల్ జోన్ చీఫ్ ఇంజనీర్ యు. బాలస్వామి మాట్లాడుతూ పీఎం సూర్య ఘర్, పీఎం కుసుమ్ పథకాల ద్వారా లభించే సబ్సిడీలు, వ్యవసాయ పంప్‌సెట్లకు సౌర విద్యుత్తును అనుసంధానం చేసే ప్రక్రియపై రైతులకు ఉన్న సందేహాలను నివృత్తి చేశారు. సౌర విద్యుత్ వినియోగం వల్ల రైతులకు పెట్టుబడి ఖర్చు తగ్గడమే కాకుండా, పర్యావరణానికి కూడా మేలు జరుగుతుందన్నారు. చౌటుప్పల్ డివిజనల్ ఇంజనీర్ మల్లికార్జున్ గౌడ్ మాట్లాడుతూ వేసవిలో విద్యుత్ సరఫరాలో అంతరాయం కలగకుండా చౌటుప్పల్ మండలంలో భారీగా అభివృద్ధి పనులు చేపట్టినట్లు వెల్లడించారు. మండల వ్యాప్తంగా దాదాపు 12 సంఖ్యలో 160 కెవిఏ, 18 సంఖ్యలో 100 కెవిఏ కొత్త ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.



సబ్‌స్టేషన్లలో పవర్ ట్రాన్స్‌ఫార్మర్ల సామర్థ్యం పెంచడంతో పాటు, కొత్త విద్యుత్ లైన్ల నిర్మాణం చేపట్టామన్నారు. విద్యుత్ ప్రమాదాల నివారణకు తక్కువ ఎత్తులో ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ల ఎత్తును పెంచే పనులు పూర్తి చేశామని వివరించారు. చౌటుప్పల్ మున్సిపల్ చైర్మన్ మొగుదాల పావని రమేష్ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి లు మాట్లాడుతూ సాగులో విద్యుత్ వినియోగం, ప్రభుత్వం అందిస్తున్న రాయితీలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో మండల వ్యవసాయ అధికారి ముత్యాల నాగరాజు, అకౌంట్స్ ఆఫీసర్ ఎం. జానయ్యతో పాటు వివిధ గ్రామాల సర్పంచులు, మున్సిపల్ కౌన్సిలర్లు, విద్యుత్ శాఖ సిబ్బంది, పెద్ద ఎత్తున రైతులు పాల్గొన్నారు

## సమ్మర్ క్యాంపు విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి

**గుర్రంపోడు, మే 7, ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం లాంఛనంగా ప్రారంభించిన సమ్మర్ క్యాంప్ ను గుర్రంపోడు మండలంలోని విద్యార్థిని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ జి. రాగిణి ఒక ప్రకటనలో తెలిపారు. ఇట్టి సమ్మర్ లో భాగంగా విద్యార్థులకు డాన్స్ తో పాటు సంగీతం, పాటలు నేర్పించడం మరియు ఆహ్లాదకరమైన వాతావరణంలో ఆటలు నేర్పించడం మరియు క్రియేటివ్ యాక్టివిటీస్, చిత్రలేఖనం, అవుట్డోర్ గేమ్స్ అండ్ ఇండోర్ గేమ్స్ నేర్పించబడును. ఈ సమ్మర్ క్యాంపు కార్యక్రమం మే 11 నుండి మే 25 వరకు నిర్వహించబడునని తెలుపుతూ ఈ కార్యక్రమం ప్రిన్సిపల్ మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయుల పర్యవేక్షణలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇట్టి సమ్మర్ క్యాంపులో మండలంలోని అన్ని పాఠశాలలోనీ 6వ తరగతి నుండి 9వ విద్యార్థిని విద్యార్థులు పాల్గొనవలసిందిగా తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొనే విద్యార్థినీ విద్యార్థులు మే 9 2026 శనివారంలోపు రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సిందిగా తెలిపారు. మరిన్ని వివరాలకు 9397320844 నెంబర్ ను సంప్రదించాలని పాఠశాల ప్రిన్సిపల్ జి. రాగిణి తెలిపారు

## రాగినేడులో ఘనంగా శ్రీ నాగలింగేశ్వర స్వామి మూడవ వార్షికోత్సవం

**పెద్దపల్లి రూరల్, ప్రభాతవార్త:**



పెద్దపల్లి జిల్లా రాగినేడు గ్రామంలో వెలసిన శ్రీ స్వయంభు నాగలింగేశ్వర స్వామి దేవస్థాన మూడవ వార్షికోత్సవ వేడుకలు ఈ నెల 9న అత్యంత వైభవంగా నిర్వహించనున్నారు. తెలంగాణ రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ పూర్వపు చైర్మన్ కోలేటి దామోదర్ ఆధ్వర్యంలో నిర్మించబడిన ఈ ఆలయ వార్షికోత్సవ సందర్భంగా, వేములవాడకు చెందిన వేద పండితుల నేతృత్వంలో ఉదయం 8 గంటల నుండే ప్రత్యేక పూజా కార్యక్రమాలు, అభిషేకాలు ప్రారంభం కానున్నాయి. స్వామి వారిని దర్శించుకునేందుకు వచ్చే భక్తులకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో తీర్థ ప్రసాదాలతో పాటు అన్నప్రసాద వితరణ కూడా ఏర్పాటు చేశారు. కావున రాగినేడు గ్రామస్థులతో పాటు పరిసర గ్రామాల భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి స్వామి వారిని దర్శించుకుని, ఈ వేడుకలను విజయవంతం చేయాలని ఆలయ కమిటీ సభ్యులు కోరుతున్నారు.

## ధాన్యం కొనుగోలు తీరుపై మాజీ మంత్రి హరీష్ రావు ఆగ్రహం

**చౌటుప్పల్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన హరీష్ రావు**

**చౌటుప్పల్, మే 7 ప్రభాతవార్త:**



ధాన్యం కొనుగోళ్ల తీరుపై మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కొనుగోలు కేంద్రాల్లో వారాల తరబడి వేచి చూస్తున్న రైతులు గుండెపోటుతో మరణిస్తుంటే, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి మాత్రం కనికరం కలగడం లేదని విమర్శించారు. బుధవారం చౌటుప్పల్ పట్టణంలోని వ్యవసాయ మార్కెట్‌ను సందర్శించిన ఆయన అక్కడి రైతులతో ముఖాముఖి మాట్లాడి వారి కష్టాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా హరీష్ రావు మీడియాతో మాట్లాడుతూ

**ఏసీ గదుల్లో మంత్రులు ఉంటే ఎండలో రైతులు**

. మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి నిన్నటి విలేకరుల సమావేశంలో చెప్పిన మాటలన్నీ పచ్చి అబద్ధాలని హరీశ్‌రావు కొట్టిపారేశారు. మంత్రి హైదరాబాద్‌లో ఏసీ గదుల్లో కూర్చుని లెక్కలు చెబుతున్నారు. క్షేత్రస్థాయిలో పరిస్థితి ఎంత భయానకంగా ఉందో తెలియాలంటే చౌటుప్పల్ మార్కెట్‌కు రావాలని, 44 డిగ్రీల ఎండలో రైతులు నరకయాతన అనుభవిస్తున్నారన్నారాని ఆయన ధ్వజమెత్తారు. మార్కెట్‌కు ధాన్యం తెచ్చి 20 నుండి 24 రోజులు గడుస్తున్నా ఇప్పటికీ కాంటా పడకపోవడంపై హరీశ్‌రావు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ వైఫల్యాన్ని ఎండగడుతూ ఆయన కొన్ని కీలక అంశాలను ప్రస్తావించారు. మాయిశ్చర్ పరీక్షలు, తేమ శాతం పరీక్షించి పది రోజులు గడిచినా కొనుగోలు ప్రక్రియ మొదలు కాలేదు.



గన్నీ బ్యాగుల కొరత, సంచుల పంపిణీకి వారం, మిల్లులకు తరలించడానికి మరో వారం పడుతోంది. మిల్లర్ల దోపిడీ చేస్తున్నారు, లారీ లోడు మిల్లుకు వెళ్లగానే ఖితాలుఖి పేరుతో ఐదు సంచుల వరకు కోతలు విధిస్తున్నారు. ఇది ప్రభుత్వ పర్యవేక్షణ లోపమేనని ఆయన మండిపడ్డారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రైతుబంధు సకాలంలో అందేదని, ఉచిత విద్యుత్, ఎరువుల సరఫరాలో ఎప్పుడూ ఇబ్బంది కలగలేదని హరీశ్‌రావు గుర్తు చేశారు. ప్రస్తుత కాంగ్రెస్ పాలనలో రైతుబంధు అందని ద్రాక్షలా మారిందని, రాష్ట్రవ్యాప్తంగా యూరియా కొరత వేధిస్తోందని, అప్రకటిత విద్యుత్ కోతలతో రైతులు బెంబేలెత్తుతున్నారు. ప్రభుత్వం తన చేతగానితనాన్ని కప్పిపుచ్చుకోకుండా, తక్షణమే యుద్ధ ప్రాతిపదికన ధాన్యం కొనుగోళ్లను పూర్తి చేయాలని, రైతులకు అండగా నిలవాలని హరీశ్‌రావు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రైతుల పక్షాన రాష్ట్రవ్యాప్తంగా పోరాటాన్ని ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు పాల్వాయి స్రవంతి రెడ్డి, పల్లె రవికుమార్, సింగిల్ విండో చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి, సర్పంచుల ఫోరం జిల్లా ప్రధాన కార్యదర్శి గిర్కటి నిరంజన్ గౌడ్, సర్పంచ్ ల ఫోరం మండల అధ్యక్షుడు సుర్వి మల్లేష్ గౌడ్, మాజీ మార్కెట్ చైర్మన్ బొడ్డు శ్రీనివాస్ రెడ్డి, బీఆర్ఎస్ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కొయ్యడ శేఖర్ గౌడ్, నాయకులు కర్నాటి వెంకటేశం, ఢిల్లీ మాధవరెడ్డి, దేవరపల్లి గోవర్ధన్ రెడ్డి, ఊడుగు మల్లేశం గౌడ్, బొమ్మిరెడ్డి వెంకట్ రెడ్డి, తాడూరి పరమేష్, ఉప్పు కృష్ణ తదితర మునుగోడు నియోజకవర్గంలోని వివిధ మండలాలకు చెందిన పలువురు ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.




## ఏపీ సీఎం చంద్రబాబును కలిసిన వెంకటేశ్వర్లు

**ముదిరాజ్ మిర్యాలగూడ, మే 7 ప్రభాతవార్త**



తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ ముఖ్య మంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడును మర్యాదపూర్వకంగా టిడిపి కేంద్ర క్రమశిక్షణ కమిటీ సభ్యులు, మిర్యాలగూడ నియోజకవర్గ ఇంచార్జి బంటు వెంకటేశ్వర్లు ముదిరాజ్ కలిశారు.

## మున్సిపాలిటీ పరిశుభ్రతే ప్రధాన లక్ష్యం

**వైస్ చైర్మన్ రాజా రమేష్**

**హాలియా, ప్రభాతవార్త, మే 7:**



హాలియా మున్సిపాలిటీ పరిశుభ్రతే ప్రధాన లక్ష్యం అని మున్సిపాలిటీ వైస్ చైర్మన్ గౌని రాజా రమేష్ యాదవ్ అన్నారు. మున్సిపాలిటీలోని ఒకటవ వార్డు రామాలయం నుండి స్మశాన వాటిక వరకు ఉన్న ఎస్ కె పి కాల్వ వెంబడి గత కొన్ని సంవత్సరాలుగా పిచ్చి చెట్లు, కాలువ లోపల చెత్త , చెదారం పేరుకుపోయింది. ఇట్టి విషయాన్ని ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా వారు వెంటనే స్పందించి కాలువ వెంబడి తక్షణమే శుభ్రం చేయించాలని ఆదేశించారు. ఎమ్మెల్యే ఆదేశానుసారం గురువారం వైస్ చైర్మన్ రాజా రమేష్ యాదవ్ 99 రోజుల ప్రజా పాలనలో భాగంగా స్మశాన వాటిక, డంపింగ్ యార్డ్, ప్రభుత్వ డిగ్రీ , జూనియర్ కాలేజ్ , కస్తూరిబా స్కూల్, గంగమ్మ గుడి వార్డులోని పరిసర ప్రాంతాలలో జెసిబితో చెత్త, చెదారం, చెట్లను దగ్గరుండి శుభ్రం చేయించారు. కార్యక్రమంలో మున్సిపాలిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## బొడ్రాయి ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు

**పెద్దవూర, మే 7 ప్రభాతవార్త**



మండల పరిధిలోని పొట్టి వాని తండా గ్రామ పంచాయతీ ఎనేమీది తండా గ్రామంలో గురువారం నూతన బొడ్రాయి ( నాభిశిల ) ప్రతిష్ట కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు, చింతపల్లి సర్పంచ్ జటావత్ రవి నాయక్, రాష్ట్ర నాయకులు శ్రీను రాథోడ్ పాల్గొని పూజలు నిర్వహించి, కొబ్బరికాయ కొట్టి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని కాంక్షించారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ ఎస్టి సెల్ అధ్యక్షులు రామావత్ రవి నాయక్, యువ నాయకులు వినోద్ నాయక్, హరిబాబు నాయక్ తదితరులు పాల్గొన్నారు

# వేసవి శిబిరం లో పెంపొందుతున్న విద్యార్థుల నైపుణ్యం......

## వివిధ రంగాలలో విద్యార్థులు ఉత్సాహంగా అభ్యసన

*నేరేడుచర్ల మే 7 ప్రభాతవార్త*

నేరేడుచర్ల లోనిపీఎంశ్రీ జిల్లాపరిషత్ఉన్నతపాఠశాలలో నిర్వహిస్తున్నవేసవి శిబిరం లో విద్యార్థిని విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొంటూ వివిధ రంగాలపై అభ్యాసన చేస్తూ నైపుణ్యం పెంపొందించుకుంటున్నారు, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బట్టు మధు పిడి యాదగిరి తదితర



ఉపాధ్యాయ బృందం వివిధ క్రీడలు, యోగ, సంప్రదాయ క్రీడలు సాంస్కృతిక అంశాలు ధారాళంగా చదవడం అందమైనచేతిరాతలపై శిక్షణ ఇస్తుండగా విద్యార్థిని విద్యార్థులు ఆందోత్సాహాలతోనేర్చుకుంటున్నారు, వినోదాత్మక క్రీడలు విభిన్నసాంస్కృతిక అంశాలు, నృత్యాలపై శిక్షణ ఇస్తున్నారు , సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు చదరంగం యోగ రన్నింగ్ ఖో ఖో తదితర క్రీడలతో పాటు నడుము రింగులతో విన్యాసాలు చేస్తూ సాధన చేస్తూ ఆయా రంగాలలో ప్రావీణ్యం సాధిస్తున్నారు, పాఠశాల సమయంలో విద్యను అభ్యసించిన విధంగానే ప్రస్తుత వేసవి కాలంలో నిర్వహిస్తున్న వేసవి శిబిరంలో క్రీడలు సాంస్కృతిక కార్యక్రమాలు, యోగ తదితరాల పై శిక్షణ పొందుతూ వేసవి శిబిరాన్ని సద్వినియోగం చేసుకుంటున్నారు, విద్యార్థుల తల్లిదండ్రులు ఇంకా ఈ వేసవి శిబిరానికి తమ పిల్లలను పంపించి అన్ని రంగాలలో వృద్ధి చెందే విధంగా సహకరించాలని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బట్టు మధు కోరారు

# లేబర్ కోడుల రద్దుకై ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలి : పోటు లక్ష్మయ్య

*గరిడేపల్లి, మే 7, ప్రభాతవార్త :*

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేసేందుకు కార్మికులంతా ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ డివిజన్ కార్యదర్శి పోట్టు లక్ష మ్మయ్య పిలుపునిచ్చారు. మండలంలోని వెలిదండ గ్రామంలో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ ఆధ్వర్యంలో గ్రామ శాఖ కార్యదర్శి మేకల కనకారావు అధ్యక్షతన గురువారం మేడే ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 140 సంవత్సరాల క్రితం అమెరికా దేశంలోని చికాగో నగరంలో కార్మికులు చేసిన పోరాట ఫలితంగా ఎనిమిది గంటల పని దినాలు సాధించటంతో అప్పటినుండి ప్రపంచవ్యాప్తంగా మే 1 నుండి 7వ తేదీ వరకు మేడే వారోత్సవాలను వాడవాడల జరుపుతున్నట్లు తెలిపారు. పెట్టుబడిదారులు, ప్రైవేటు కంపెనీల యాజమాన్యాలు, ప్రభుత్వాలు కార్మికుల శ్రమ ని దోపిడీ చేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ప్రధాని నరేంద్ర మోడీ కార్మిక చట్టాలను గురించి నాలుగు లేబర్ కోడ్లను తీసుకువచ్చి కార్మికుల హక్కులను హరించి వేస్తున్నారని తెలిపారు. కార్మికులు కార్మిక సంఘాలను నిర్మాణం చేసుకొని ఇవ్వకుండా, సమ్మెలు, ఇతర అనేక రకాల హక్కులను కోల్పోయే ప్రమాదంలో కార్మిక రంగం ఉందన్నారు. పాలకులు కార్మికులను విచ్చినం చేసే కుట్రలు పన్నుతున్నారని, పోరాడి సాధించుకున్న కార్మిక హక్కులను కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. పాలకులు కార్పొరేట్ కంపెనీలకు, పెట్టుబడి దారుల కు దళారులుగా మారి కార్మికుల శ్రమ దోపిడీని కొనసాగించే కుట్రలు చేస్తున్నారని, దీనికి వ్యతిరేకంగా కార్మికులు, కర్షకులు ఐక్యం కావాలని పిలుపునిచ్చారు. దోపిడి పీడనలేని సమ సమాజ స్థాపన కోసం అమరులు అందించిన ఎర్రజెండా తో కార్మికులంతా ఉద్యమించాలని కోరారు. కార్యక్రమంలో ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షులు కామల్ల నవీన్, పి ఓ డబ్ల్యు జిల్లా అధ్యక్షురాలు మేకల రాజేశ్వరి, బి ఓ సి రాష్ట్ర నాయకులు కామల్ల శ్రీను, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ నాయకులు మాశెట్టి అంజయ్య, గండు నగేష్, పర్వతాలు, చింతమల్ల అంజయ్య, నరేష్, మంగమ్మ, సువార్త, కోటయ్య, బిక్షం, శ్రీహరి, సూర్యం, లక్ష్మి ౹, చంద్రకళ, నాగేంద్ర, లచ్చయ్య, నరేష్, మల్లయ్య, వెంకటి పాల్గొన్నారు.



# కౌశిక్ రెడ్డి క్యాంపు కార్యాలయంపై దాడి దుర్మార్గం

## దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

## గుగులోతు నీలా హేమ్లా నాయక్

*గరిడేపల్లి, మే 7 ప్రభాతవార్త :*

కరీంనగర్‌లో బిఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి క్యాంపు కార్యాలయంపై జరిగిన దాడిని హుజూర్‌నగర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ గుగులోతు నీలా హేమ్లా నాయక్ తీవ్రంగా ఖండించారు. మండల కేంద్రమైన గరిడేపల్లిలో ఆయన గురువారం విలేకరులతో మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థలో రాజకీయ భేదాలు ఉండొచ్చని కానీ దాడులు



హింసాత్మక చర్యలు ఏ మాత్రం సమర్థనీయం కాదన్నారు.దేశంలో కీలక బాధ్యతలు నిర్వహిస్తున్న కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గంలోనే ఇటువంటి దాడులు జరగడం అత్యంత దురదృష్టకరమని ఆవేదన వ్యక్తం చేశారు. అధికార అహంకారంతో బిఆర్ఎస్ నాయకులను లక్ష్యంగా చేసుకుని దాడులకు పాల్పడటం ప్రజాస్వామ్యానికి మచ్చ తెచ్చే చర్య అని మండిపడ్డారు. ప్రజల్లో రోజురోజుకు పెరుగుతున్న బిఆర్ఎస్ ఆదరణను చూసి ఓర్వలేకే ప్రతిపక్ష నాయకులపై కుట్రపూరిత దాడులు జరుగుతున్నాయని ఆరోపించారు. బిఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పై దాడి చేయడం సిగ్గుచేటు చర్య అని పేర్కొన్నారు. రాజకీయంగా ఎదుర్కొనే ధైర్యం లేకనే ఇటువంటి నీచ రాజకీయాలకు పాల్పడుతున్నారని విమర్శించారు.దాడులకు పాల్పడిన వారిని వెంటనే గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్య విలువలను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. భవిష్యత్తులో ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం కఠినంగా వ్యవహరించాలని కోరారు.బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు ఎలాంటి బెదిరింపులకు భయపడరని, ప్రజల అండతో మరింత బలంగా ముందుకు సాగుతామని ఆయన స్పష్టం చేశారు.

# గ్రామ అభివృద్ధికి నిరంతర కృషి సర్పంచ్ గవిని లింగస్వామి యాదవ్

*హుజూర్ నగర్ రూరల్, మే7, ప్రభాతవార్త:*

వేసవి కాలంలో కురిసే అకాల వర్షాలకు గ్రామంలో అంటు వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు తీసుకున్నట్లు సర్పంచ్ గవిని లింగస్వామి అన్నారు. గురువారం మండల పరిధిలోని లక్కవరం గ్రామం నుండి శ్రీనివాసపురం గ్రామానికి వెళ్లే రోడ్డుకు ఇరువైపులా వేపుగా పెరిగిన కంపచెట్లను జెసిపి సహాయంతో తొలగించారు. ఈ సందర్భంగా సర్పంచ్



లింగస్వామి మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నట్లు ఆయన అన్నారు. లక్కవరం గ్రామం నుండి శ్రీనివాసపురం వెళ్లే వాహనదారులకు పెరిగిన కంపచెట్లతో రోడ్డు మార్గం కనిపించక ప్రమాదాలు జరుగుతాయని ముందస్తు చర్యలలో భాగంగా జేసిబి తో కంపచెట్లను తొలగిస్తున్నట్లు చెప్పారు. మే నెల చివరి వారంలో కురిసే అకాల వర్షాలకు గ్రామంలో అంటువ్యాధులు ప్రబలకుండా డ్రైనేజీలను, రోడ్డు వెంబడి ఉన్న చెత్త,పెంట కుప్పలను ఎప్పటికప్పుడు శుభ్రం చేస్తున్నట్టు తెలిపారు. ఈదురు గాలులు వచ్చినపుడు ఎత్తైన చెట్లు కూలిపోయి విద్యుత్ సరఫరా లో అంతరాయం కలగకుండా చెట్ల కొమ్మలను కూడా తొలగిస్తున్నట్లు తెలిపారు.గ్రామంలో తాగునీటి సమస్య లేకుండా ఉండటానికి కొత్త మోటర్ల ద్వారా గ్రామంలోని అన్నీ వీధులలోని ఇళ్లకు నీటి సరఫరా చేస్తున్నట్లు తెలిపారు .ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కస్తాల శాంతయ్య, గవిని మల్లయ్య, జడ వెంకటేష్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# జై గౌడ్ ఉపాధ్యక్షులు గా వట్టికూటి విజయ్ కుమార్ గౌడ్,సహాయ కార్యదర్శిగా వీరమల్ల రామకృష్ణ గౌడ్

*హుజూర్ నగర్ టౌన్, మే 7, ప్రభాతవార్త:*

హుజూర్ నగర్ పట్టణ జై గౌడ ఉద్యమ ఉపాధ్యక్షులుగా వట్టికూటి విజయ్ కుమార్ గౌడ్, సహాయ కార్యదర్శిగా వీరమల్ల రామకృష్ణ గౌడ్ లను జై గౌడ్ ఉద్యమ జాతీయ అధ్యక్షులు వట్టి కూటి రామారావు గౌడ్ ఆదేశాలతో జిల్లా జై గౌడ్ అధ్యక్షుడు కేశగాని నాగేశ్వరరావు గౌడ్, హుజూర్ నగర్ పట్టణ అధ్యక్షుడు వల్లపుదాసు నాగరాజు గౌడ్ లు గురువారం వారికి నియమిస్తూ పత్రాలు అందించారు.ఈ కార్యక్రమం లో పట్టణ ప్రధాన కార్యదర్శి సోమగాని మహేష్ గౌడ్, బాల బోయిన సత్య నారాయణ గౌడ్, దొంతగాని వెంకటే శ్వర్లు గౌడ్, బత్తిని శంభులింగం గౌ డ్, వీరమల్ల రాము గౌడ్ లు పాల్గొ న్నారు



# తెలంగాణ ప్రజల సంక్షేమానికి కోసమే ప్రజా పాలన

*హుజూర్ నగర్ టౌన్, మే 7, ప్రభాతవార్త :*

తెలంగాణ రాష్ట్రంలోని అన్ని వర్గాల సంక్షేమం కోసం అభివృద్ధిపథకాలు, ఉద్యోగుల జాబ్ దారికి తనం పెంచడం కోసమే ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్ అన్నారు. గురువారం హుజూరర్ నగర్ పట్టణంలోని వర్తక సంఘం భవనంలో



వ్యవసాయ, విద్యుత్ శాఖల ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం వ్యవసాయానికి ఉచిత విద్యుత్తు, పేద, ఇతర వర్గాల గృహ అవసరాలకు 200 యూనిట్ల లోపు ఉచిత కరెంటు అందిస్తుందని అన్నారు. వ్యవసాయంలో యాంత్రికరణ పెంచి రైతులకు అధిక దిగుబడి వచ్చేలా అనేక యంత్రాలు సబ్సిడీ మీద అందించడం జరుగుతుంద న్నారు. ఈ సందర్భంగా నూతన వ్యవసాయ యంత్రాలను ప్రదర్శించి రైతులకు స్థానికులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రాధిక దేశ్ముఖ్, డి వెంకట కృష్ణయ్య, ఏడిఈ నాగిరెడ్డి ఏఈ రాంప్రసాద్, ఏడిఏ రవి నాయక్,వ్యవసాయ అధికారి స్వర్ణ, పి ఎస్ హెచ్ చైర్మన్ జక్కుల నరేందర్, అన్నెం శౌరిరెడ్డి, రైతులు పాల్గొన్నారు

# నేరాల నియంత్రణకు సీసీ కెమెరాల పాత్ర కీలకం

*హాలియా, ప్రభాతవార్త మే7*

గ్రామాలలో నేరాల నియంత్రణకు సీసీ కెమెరాల పాత్ర కీలకమని హాలియా ఎస్ఐ సాయి ప్రశాంత్ అన్నారు.గురువారం మండలంలోని మారేపల్లి గ్రామంలో సీసీ కెమెరాల ఆవశ్యకతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు రాత్రి వేళల్లో అప్రమత్తంగా ఉండాలని అనుమానస్పద వ్యక్తులు కనిపించినట్లయితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు.సీసీ కెమెరాలతో అనుమానస్పద వ్యక్తుల కదలికలను గుర్తించి నేరాలను అరికట్టవచ్చని,నేరాల నియంత్రణకు సీసీ కెమెరాల ఏర్పాటుకు దాతలు గ్రామ ప్రజలు సహకరించాలని కోరారు.గ్రామ భద్రత కోసం స్థానిక ట్రాక్టర్ అసోసియేషన్ సభ్యులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో గ్రామ ప్రజలు, ట్రాక్టర్ అసోసియేషన్ సభ్యులు, పోలీస్ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు



# భూ భారతి దరఖాస్తుల పరిష్కారానికి చొరవ చూపాలి

**మండల తహసీల్దార్లకు రెవెన్యూ అదనపు కలెక్టర్ వెంకా రెడ్డి ఆదేశాలు**

యాదాద్రి భువనగిరి, బ్యూరో ప్రభాతవార్త:



జిల్లాలో నిర్వహించిన భూ భారతి, రెవెన్యూ సదస్సుల్లో ప్రజల నుంచి అందిన దరఖాస్తుల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ వెంకా రెడ్డి మండల తహసీల్దార్లను ఆదేశించారు. సాదా బైనామా, ప్రభుత్వ భూముల పరిరక్షణ, ధాన్యం కొనుగోలు వంటి ప్రజలకు నేరుగా సంబంధించిన అంశాల్లో అధికారులు మరింత బాధ్యతాయుతంగా వ్యవహరించాలని స్పష్టం చేశారు. గురువారం కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో జిల్లాలోని మండల తహసీల్దార్లతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన పలు కీలక సూచనలు చేశారు. భూ భారతి, రెవెన్యూ సదస్సుల ద్వారా ప్రజలు తమ భూ సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకొస్తున్నందున, వచ్చిన ప్రతి దరఖాస్తును క్షేత్రస్థాయిలో పరిశీలించి నిర్దిష్ట గడువులోగా పరిష్కరించాలని అధికారులకు సూచించారు. పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి సారించి, ఎలాంటి జాప్యం లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. భూ భారతి కార్యక్రమం ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్నందున, దరఖాస్తుల పరిశీలనలో పారదర్శకత పాటించాలని, భూసంబంధిత వివాదాల పరిష్కారంలో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలని తెలిపారు. ప్రజలకు రెవెన్యూ కార్యాలయాల చుట్టూ తిరిగే పరిస్థితి రాకుండా, ఫీల్డ్ స్థాయిలోనే సమస్యలను పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని సూచించారు. ఇక జిల్లాలో కొనసాగుతున్న ధాన్యం కొనుగోలు ప్రక్రియపై కూడా అదనపు కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. కొనుగోలు కేంద్రాలకు రైతులు తీసుకొస్తున్న ధాన్యాన్ని ఆలస్యం చేయకుండా వెంటనే కొనుగోలు చేయాలని, తూకాలు, రవాణా, నిల్వ వంటి అంశాల్లో ఎటువంటి అంతరాయం రాకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. కొనుగోలు చేసిన ధాన్యం బస్తాలను సకాలంలో మిల్లులకు తరలించేందుకు అవసరమైన లారీలను సమన్వయం చేయాలని సూచించారు. రైతులు కొనుగోలు కేంద్రాల్లో రోజుల తరబడి వేచి ఉండే పరిస్థితులు రాకూడదని, ప్రతి కేంద్రంలో పర్యవేక్షణ మరింత కట్టుదిట్టం చేయాలని తెలిపారు. సాదా బైనామా దరఖాస్తులను నిబంధనల ప్రకారం పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించిన ఆయన, ప్రజలకు న్యాయం జరిగేలా వ్యవహరించాలని చెప్పారు. ప్రభుత్వ భూముల పరిరక్షణలో ఎలాంటి నిర్లక్ష్యాన్ని సహించబోమని హెచ్చరించారు. ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం కాకుండా రెవెన్యూ యంత్రాంగం నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని, ఎక్కడైనా అక్రమ ఆక్రమణలు గుర్తిస్తే వెంటనే చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలో భూసంబంధిత సమస్యల పరిష్కారం, రైతుల ధాన్యం కొనుగోలు, ప్రభుత్వ భూముల రక్షణ అంశాలను ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యంగా చూస్తోందని పేర్కొన్న వెంకా రెడ్డి, ప్రతి మండలంలో అధికారులు సమన్వయంతో పనిచేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి జయమ్మ, రెవెన్యూ డివిజనల్ అధికారులు కృష్ణారెడ్డి, శేఖర్‌రెడ్డి, మండల తహసీల్దార్లు మరియు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు

# 22ఏ నిషేధిత జాబితా నుంచి 20 వేల ఇళ్ల తొలగింపుకు కసరత్తు

యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త:

**ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య విజ్ఞప్తులపై మంత్రులు సానుకూల స్పందమల్యాపూర్ ఫారెస్ట్ సమస్య పరిష్కారానికి ఆదేశాలు**



జిల్లాలో పెండింగ్‌లో ఉన్న రెవెన్యూ, గృహనిర్మాణ సమస్యల పరిష్కారంపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించింది. రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ లిమిటెడ్ కాన్ఫరెన్స్ హాల్‌లో బుధవారం నిర్వహించిన సమీక్ష సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చ జరిగింది. రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ శాఖల పనితీరు, ఇందిరమ్మ ఇళ్ల అమలు, 22ఏ భూముల సమస్యలు, రేషన్ దుకాణాల ఏర్పాటు, ధాన్యం కొనుగోలు తదితర అంశాలపై విస్తృతంగా సమీక్షించారు. ఈ సమావేశానికి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షత వహించగా, ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య పాల్గొని నియోజకవర్గ సమస్యలను మంత్రుల దృష్టికి తీసుకెళ్లారు. సమావేశంలో ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య మాట్లాడుతూ, యాదాద్రి భువనగిరి జిల్లాలోని యాదగిరిగుట్ట, ఆలేరు ప్రాంతాల్లో 22ఏ కింద నిషేధిత జాబితాలో నమోదైన పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన సుమారు 20 వేల ఇళ్లు, ఇళ్ల స్థలాల సమస్యను ప్రస్తావించారు. గతంలో అసెంబ్లీ సమావేశాల్లో కూడా ఈ అంశాన్ని లేవనెత్తినట్లు పేర్కొన్న ఆయన, ఈ భూములు నిషేధిత జాబితాలో ఉండటం వల్ల వేలాది కుటుంబాలు ఆస్తుల కొనుగోలు, అమ్మకాలు, రిజిస్ట్రేషన్లు, బ్యాంకు రుణాల విషయంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని వివరించారు. వెంటనే ఈ భూములను 22ఏ జాబితా నుంచి తొలగించాలని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కోరారు

దీనిపై మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సానుకూలంగా స్పందిస్తూ సమస్యను అత్యవసరంగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. సీసీఎల్ఏ అధికారులతో పాటు జిల్లా కలెక్టర్‌కు ప్రత్యేక సూచనలు జారీ చేశారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా రెవెన్యూ శాఖ సమగ్ర పరిశీలన చేసి పట్టా భూములను నిషేధిత జాబితా నుంచి తొలగించే ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. యాదగిరిగుట్ట రిజిస్ట్రేషన్ కార్యాలయానికి కొత్త భవనం మంజూరు చేయాలని ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య కోరారు. ప్రస్తుతం రిజిస్ట్రేషన్ కార్యాలయంలో ప్రజలకు తగిన సౌకర్యాలు లేకపోవడం, రోజురోజుకూ పెరుగుతున్న రిజిస్ట్రేషన్లతో ఇబ్బందులు ఏర్పడుతున్నాయని వివరించారు. దీనిపై మంత్రి సానుకూలంగా స్పందించి సంబంధిత అధికారులతో చర్చించి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు తెలిపారు.

ఇందిరమ్మ ఇళ్ల అంశంపై కూడా సమావేశంలో కీలక చర్చ జరిగింది. తుర్కపల్లి మండలానికి అదనంగా మరో 50 ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయాలని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు. పేదలకు గృహ వసతి కల్పించేందుకు ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమంలో తుర్కపల్లి మండలానికి మరింత ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. దీనిపై మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పందిస్తూ అదనపు ఇళ్ల మంజూరుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు వెల్లడించారు. తుర్కపల్లి మండలం మల్యాపూర్ గ్రామంలో గతంలో నిర్మించిన ఇళ్లను ఫారెస్ట్ భూములుగా గుర్తించడం వల్ల కొత్త ఇళ్ల నిర్మాణాలకు అనుమతులు నిలిచిపోయిన అంశాన్ని కూడా ఎమ్మెల్యే మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. దీంతో గ్రామ ప్రజలు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారని, అనుమతుల సమస్య కారణంగా పేద కుటుంబాలు ఇళ్లు నిర్మించుకోలేకపోతున్నాయని వివరించారు. దీనిపై వెంటనే స్పందించిన మంత్రి సంబంధిత భూములను ఫారెస్ట్ జాబితా నుంచి తొలగించి ఇళ్ల నిర్మాణాలకు అనుమతులు ఇవ్వాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. నియోజకవర్గంలో పెరిగిన రేషన్ కార్డుల సంఖ్యకు అనుగుణంగా పలు గ్రామాలు, మండలాల్లో కొత్త రేషన్ దుకాణాలను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే ప్రస్తావించారు. ప్రస్తుతం అనేక గ్రామాల్లో ఒకే దుకాణంపై అధిక భారం పడుతోందని, ప్రజలు సరుకుల కోసం ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. దీనిపై కూడా మంత్రి సానుకూలంగా స్పందించి అవసరమైన చోట్ల కొత్త రేషన్ దుకాణాల ఏర్పాటు అంశాన్ని పరిశీలిస్తామని వెల్లడించారు. రైతులు పండించిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేయాలని, కొనుగోలు కేంద్రాల్లో ఎలాంటి జాప్యం ఉండకూడదని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారులను ఆదేశించినట్లు ఎమ్మెల్యే తెలిపారు. ముఖ్యంగా కొనుగోలు చేసిన ధాన్యం రవాణాలో ఆలస్యాలు లేకుండా అందుబాటులో ఉన్న వాహనాలను పూర్తిస్థాయిలో వినియోగించాలని సూచించినట్లు పేర్కొన్నారు.

# ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండాలి

**బాధితుల పక్షాన నిష్పక్షపాతంగా పనిచేయాలి.**



సూర్యాపేట, మే 07, ప్రభాతవార్త:

నూతనంగా నియమితులైన డిప్యూటీ తాసిల్దార్లకు పోలీసు అంశాలపై శిక్షణ లో భాగంగా జిల్లా కలెక్టర్ ఆదేశాల ప్రకారం డిప్యూటీ తాసిల్దారులు గురువారం ఎస్పీ కార్యాలయం నందు జిల్లా ఎస్పి నరసింహ ని కలవడం జరిగినది. ఈ సందర్భంగా ఎస్పీ డిప్యూటీ తాసిల్దారులకు సలహాలు సూచనలు తెలియజేశారు. వారం రోజులపాటు పోలీస్ అంశాలపై, చట్టాలపై, పోలీసులతో కలిసి పని చేయడం పై వారం రోజుల శిక్షణ ఉంటుందని ఈ శిక్షణను సద్వినియోగం చేసుకొని విధుల నిర్వహణపై పట్టు సాధించాలని కోరారు. మానవతా దృక్పథం అలవాటు చేసుకోవాలి, సంఘటనలు ఫిర్యాదులపై వేగంగా స్పందించాలి, చట్టాన్ని నిబంధనలను అమలు చేయడంలో నిష్పక్షపాతంగా ఉండాలి, బాధితుల పక్షాన పని చేయాలని కోరారు. తప్పులను మోసాలను ఉపేక్షించకూడదని అన్నారు. ప్రభుత్వ పథకాలను అర్హులకు అందజేయడంలో కృషి చేయాలి. మండల స్థాయిలో ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్ అధికారాలు తాసిల్దార్లకు ఉంటాయి వీటిని అమలు చేయడంలో నైపుణ్యం సాధించాలి అన్నారు. సమస్యలు సృష్టించే వ్యక్తులను మళ్లీ నేరాలకు పాల్పడతారు అనే అనుమానం ఉన్న వ్యక్తులను బైండోవర్ చేయడం, 144 సెక్షన్ అమలు చేయడం లాంటి జ్యుడీషియల్ అధికారాలు ఉంటాయి వీటిని పోలీస్ శాఖ సమన్వయంతో అమలు చేయాల్సి ఉంటుంది అని తెలిపారు. భూ చట్టాలు, భూమి బదలాయింపులు అంశాలపై అవగాహన పెంచుకోవాలి. భూతగాదాలు, ప్రకృతి వైపరీత్యాలు, ప్రజా జీవనాలకు ఆటంకం కలిగే విషయాల్లో సమన్వయంతో పనిచేయాలి పోలీసులతో భాగస్వామ్యంగా ఉండాలి అని సూచించారు

# ధాన్యం కొనుగోళ్లలో రైతులను మోసం చేయొద్దు

నకిరేకల్ , ప్రభాతవార్త .మే 7,



నకిరేకల్ మండలంలోని ఓగోడు, చందుపట్ల గ్రామాల్లో గురువారం మేడే ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యురాలు కందాల ప్రమీల, మండల కార్యదర్శి రాచకొండ వెంకట్ గౌడ్ జెండాలను ఎగురవేసి మాట్లాడారు. రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులు కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం పోసి నెల రోజులు దాటినా కొనుగోళ్లు మందకొడిగా కొనసాగుతున్నాయన్నారు. మిల్లర్లు తాలు పేరుతో అధిక కటింగ్ చేస్తున్నారని, లారీ యజమానులు 40 కిలోల బస్తాకు రూ.5 నుంచి రూ.6 వరకు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. అదేవిధంగా బస్తాకు రెండు కిలోల చొప్పున, క్వింటాకు 5 నుంచి 6 కిలోల వరకు తరుగు పేరుతో రైతులను మోసం చేస్తున్నారని విమర్శించారు. ఇంత జరుగుతున్నా అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తూ చోద్యం చూస్తున్నారని మండిపడ్డారు. రైతులను ఆదుకునే నాధుడే లేడా అంటూ రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని పేర్కొన్నారు. వెంటనే అధికారులు జోక్యం చేసుకుని ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేసి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఓగోడు గ్రామశాఖ కార్యదర్శి అక్కెనపల్లి సైదులు, చిట్టిపాక విజయేందర్, చందుపట్ల శాఖ కార్యదర్శి షాబాద్ బిక్షం రెడ్డి, మండల కమిటీ సభ్యుడు జిల్లా ఉపేందర్, శ్రీరాములు, అంజయ్య, రాచకొండ వెంకటయ్య, హర్ష, బద్రి తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి.



**తుర్కపల్లి, మే 7 ప్రభాతవార్త**

ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు నీలం పద్మ అన్నారు. గురువారం తుర్కపల్లి మండల కేంద్రంలోని జిఎంఆర్ కార్యాలయంలో జిల్లా మహిళా కాంగ్రెస్ ఎగ్జిక్యూటివ్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇస్తున్న సంక్షేమ పథకాలను గడపగడపకు చేరవేయాలని, బిజెపి ,బిఆర్ఎస్ అరాచకాలను తిప్పి కొట్టాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో మహిళలకు పెద్దపీట వేస్తూ కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేయాలని ,మహిళా అభివృద్ధికి మహిళా బలోపేతానికి కృషి చేస్తున్నారని అన్నారు .కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన మహిళలకు ఆరు గ్యారెంటీ లతో పాటు ఎన్నో కార్యక్రమాలు చేపడుతున్నారని, మహిళలకు ఆర్టీసీలో ఉచిత బస్సు సౌకర్యము, 500 కే గ్యాస్ సిలిండరు, గృహ అవసరాలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, సన్నబియ్యం వంటి కార్యక్రమాలు చేపడుతున్నట్టు తెలిపారు .మహిళా శక్తి పథకాల ద్వారా మహిళలు క్యాంటీన్లు పెట్టడానికి ఆర్థిక సహాయం, మహిళలకు పెట్రోల్ బంకులు ఒనరుగా, ఆర్టీసీ బస్సు ఓనర్లుగా ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు తెలిపారు . అతివల ఆర్థిక స్వాలంబాన్ని ప్రజా ప్రభుత్వ లక్ష్యమని, ఇందిరా మహిళా శక్తి, మహిళా ఉన్నతి ,తెలంగాణ ప్రగతి మహిళలకు కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేయడమే ముఖ్యమంత్రి ద్యేయమని అన్నారు. మహిళా రిజర్వేషన్లు 35 బిల్లు వెంటనే అమలు చేయాలని, నారీశక్తి 100 ఆది నియం మహిళా ఆజ్ కరో అభీకరో చాలు కరో నినాదంతో ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి పోస్ట్ కార్డులపై ఉత్తరాలు పంపించడం జరిగిందని అన్నారు. రాబోవు రోజుల్లో మహిళలకు నామినేటెడ్ పదవులు పిసిసి ,డిసిసి కార్యవర్గంలో మహిళలకు స్థానం కల్పిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో స్టేట్ వైస్ ప్రెసిడెంట్ కృష్ణవేణి, స్టేట్ సెక్రటరీ మోనిక ,మండల అధ్యక్షురాలు తుమ్మల మమతా తిరుపతిరెడ్డి ,కాలే లత, పకీరు సంగీత ,బోళ్ల అనిత, భువనగిరి పట్టణ అధ్యక్షురాలు కవిత, మండల కమిటీ మెంబర్లు, గ్రామ శాఖ అధ్యక్షులు, బూత్ అధ్యక్షులు ,మహిళలు పాల్గొన్నారు

# ప్రధాని మోదీ బహిరంగ సభను విజయవంతం చేయాలి



**తుర్కపల్లి ,మే 7 ప్రభాతవార్త**

ఈనెల 10వ తేదీన హైదరాబాదులో నిర్వహిస్తున్న ప్రధాని మోదీ బహిరంగ సభను విజయవంతం చేయాలని బిజెపి జిల్లా కార్యదర్శి కొక్కొండ లక్ష్మీనారాయణ గౌడ్ అన్నారు. గురువారం తుర్కపల్లి మండల కేంద్రంలో దేశం కోసం మోడీ, మోదీ కోసం బిజెపి, బిజెపి కోసం తుర్కపల్లి అనే మహా నినాదంతో కార్యక్రమాన్ని మండల పార్టీ అధ్యక్షుడు మేకల శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజకీయాలు కేవలం పదవుల కోసం కాదని, దేశ భవిష్యత్తు కోసం ఉండాలని నిరూపించిన నాయకుడు మోడీ అని, గతంలో దేశ ప్రజలు నిరాశతో ఉన్న సమయంలో ఆశ చూపిన నాయకత్వం మోడీదని నేడు ప్రపంచ దేశాలు భారతదేశాన్ని గౌరవంగా చూడడానికి కారణం మోడీ తీసుకున్న ధైర్యమైన నిర్ణయాలు, పారదర్శక పాలన దేశభక్తి అని అన్నారు .ఈ కార్యక్రమంలో బానోతు నరేందర్ నాయక్, చాంద్ పాషా, బానోతు శంకర్ నాయక్ ,ఆకుల సైదులు, ఆకుల రమేష్ ,బొల్లు నరసింహ యాదవ్ ,మాలోతు రమేష్ నాయక్, బత్తుల అనిల్ కుమార్, గుగులోతు మోహన్ నాయక్, పాల్గొన్నారు

# ఇండ్ల జాబితా, ఇండ్ల గణన పై అవగాహన సదస్సు



**తుర్కపల్లి, మే 7 ప్రభాతవార్త**

తుర్కపల్లి మండల కేంద్రంలోని 2027 సెన్సెస్ సందర్భంగా ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్లు ,పంచాయతీ కార్యదర్శులకు అవగాహన సదస్సును నిర్వహించారు . ఈ సందర్భంగా చార్జ్ ఆఫీసర్, తాసిల్దార్ రవికుమార్ మాట్లాడుతూ ఎన్యుమరేటర్లు ,సూపర్వైజర్లు క్షేత్రస్థాయిలో మే 11 నుండి జరిపే వారి కార్యకలాపాలను వివరిస్తూ వారికి సహకరించాలని సెక్రటరీలను కోరారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న స్వీయ గణన అంశాన్ని ప్రత్యేకంచి సెక్రటరీలందరూ గ్రామ పరిధిలో ఉన్న యువకులతో, ప్రజాప్రతినిధులతో, పార్టీ పెద్దలతో స్వీయ గణన చేపించాల్సిందిగా కోరారు.స్వీయ గణన వెబ్ పోస్టల్ ద్వారా మే 10 వరకు నమోదు చేసుకోవాలని, మన మండలంలో అత్యధిక సంఖ్యలో నమోదు చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ఛార్జ్ ఆఫీసర్, ఎంపీడీవో లెంకల గీతారెడ్డి, ఫీల్డ్ ట్రైనర్ అశోక్ ,పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు

# ఉపాధి హామీ కూలీలకు మజ్జిగ పంపిణీ



**తుర్కపల్లి, మే 7 ప్రభాతవార్త**

తుర్కపల్లి మండల కేంద్రానికి చెందిన పడాల ముత్యాలు వర్ధంతి సందర్భంగా ఆయన మనుమడు పడాల ముఖేష్ ఆధ్వర్యంలో ఉపాధి హామీ కూలీలకు మజ్జిగను పంపిణీ చేశారు .ఎండ తీవ్రత ఎక్కువగా ఉండడంతో కూలీల దాహార్తిని తీర్చుటకు మజ్జిగను పంపిణీ చేయడం అభినందనీయమని ఉపాధి హామీ కూలీలు అన్నారు. ఈ కార్యక్రమంలోఫీల్డ్ అసిస్టెంట్ చాంద్ పాషా , ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు

# డిండి ప్రభుత్వ ఐ.టి.ఐ.లో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

**డిండి, మే 7, ప్రభాతవార్త,**

నల్గొండ జిల్లా డిండిలోని ప్రభుత్వ ఐ.టి.ఐ, ఏ.టి.సి కేంద్రాలలో వివిధ ట్రేడులలో 202627 విద్యా సంవత్సరానికి గాను మొదటి విడత సీట్ల భర్తీకి నోటిఫికేషన్ విడుదలైందని డిండి ఐటిఐ కళాశాల ప్రిన్సిపాల్ గురువారం ఒక ప్రకటనలో వివరాలను వెల్లడించారు. ఈమేరకు ఆయన వెల్లడించిన వివరాల ప్రకారం అభ్యర్థులు పదవ తరగతి ఉత్తీర్ణులై 14 సంవత్సరాలు నిండి ఉండాలని తెలిపారు. అర్హులైన వారు మే 14 నుండి జూన్ 8 వరకు దరఖాస్తు చేసుకోవచ్చునని ఐటిఐ కళాశాల ప్రిన్సిపల్ రాధాకృష్ణ తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు ఆన్‌లైన్ ద్వారా హెచ్టీటిపిఎస్://ఐటిఐ.తెలంగాణ.జిఓవి.ఇన్ వెబ్‌సైట్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. రిజిస్ట్రేషన్ సమయంలో అభ్యర్థులు పదవ తరగతి మెమో, 4వ తరగతి నుండి 10వ తరగతి వరకు బోనఫైడ్ సర్టిఫికెట్లు, కుల ధృవీకరణ పత్రం, ఈమెయిల్ ఐడి, ఫోన్ నంబర్. పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోలు అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు. ఆన్‌లైన్‌లో అప్లై చేసే ముందు ఆధార్ కార్డులోని వివరాలు (పేరు, పుట్టిన తేదీ) తప్పనిసరిగా పదవ తరగతి మెమో ప్రకారం ఉండాలని, దరఖాస్తు రుసుము 100/ రూపాయలను ఆన్‌లైన్ ద్వారానే చెల్లించాల్సి ఉంటుందని మరిన్ని వివరాలకు అభ్యర్థులు డిండి ప్రభుత్వ ఐ.టి.ఐ కళాశాల కార్యాలయంలో సంప్రదించాలని ప్రిన్సిపల్ సూచించారు.

# రైతాంగ సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

**తల్లాడ, మే 07, ప్రభాతవార్త**

రైతాంగ సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని, రైతుల శ్రేయస్సే ధ్యేయంగా రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ముందుకు సాగుతుందని సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ అన్నారు. గురువారం గంగదేవిపాడు సొసైటి ఆవరణలో జరిగిన ప్రగతి ప్రణాళిక వారోత్సవాల కార్యక్రమంలో రైతులకు విద్యుత్, వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సొసైటి చైర్మన్ తూము వీరభద్రరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ 99 రోజుల ప్రణాళికలో ప్రభుత్వం వ్యవసాయ, విద్యుత్ శాఖకు ప్రాధాన్యత సంతరించుకుందని గుర్తు చేశారు. రైతులు కూడా రసాయనిక ఎరువులు తగ్గించి, సేంద్రీయ వ్యవసాయంపై దృష్టి సారించాలని, రసాయనాలు ఎక్కువగా వాడటం వలన పెట్టుబడి పెరగటంతో పాటు భూసారం తగ్గిపోయి కొన్ని సందర్భాల్లో అనారోగ్యానికి కూడా గురవ్వాల్సి వస్తుందని వాపోయారు. ఈ సందర్భంగా రైతులకు సబ్సిడీపై వ్యవసాయ పనిముట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏడిఏ శ్రీనివాసరెడ్డి, ఎంపిడిఓ ఏ. శ్రీధర్‌రాజు, ఏఓ ఎండి. తాజుద్దీన్, సొసైటీ చైర్మన్లు రెడ్డెం వీరమోహన్‌రెడ్డి,సర్పంచ్ తేళ్ళపుట్ట వెంకటమ్మ, నాయకులు దిరిశాల నరసింహారావు, గణేశుల రవి, తాతా భాస్కరరావు, దగ్గుల రఘుపతిరెడ్డి, గిర్దావర్ ఖాజా మొయినుద్దీన్, దేవరపల్లి శ్రీను, అడపా అనిల్, దుండేటి వీరారెడ్డి, కాపా సుధాకర్, ట్రాన్స్ కో ఏఈ రాయల ప్రసాద్, జక్కంపూడి రమేష్, కొమ్మినేని ప్రభాకరరావు, తేళ్ళపుట్ట శ్రీదేవి, తూము నరసింహారావు, ట్రాన్స్‌కో ఏడిఈ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# కుర్మ కార్పోరేషన్ ఏర్పాటు పట్ల సంబరాలు

**రాజాపేట మే 7 ప్రభాతవార్త**

కుర్మ కుల కార్పొరేషన్ ఏర్పాటు చేయడాన్ని హర్షిస్తూ గురువారం రాజపేట మండల కేంద్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యల చిత్రపటాలకు పాలతో అభిషేకం చేశారు. జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహం వద్ద ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. రాజపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నమిల మహేందర్ గౌడ్, రాజపేట ఉప సర్పంచ్ నమిల కేదారి గౌడ్, యమ్మ నాగరాజు, డాక్టర్ చింతల రవి, రాజపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఐరేని నవీన్ కుమార్, రేగు సిద్ధులు, పారుపల్లి మాజీ సర్పంచ్ గౌర బక్కయ్య, రేగు శ్రీశైలం, పుల్లంగారి పోచయ్య, నర్సింలు వెంకటయ్య, పాండవుల బసవరాజ్ ఉన్నారు.

# సభను విజయవంతం చేయాలి

**రాజాపేట మే 7 ప్రభాతవార్త**

ఈనెల 10వ తేదీన జరుగబోయే జనగ్రహ సభకు ప్రధాని నరేంద్ర మోడి రాబోతున్నారని, మండలంలోని ప్రతి బూత్ నుండి కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలి వచ్చి బహిరంగ సభను విజయవంతం చేయాలని రాజపేట మండల బిజెపి పార్టీ అధ్యక్షులు మేకల రమేష్ గురువారం కోరారు. రాజపేట గెస్ట్ హౌస్ లో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో దాచేపల్లి రాజు, కాయితీ బాలిరెడ్డి, గాండ్ల నర్సింగరావు,దాచేపల్లి శీను,మెండు భగవాన్ రెడ్డి, సాధనబోయిన శంకర్, అంకతి భాస్కర్, పారుపల్లి సంజీవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్ పరామర్శ

**రాజాపేట మే 7 ప్రభాతవార్త**

రాజపేట మండలం లక్ష్మక్కపల్లి గ్రామానికి చెందిన కల్లుగీత కార్మికుడు బూడిద యాదగిరి గౌడ్ ప్రమాదవశాత్తు తాటిచెట్టు పై నుండి జారి పడి తీవ్ర గాయాలు కాగా నాగోల్ లోని సుప్రజ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న ఆయనను భువనగిరి మాజీ పార్లమెంట్ సభ్యులు, బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ బూర నర్సయ్య గౌడ్ పరమర్శించారు. అనంతరం వైద్యులతో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని కోరారు.

# వ్యక్తి పై కేసు నమోదు

**మణుగూరు, ప్రభాతవార్త, మే 07:**

మణుగూరులో డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్, వాహనాలు తనిఖీ చేస్తున్న పోలీస్ వారి విధులను ఆటంకపరుస్తూ కత్తి తో దాడికి ప్రయత్నించినటువంటి ఓ వ్యక్తి పై కేసు నమోదు చేసి కోర్టుకు తరలించినట్లు సీ ఐ నాగబాబు గురువారం తెలిపారు. తోగ్గూడెం గ్రామానికి చెందిన సోలం నాగేశ్వరరావు అనే వ్యక్తి ఈ నెల 6వ తేదీన మద్యం తాగి బండి నడుపుకుంటూ వస్తున్నాడు. పోలీసులు సమ్మక్క సారక్క టెంపుల్ వద్ద వాహనాలు తనిఖీలు చేస్తుండగా ˉ టెస్ట్ నిర్వహించగా అతనికి 80 బీఏసీ పర్సంటేజ్ రాగ అతనిని తిరిగి ఇంటికి పంపించారు. అతను ఇంటికి వెళ్లి కత్తి తీసుకొని వచ్చి డంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ చేస్తారా అంటూ వాహనాలు తనిఖీ చేస్తున్న ు పోలీస్ ల విధులను ఆటంకపరుస్తూ కత్తి తో దాడికి ప్రయత్నించాడు. అతని పై కేసు నమోదు చేసి గురువారం అరెస్టు చేసి జ్యూడిషియల్ రిమాండ్ కు పంపినట్లు తెలిపారు.